PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 64 | విజయవాడ, ఆదివారం 5 అక్టోబర్ 2025 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 5 October 2025 | Rs

మూలుగుతోన్న రూ.1.84 లక్షల కోట్లు

- బ్యాంకుల్లో అన్‌క్లెయిమ్డ్ సొమ్ము
- మంత్రి సీతారామన్ వెల్లడి
- హక్కుదారుల కోసం కేంద్రం క్యాంపెయిన్

3

టీమిండియా ఘన విజయం

- తొలి టెస్ట్‌లో ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో భారత్ గెలుపు
- ఆసీస్ పర్యటనకు వన్డే కెప్టెన్‌గా శుభ్‌మన్

8

ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు

ఉబర్, ర్యాపిడో, ఓలా తరహాలో యాప్

- 'ఆటో డ్రైవర్ సేవలో ' సిఎం చంద్రబాబు
- 436 కోట్ల రూపాయలు ఖాతాల్లో జమ



ఆటో డ్రైవర్లకు చెక్కు అందజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వేదికపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తదితరులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. విజయవాడ సింగ్‌నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో "ఆటో డ్రైవర్ సేవలో" కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒకొక్కరికి రూ.15వేల వంతున 2,90,669మంది ఆటో క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లోకి 436 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి జమచేశారు. అంతకుముందు ఉండవల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, ఐటి మినిస్టర్ నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్‌లు వేర్వేరుగా ఆటోల్లో ప్రయాణించి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అంతే కాకుండా వేదికపైఉన్న నేతలందరూ ఆటో డ్రైవర్ల యూనిఫామ్ షర్టును ధరించారు. నిధులను ఖాతాల్లో జమ చేసిన అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఆటో, మాక్సిక్యాబ్, క్యాబ్ డ్రైవర్లందరికీ అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఉబర్, ర్యాపిడో, ఓలా యాప్‌ల వల్ల ఆటో డ్రైవర్లు కొంత ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించి అందుబాటులోకి తెస్తుందని చెప్పారు. యాప్ ద్వారా డ్రైవర్లకు బుకింగ్‌లు రావడంతో పాటు ప్రజలకు కూడా పడిగాపులు పడే అవసరం టెక్నాలజీ ద్వారా సహకారం అందిస్తామన్నారు. దీనికోసం అవసరమైతే కంట్రోల్‌రూమ్‌ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. యాప్ ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసమే ఖర్చుపెడతామని అన్నారు. గత పాలకులు రోడ్లను అసలు పట్టించుకోలేదని, తాము అధికారంలోకి వచ్చేసరికి రోడ్లన్నీ గుంతల మయంగా ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 23వేల కిలోమీటర్ల మేర మరమ్మతులు చేసిగుంతలు లేని రోడ్లను తయారు చేశామన్నారు. డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ సమర్ధవంతమైన నాయకత్వం, ప్రణాళికా బద్ధమైన పాలన ఉంటే ఏ రాష్ట్రమైనా సుభిక్షంగా ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం ప్రతి అడుగులో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ హామీలకు కార్యరూపం ఇస్తూ ప్రజలందరికీ అండగా నిలుస్తున్నదన్నారు. . స్త్రీ శక్తి పథకంతో ఇబ్బంది పడుతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో భరోసా నింపేందుకే ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించినట్లు పవన్‌కల్యాణ్ తెలిపారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం కేబినెట్‌లో చర్చకు వచ్చిన సందర్భంలో ఆటో డ్రైవర్ల ఇబ్బందుల గురించి తాను ప్రస్తావించానన్నారు. ఆటో డ్రైవర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయబోమని సిఎం మాటిచ్చారన్నారు. ఆటో డ్రైవర్లకు అండగా నిలబడి వారి జీవనోపాధి కాపాడటం బాధ్యతగా భావిస్తున్నామన్నారు. రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, రవాణా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావుతో పాటు జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు, రవాణాశాఖాధికారులు పాల్గొన్నారు.

6 లైన్లతో ఎలివేటెడ్ కారిడార్

- అమరావతి నుంచి జాతీయ రహదారికి కనెక్టివిటీ

2

విద్య, వైద్యం ప్రభుత్వ బాధ్యత

- ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్‌లో వక్తలు
- మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను ఉపసంహరించుకోవాలి

2

డిఏపి సబ్సిడీ బకాయిలు చెల్లింపు ఎప్పుడు?

- ఇంకా తేల్చని మోడీ సర్కార్
- ఎరువుల కంపెనీల గుర్రు
- రబీ సరఫరాపై ప్రభావం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

రైతులతో ఎరువుల వినియోగాన్ని తగ్గించి తద్వారా ఎరువులపై ఇచ్చే సబ్సిడీలను తగ్గించుకోవాలని విధానంగా పెట్టుకున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం, అందులో భాగంగా డై-అమ్మోనియం ఫాస్పేట్ (డిఎపి)పై తాను భరిస్తానన్న రాయితీ అమౌంట్‌ను కంపెనీలకు రీయింబర్స్ చేసే విషయంలో మీనమేషాలు లెక్కిస్తోంది. మోడీ సర్కార్ ఈ వైఖరిపై ఎరువుల కంపెనీలు గుర్రుగా ఉన్నాయి. ఇప్పటికే ఖరీఫ్‌లో యూరియా దొరక్క ఆంధ్రప్రదేశ్‌తో సహ తెలంగాణ, కర్నాటక, తదితర రాష్ట్రాల రైతాంగానికి ఎదురైన కష్టాలు చెప్పనలవికాదు. రబీ సీజన్ ప్రారంభమవుతున్న వేళ ఖరీఫ్‌లో కంపెనీలు సరఫరా చేసిన డిఎపి సబ్సిడీ బకాయిల చెల్లింపులపై మోడీ ప్రభుత్వం తాత్సారం చేస్తుండటంతో రైతులకు అదనుకు డిఎపి లభించదేమోనన్న ఆందోళనలు నెలకొన్నాయి.

వన్‌టైం స్పెషల్ ప్యాకేజి

యూరియా కాకుండా నైట్రోజన్ (ఎన్), ఫాస్పరస్ (పి), పొటాషియం (కె) ఎరువులకు కేంద్ర ప్రభుత్వం పోషకాధారిత సబ్సిడీ స్కీం (ఎన్‌బిఎస్)ను అమలు చేస్తోంది. ఆ పథకంలో డిఎపి కూడా ఉంది. 2024 ఏప్రిల్‌కు ముందు వరకు డిఎపిలో వాడే 18 శాతం నైట్రోజన్, 46 శాతం ఫాస్పరస్‌పై కిలోకు ఇంత అని ప్రభుత్వం ఎప్పటికప్పుడు రాయితీ నిర్ణయిస్తోంది. ప్రభుత్వ సబ్సిడీ పోను రైతుకు 50 కిలోల డిఎపి బస్తా ఎంఆర్‌పి రూ.1,250 పడింది. 2024 ఏప్రిల్ అనంతరం ఉక్రెయిన్, ఇజ్రాయిల్ యుద్ధాలు, అంతర్జాతీయ విపణిలో ఎరువుల తయారీకి ఉపయోగించే ముడి పదార్ధాల ధరలు పెరగడంతో కంపెనీలు డిఎపి ధరలు పెంచేశాయి. బస్తా తయారీకి సుమారు రూ.2,400 అవుతోందని, సర్కారు ఎన్‌బిఎస్‌లో ఇస్తున్న సబ్సిడీ పోను రైతులకు ఎంఆర్‌పి పెంచుతామని కేంద్రాన్ని కోరాయి. ఉత్తరాది రైతుల అవసరాలు, ఆ ప్రాంతంలోనే ఎక్కువ రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉండటం, ఆ సమయంలో కొన్ని ముఖ్య రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికలు రావడం, రైతుల్లో నెలకొన్న నిరసనల నేపథ్యంలో బస్తాపై వంద రూపాయల పెంపునకు అనుమతించి, తతిమ్మా వ్యత్యాసాన్ని వన్‌టైం ప్రత్యేక ప్యాకేజి పేరిట ఎన్‌బిఎస్ పరిధిని అధిగమించి సబ్సిడీ రీయింబర్స్ చేస్తానని కంపెనీలకు చెప్పింది. దాంతో రైతులకు బస్తా డిఎపి ఎంఆర్‌పి రూ.1,350పై అమ్ముతున్నారు.

కోటి టన్నులకు పైనే...

తొలుత వన్‌టైం స్పెషల్ ప్యాకేజీగా పేర్కొన్న సర్కార్, రైతుల్లో అసంతృప్తిని దృష్టిలో ఉంచుకొని 2025 ఖరీఫ్‌లో కూడా డిఎపికి సదరు ప్యాకేజీని కొనసాగించింది. ఒక బస్తా డిఎపిపై కేంద్రం కంపెనీలకు దాదాపు రూ.1,050 చెల్లించాలి. డిఎపి వాస్తవ అమ్మకాలను మిగతా 7లో

పాట్నాలో శనివారం రాజకీయ పార్టీలతో జరిగిన సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్, కమిషనర్లు వివేక్ జోషి, సుఖ్‌బీర్ సింగ్ సంధూ

తక్కువ దశల్లోనే బీహార్ ఎన్నికలు

- ఇసి బృందానికి రాష్ట్రంలోని రాజకీయ పార్టీల సూచన
- బుర్ఖా తొలగించి మహిళల్ని తనిఖీ చేయాలి : బిజెపి డిమాండ్

పాట్నా : బీహార్ అసెంబ్లీ ఎన్నికలను వీలైనంత తక్కువ దశల్లో ముగించాలని ఆ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు శనివారం ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశాయి. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు వివేక్ జోషి, సుఖ్‌బీర్ సింగ్ సంధూలతో బీహార్ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశమయ్యారు. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం జరుగుతున్న సన్నాహాలను సమీక్షించేందుకు రెండు రోజుల పర్యటన కోసం ఇసి ప్రతినిధి బృందం శుక్రవారం రాత్రి పాట్నా చేరుకుంది. మొదటి రోజైన శనివారం గుర్తింపు పొందిన 12రాజకీయ పార్టీల ప్రతినిధులను కలిసింది. వీటిలో ఆరు జాతీయ పార్టీలు కాగా మరో ఆరు ప్రాంతీయ పార్టీలు. జాతీయ పార్టీల్లో ఆప్, బిఎస్‌పి, బిజెపి, సిపిఎం, కాంగ్రెస్, నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి) వుండగా ప్రాంతీయ పార్టీల్లో సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, జెడి(యునైటెడ్), లోక్ జనశక్తి పార్టీ (పాశ్వాన్), ఆర్‌జెడి, ఆర్‌ఎల్‌జెపి, ఆర్‌ఎల్‌ఎస్‌పిలు వున్నాయి.

బీహార్‌లో ఓటరు ప్రాతినిధ్యం పెరిగేందుకు గానూ దీపావళి, ఛాత్ పండుగ ముగిసిన తరువాత ఎన్నికలు నిర్వహించాలని రాజకీయ పార్టీలు ఈ సమావేశంలో డిమాండ్ చేశాయి. వీలైనంత తక్కువ దశల్లో నిర్వహించాలని సూచించాయి. ఎన్నికల తేదీలు ప్రకటించిన తర్వాత కనీసం 28రోజులు మధ్యలో గ్యాప్ వుండాలని కూడా సూచించారు. అయితే, ఈ సమావేశంలో ఓటు వేయడానికి బుర్ఖాలు ధరించి వచ్చే మహిళలను, వారి ఓటరుకార్డులను పూర్తిగా తనిఖీ చేయాలని బిజెపి ప్రతినిధులు ఇసి బృందాన్ని డిమాండ్ చేశారు. మహిళల బుర్ఖాలు తొలగించాలని తెలిపారు. అలాగే, ఓటింగ్ పూర్తయిన తరువాత పోలింగ్ ఏజెంట్లు ఫారమ్ 17సి సేకరించేలా చూడాలని, దీని వల్ల ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగిందో లేదో తెలుస్తుందని, ఇవిఎంలపై ఉన్న సందేహాలు కూడా తొలగిపోతాయని చెప్పారు. అయితే, మహిళలపై బిజెపి నాయకులు చేసిన వ్యాఖ్యలను ఆర్‌జెడి ఖండించింది. బుర్ఖా ధరించిన మహిళలను అవమానించటం తగదని, ఇది రాజకీయ కుట్రే అని విమర్శించింది.

రెండు దశల్లో ముగించాలని ఆర్‌జెడి డిమాండ్ చేసింది. ఆర్‌జెడి జాతీయ ప్రధాన కార్యదర్శి చిత్తరంజన్ గగన్, ఎంపి అభయ్ కుష్వాహాలు ఇసి సమావేశానికి హాజరై తుది జాబితాలో తొలగించిన 3.66లక్షల మంది ఓటర్ల పేర్లు, కారణాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. అభయ్ కుశ్వాహ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్‌ఐఆర్ తరువాత ఓటరు జాబితా నుంచి ఏకంగా 3,66,000 ఓటర్లను తొలగించారని, దీనిపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని అన్నారు. తొలగించిన ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచాలని ఇసి ఆయన కోరారు.

జెడియు కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ ఝా మాట్లాడుతూ ఛాత్ తర్వాత ఒక దశలోనే పోలింగ్ ముగించాలని సూచించారు. వీలయితే మహారాష్ట్ర మాదిరిగా బీహార్‌లోనూ ఒకే విడతలో పోలింగ్ జరపాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన బీహారీలు దీపావళి,ఛాత్ పండుగలకు స్వస్థలాలకు తిరిగి వస్తారని, కాబట్టి అప్పుడు పోలింగ్ నిర్వహించటం వల్ల ఓటింగ్ శాతం పెరుగుతుందని అన్నారు. బీహార్‌లో నిర్వహించే ముఖ్యమైన పండుగల్లో ఛాత్ ఒకటి. ఈ పండుగను దీపావళి తర్వాత ఆరు రోజులకు జరుపుకొంటారు.

లోక్ జనశక్తి పార్టీకి చెందిన నాయకులు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సంఖ్యను 1200 నుంచి 800కు తగ్గించాలని కోరారు. సీనియర్ సిటిజన్లను పోలింగ్ బూత్‌లకు తీసుకురావడానికి ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి పోలింగ్ బూత్‌లోనూ తమ ఏజెంట్‌ను పెట్టుకోవాలని ఇసి ఈ సందర్భంగా అన్ని పార్టీలకూ సూచించింది. ఇటీవల ఇసి చేపట్టిన పలు కొత్త చొరవలను పార్టీల మిగతా 7లో

జపాన్‌కు తొలి మహిళా ప్రధాని

- ఎల్‌డిపి నేతగా ఎన్నికైన సానా తకైచి

టోక్యో : జపాన్ ప్రధానమంత్రిగా మొదటి సారిగా ఒక మహిళ బాధ్యతలు స్వీకరించడానికి మార్గం సుగమయింది. జపాన్‌ను దీర్ఘకాలంగా పాలిస్తున్న కన్జర్వేటివ్ లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (ఎల్‌డిపి)కి నూతన నేతగా మాజీ ఆర్థిక మంత్రి సానా తకైచిను శనివారం ఎన్నుకున్నారు. ఎల్‌డిపి నేతగా ఒక మహిళ ఎన్నికకావడం ఇదే మొదటిసారి. దీంతో జపాన్‌కు ఆమె తొలి మహిళా ప్రధాని అయ్యే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. అంతర్జాతీయ సంస్థల నివేదిక ప్రకారం లింగ సమానతలో జపాన్‌కు బాగా పేలవమైన రికార్డు వుంది. ఈ నేపథ్యంలో ఆమె తొలి మహిళా ప్రధాని కానున్నారు. ఎల్‌డిపి పార్టీలో అంతర్గతంగా నిర్వహించిన ఓటులో మాజీ ప్రధాని కొయిజుమి కుమారుడైన వ్యవసాయ మంత్రి షింజిరో కొయిజుమిని ఓడించి తకైచి విజయం సాధించారు. ప్రధాని షిగెరు ఇషిబా స్థానంలో తకైచి బాధ్యతలు స్వీకరిస్తారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కుండపోత

- తిరుమలలో యాత్రికుల తీవ్ర ఇక్కట్లు
- పీలేరు ఆర్‌టిసి బస్టాండ్‌లోకి వర్షపు నీరు

తిరుమలలో వర్షంతో ఇక్కట్లు పడుతున్న యాత్రికులు

ప్రజాశక్తి- యంత్రాంగం

ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లో శనివారం పలుచోట్ల భారీ వర్షం కురిసింది. తిరుపతిలోనూ, అన్నమయ్య జిల్లా పీలేరులోనూ కుండపోత వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో భారీగా వర్షపు నీరు నిల్చిపోయింది. పీలేరు ఆర్‌టిసి బస్ స్టేషన్ ప్లాంట్‌ఫారాలపైకీ నీరు చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం వల్ల చలి పెరగడంతో తిరుమలలో యాత్రికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. కుండపోత వర్షానికి నాలుగు మాఢ వీధులు జలమయమయ్యాయి. స్వామి వారి దర్శనానికి వచ్చిన యాత్రికులు తడిచి ముద్దయ్యారు. చలికి వణికిపోయారు. దసరా సెలవులు పూర్తయినా శనివారం కూడా తిరుమలకు యాత్రికులు పోటెత్తారు. మూడు కిలోమీటర్ల వరకూ క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఉచిత సర్వదర్శనానికి దాదాపు 20 గంటల సమయం పడుతోంది. ఎడతెరిపిలేని వర్షానికి తిరుపతి నగరం తడిచి ముద్దయింది. తిరుచానూర్, రేణిగుంట, చంద్రగిరి వైపు వెళ్లే మార్గాల్లో రాకపోకలు స్తంభించాయి. పలు మండలాల్లో చిన్నచిన్న చెరువుల్లో నీటిమట్టం పెరిగింది. పలు రోడ్లు చెరువులను తలపించాయి.

అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో మోకాలు లోతు వరకు వర్షం నీరు చేరడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలకు పడ్డారు. ప్లాట్‌ఫారాలపైకి కూడా వరద నీరు చేరడంతో ప్రయాణికులు కుర్చీల్లో కూర్చోలేక పోయారు. ఆర్‌టిసి కాంప్లెక్స్‌లోని దుకాణాల్లోకి కూడా వర్షపు నీరు ప్రవేశించింది. ఆర్‌టిసి డిపో మేనేజర్ ఎస్‌ఎండి రోషన్ అగ్నిమాపక బృందాన్ని రప్పించి బస్టాండులోని వర్షపు నీటిని తోడించారు.

కురుపాం 'గురుకులం'లో ప్రమాద ఘంటికలు

- పచ్చకామెర్లతో ఆరు రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థినులు మృతి
- మరో 85 మందికి అస్వస్థత
- పరిస్థితి విషమంగా ఉన్న 28 మందిని విశాఖ కెజిహెచ్‌కు తరలింపు
- కలుషిత నీటిని తాగడమే కారణం : గురుకులాల ప్రిన్సిపల్ సెక్రటరీ

పచ్చకామెర్లతో బాధపడుతూ విశాఖ కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థినులు

ప్రజాశక్తి- పార్వతీపురం/కురుపాం

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలోని ఎపి గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ప్రమాద ఘంటికలు మోగాయి. ఈ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు పచ్చకామెర్లతో ఆరు రోజుల వ్యవధిలో మృతి చెందారు. మరో 85 మంది ఈ వ్యాధిన పడ్డారు. వారిలో 28 మంది పరిస్థితి విషమంగా ఉంది. దీంతో, వారిని విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. గురుకులాల ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.గౌతమి శనివారం ఆ పాఠశాలను తనిఖీ చేశారు. కలుషిత నీటిని తాగడం వల్లే విద్యార్థినులు పచ్చకామెర్లకు గురైనట్లు తెలిపారు. ఈ పాఠశాలలో 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు 611 మంది విద్యార్థినులు చదువుతున్నారు. వసతి గృహంలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. పాఠశాలలోని వాటర్ ప్లాంట్ గత కొంతకాలంగా మరమ్మతులకు గురైంది. రక్షిత తాగునీరు అందుబాటులో లేకపోవడంతో కలుషిత నీరు తాగాల్సి వస్తోంది. దీంతో, పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వసతి సౌకర్యం లేక విద్యార్థులు భోజనం చేసే గదిలోనే పడుకోవాల్సి వస్తోంది. పచ్చకామెర్లతో గత నెల 26న తొమ్మిదో తరగతి విద్యార్థిని తోయిక కల్పన (14) తన ఇంటి వద్ద మరణించింది. ఈ నెల ఒకటిన పదో తరగతి విద్యార్థిని పువ్వల అంజలి (15) విశాఖ కెజిహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ గురుకులంలో కనీస సౌకర్యాలు మెరుగుపర్చాలని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన పాఠశాల వద్ద శుక్రవారం ధర్నా జరిగింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. దసరా సెలవులకు ఇళ్లకు వెళ్లిన విద్యార్థినులను పాఠశాలకు మిగతా 7లో

త్వరలో జిల్లాల పర్యటనలు

- క్షేత్రస్థాయిలో కూటమి నేతలతో కలిసి పనిచేయాలి
- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

2

వంశధార, నాగావళి ఉధృతి తగ్గుముఖం

- కొనసాగుతున్న మొదటి ప్రమాద హెచ్చరిక

3

పశ్చిమగోదావరిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు, చిత్రంలో గోపిమూర్తి, చలసాని తదితరులు

విద్య, వైద్యం ప్రభుత్వ బాధ్యత

ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - పాలకొల్లు, ఎంవిపి.కాలనీ

ప్రజలకు కనీస విద్య, వైద్యం సౌకర్యాల కల్పన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. కార్పొరేట్, ప్రయివేట్ ఆస్పత్రుల దోపిడీని అరికట్టాలంటే వైద్య రంగాన్ని పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను నిరసిస్తూ పశ్చిమగోదావరి, విశాఖపట్నంలో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో అంబేద్కర్ భవనంలో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర అధ్యక్షులు కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ... రాష్ట్రంలోని పది మెడికల్ కాలేజీలకు సుమారు రూ.8500 కోట్లు ఖర్చవుతోందని, ఇప్పటికే సుమారు రూ.3500 కోట్లు వరకూ ఖర్చు పెట్టారని, మరో రూ.ఐదు వేల కోట్లు ప్రభుత్వం ఖర్చు పెట్టలేదా? అని ప్రశ్నించారు. పిపిపి అంటే ప్రయివేటీకరణ కాదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అనడాన్ని సవాల్ చేస్తున్నానని, జిఒ నం.590 ఒకసారి చదువుకోవాలని సూచించారు. మెడికల్ కాలేజీలు ప్రయివేటీకరణ కాకుండా కాపాడుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ గోపిమూర్తి మాట్లాడుతూ... ప్రజలకు వ్యతిరేకంగా, కార్పొరేట్లకు అనుకూలంగా బిల్లులు తెస్తుంటే శాసనమండలిలో వైసిపికి మెజార్టీ ఉన్నా బిల్లులు ఆమోదం పొందుతున్నాయని, ఈ రెండు పార్టీలు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. సినీ నిర్మాతల ఆకలి బాధలపై మాట్లాడే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్... స్టీల్‌ప్లాంట్‌లో ఐదు వేల మంది కార్మికులను తొలగించినా, ఇప్పుడు మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తున్నా ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్ మాట్లాడుతూ..మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ రాజ్యాంగ విరుద్ధమని, విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని రాజ్యాంగంలో స్పష్టంగా ఉందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి గోపాలన్ మాట్లాడుతూ.. సొంత నియోజకవర్గంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీని అమ్మేస్తున్నా మంత్రి నిమ్మల రామానాయుడు నోరు మెదపకపోవడం బాధాకరమని అన్నారు. సమావేశంలో పలువురు ప్రముఖులు, వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

'ప్రభుత్వ వైద్య కళాశాలలు పిపిపిల పరం - ప్రజలకు నష్టం' అన్న అంశంపై ప్రజా ఆరోగ్య వేదిక, పీపుల్ ఫర్ ఇండియా విశాఖపట్నం ఛాప్టర్ ఆధ్వర్యంలో అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ద్రవిడ వర్సిటీ మాజీ ఉప కులపతి ప్రొఫెసర్ కెఎస్.చలం మాట్లాడారు. దక్షిణాదిలోని అతి తక్కువ మెడికల్ కాలేజీలు ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, ఇక్కడ విద్యార్థులు అత్యధికంగా ఇతర రాష్ట్రాలకు వెళ్లి వైద్య విద్య అభ్యసిస్తున్నారని తెలిపారు. ఈ స్థితిలో గత ప్రభుత్వం కేటాయించిన మెడికల్ కాలేజీలను ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేటీకరించడం సరికాదన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ... సంపద సృష్టిస్తాననే నినాదంతో ముందుకొచ్చిన చంద్రబాబు ప్రభుత్వం పిపిపి పేరుతో ప్రభుత్వ, ప్రజల సంపదను ప్రైవేటుపరం చేస్తోందని విమర్శించారు. పిపిపి విధానాన్ని విరమించి వైద్య కళాశాలను ప్రభుత్వమే నడపాలని, ప్రభుత్వ ఆస్పత్రులను మరింత మెరుగ్గా నిర్వహించాలని, అందుకు అవసరమైన ఉద్యమాలు చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించింది. సమావేశంలో ప్రజారోగ్య వేదిక బాధ్యులు కామేశ్వరరావు, ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్, ఐసిఇయు అధ్యక్ష, కార్యదర్శులు కామేశ్వరి, వరప్రసాద్, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విశాఖపట్నంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కెఎస్.చలం, చిత్రంలో ఎంవిఎస్.శర్మ తదితరులు

పెద బసవయ్య భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబురావు, బి.తులసీదాస్, కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

యుటిఎఫ్ మాజీ నాయకులు పెద బసవయ్యకు బి.వి.రాఘవులు నివాళి

ప్రజాశక్తి - ఉంగుటూరు (గన్నవరం) : యుటిఎఫ్ మాజీ నాయకులు దివి పెద బసవయ్య భౌతికకాయానికి శనివారం సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, బి.తులసీదాస్, కృష్ణా జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు తదితరులు నివాళులర్పించారు. కృష్ణాజిల్లా గన్నవరంలోని చంద్రిక అయోధ్య అపార్ట్‌మెంట్లోని ఆయన కుమారుడు మోహన్ కుమార్ స్వగృహం వద్ద పెద బసవయ్య భౌతికకాయంపై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బసవయ్య మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం బసవయ్య అంత్యక్రియలు గన్నవరంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాపట్ల జిల్లా భట్టిప్రోలు గ్రామంలో బసవయ్య పుట్టి పెరిగారు. పల్నాడు జిల్లాలోని వైఆర్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. అప్పటి నుంచి ఆయన కుమారుడు మోహన్ కుమార్‌తో కలిసి గన్నవరంలో నివసిస్తున్నారు. వయోభారం కారణంగా శుక్రవారం మృతిచెందారు. 35 సంవత్సరాలపాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ యుటిఎఫ్ నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించారు. పనిచేసిన ప్రతి చోట ప్రజలతో మమేకమై వారి శ్రేయస్సుకు, వారిలో చైతన్యానికి కృషి చేశారు.

6 లైన్లతో ఎలివేటెడ్ కారిడార్

- అమరావతి నుంచి జాతీయ రహదారికి కనెక్టివిటీ
- ఇ-3 రోడ్డు విస్తరణకు కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమరావతిలో నిర్మించిన సీడ్ యాక్సెస్ రోడ్డు (ఇ-3)ని జాతీయ రహదారి వరకూ విస్తరించేందుకు అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎడిసిఎల్) కొత్త ప్రణాళికను రూపొందిస్తోంది. దొండపాడు నుంచి వెంకటపాలెం వరకూ నిర్మించిన ఈ రహదారిని అక్కడ నుండి మణిపాల్ వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిలో కలపనున్నారు. 45వ ప్యాకేజీలో భాగంగా రెండోదశలో సీతానగరం నుండి మణిపాల్ ఆస్పత్రి వరకూ సుమారు రూ.613.30 కోట్లతో దీనిలో 6 లైన్ల ఎలివేటెడ్ కారిడార్లు, బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. 2024 చివర్లో ప్రభుత్వం ఈ అంచనాలు రూపొందించింది. అయితే ప్రాజెక్టులో స్వల్ప మార్పులతో గతంలో ఉన్న అంచనాలు సవరించేందుకు ప్రభుత్వం జిఓ ఆర్‌టి 1089 విడుదల చేసింది. ఎపిసిఆర్‌డిఎ అదనపు కమిషనర్ ఛైర్మన్‌గానూ, ఎడిసిఎల్ చీఫ్ ఇంజినీరు మెంబర్ కన్వీనర్‌గానూ వ్యవహరించే ఈ కమిటీలో ఆర్‌అండ్‌బి, పబ్లిక్ హెల్త్, ఎపిసిఆర్‌డిఎ ఇఎన్‌సిలు, గుంటూరు ఆర్‌డిఓ సభ్యులుగా ఉంటారు. రెండోదశలో నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ పనులకు గతంలో నిర్ణయించిన ధరలు సరిపోవని వాటిని సవరించాలని నిర్ణయించి వెంటనే కమిటీ కూడా ఏర్పాటు చేశారు. ఈ రోడ్డును సీతానగరం నుండి ఎన్‌టిఆర్ కట్ట వరకూ ఆధునిక పద్ధతుల్లో వైర్ బ్రిడ్జి, ఎలివేటెడ్ కారిడార్ రూపంలోనూ, మణిపాల్ ఆస్పత్రి వద్ద జాతీయ రహదారికి అండర్‌పాస్ నిర్మించి జాతీయ రహదారిలో ఇంటర్‌ఛేంజ్ పద్ధతిలో నిర్మించాలని ప్రతిపాదనలు చేశారు. ఈ ప్లానులో స్వల్ప మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

రూ.60 కోట్ల ఖర్చు పెరిగే అవకాశం

సీడ్ యాక్సెస్ రోడ్డు (ఇ-3)ను 21 కిలోమీటర్ల దూరం నిర్మించనున్నారు. దీనికి మొదటిదశను ఎ, బిలుగా విభజించారు. దొండపాడు నుండి వెంకటపాలెం వరకూ 1ఎలో రూ.532.14 కోట్లు, 1బిలో వెంకటపాలెం నుండి ఉండవల్లి వరకూ రూ.303 కోట్లు ఖర్చవుతాయని లెక్కగట్టారు. ప్రస్తుతం 1బి పనులు జరుగుతున్నాయి. రెండోదశలో సీతానగరం వర్కుషాప్ నుండి మణిపాల్ ఆస్పత్రి దగ్గర ఎన్‌హెచ్-16 వరకూ నిర్మిస్తారు. దీనికి రూ.613.30 కోట్లు ఖర్చవనున్నాయి. ప్రస్తుతం ఈ పనులకు సంబంధించిన అంచనాల్లో మార్పులు జరిగే అవకాశం ఉంది. సుమారు మరో రూ.60 కోట్ల వరకూ ఖర్చు పెరగనున్నట్లు తెలిసింది. జాతీయ రహదారి వద్ద ఇంటర్‌ఛేంజ్ (ట్రంపెట్‌సెక్షన్)తో కలిపి సుమారు మూడు కిలోమీటర్లు దూరం నిర్మించనున్నారు.

గిరిజన విద్యార్థినుల మరణాలపై సమగ్ర దర్యాప్తు

- ఎస్‌ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినుల మరణాలను అరికట్టాలని, విద్యార్థినుల అనారోగ్యానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పి రామ్మోహన్, కె ప్రసన్నకుమార్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పువ్వల అంజలి, తోయక కల్పన అనారోగ్యంతో మరణించడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. అనారోగ్యానికి గురైన 120 మంది విద్యార్థినులకు విశాఖపట్నంలో వైద్యం అందిస్తున్నారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు సరిపడా వసతిగృహం లేకపోవడం, ఆరోగ్యంపై దృష్టి సారించేందుకు ఎఎన్‌ఎంలు లేకపోవడం ప్రధాన కారణమని పేర్కొన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచకపోవడం వల్ల సరైన పౌష్టిక ఆహారం అందకపోవడమే విద్యార్థుల అనారోగ్యానికి కారణమని తెలిపారు. ఇది ప్రభుత్వ అసమర్థతేనని విమర్శించారు. ప్రతియేటా గిరిజన విద్యార్థులు మరణిస్తుంటే ప్రభుత్వానికి పట్టదా? అని ప్రశ్నించారు. ఆశ్రమ పాఠశాలల్లో తక్షణమే అదనపు వసతిగృహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలల్లో ఎఎన్‌ఎంలను నియమిస్తామని ఎన్నికలకు ముందు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి హామీ ఇచ్చారని, తక్షణమే ఈ హామీని అమలు చేసి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనల కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ అండతో కల్తీ మద్యం

- వైసిపి నేత టిజెఆర్ సుధాకర్‌బాబు ఆరోపణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అండతో యథేచ్ఛగా కల్తీ మద్యం తయారవుతోందని వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు టిజెఆర్ సుధాకర్‌బాబు ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. సిండికేట్ ఆధ్వర్యంలో కల్తీ మద్యం తయారవుతోందని పేర్కొన్నారు. అధికార పార్టీ కనుసన్నల్లో వ్యాపారం జరుగుతోందని, తయారీ నుండి అమ్మకాల వరకూ ఆర్గనైజ్డ్ స్కామ్ జరుగుతోందన్నారు. సత్యసాయి జిల్లాలో కల్తీ మద్యం కేసులో ఉన్న సురేంద్రనాయుడు.. సిఎం చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడని పేర్కొన్నారు. జగన్ హయాంలో మద్యంలో ప్రభుత్వ ఆదాయం పెరిగిందన్నారు. పారదర్శకంగా పాలసీ అమలు చేశామన్నారు. కల్తీ మద్యం డబ్బంతా టిడిపి నేతల చేతుల్లోకి పోతోందని ఆరోపించారు.

వరదలు తగ్గే వరకు అప్రమత్తం

- ఉత్తరాంధ్ర జిల్లాలకు పిడుగులతో కూడిన భారీ వర్షాలు
- విపత్తుల నిర్వహణ సంస్థ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కృష్ణా, గోదావరి, వంశధార, నాగావళి నదుల లోతట్టు ప్రాంతాల ప్రజలు పూర్తిగా వరద తగ్గేవరకు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. ఈ మేరకు ఆ సంస్థ ఎమ్‌డి ప్రఖర్‌జైన్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు రెడ్ అలెర్ట్ ప్రకటించామని, ఆయా జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని, 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఈ జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించామన్నారు. ఈ నెల 5న శ్రీకాకుళం, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

మిథున్ రెడ్డి బెయిల్ రద్దు చేయండి

- హైకోర్టులో సిట్ పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

మద్యం కేసు నిందితుడైన రాజంపేట ఎంపి పివి మిథున్ రెడ్డికి విజయవాడ ఎసిబి కోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ సిఐడి ఆధ్వర్యంలోని సిట్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. గత నెల 29న ఎసిబి కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేయాలని కోరుతూ సిఐడి అదనపు ఎస్‌పి శుక్రవారం పిటిషన్ దాఖలు చేశారు. దీనిని సోమవారం జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప విచారణ జరపనున్నారు. ఎసిబి కోర్టు ఇచ్చిన రెగ్యులర్ బెయిల్ ఉత్తర్వుల్లో చట్టపరమైన లోపాలున్నాయని అన్నారు. ఎసిబి కోర్టులో మిథున్ రెడ్డి వేసిన పిటీషన్‌లో తన నేర చరిత్ర వివరాలు పేర్కొనకపోవడాన్ని తీవ్రంగా పరిగణించాలని కోరారు.

బెయిల్ పిటిషన్ కొట్టివేసిన 10 రోజులకే ఎసిబి కోర్టు రెగ్యులర్ బెయిల్ ఇవ్వడాన్ని తప్పుపట్టారు. సుప్రీంకోర్టు తీర్పుల మేరకు చార్జిషీట్ దాఖలు చేయడమన్నది పరిస్థితుల్లో మార్పుగా పరిగణించడానికి వీల్లేదని అన్నారు. చట్ట నిబంధనలు, సుప్రీంకోర్టు తీర్పులను ఎసిబి కోర్టు తప్పుగా అన్వయించిందని తెలిపారు. బెయిల్ మంజూరు చేయడానికి ఎసిబి కోర్టు చెప్పిన కారణాలు సహేతుకంగా లేవని, ఇచ్చిన తీర్పు పరస్పర విరుద్ధంగా ఉందని చెప్పారు.

మోడీ సర్కారు మరోసారి మోసం

- కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతులను మరోసారి మోసం చేసిందని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం విమర్శించింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం 2026-27 ఏడాదికి రబీలో ఆరు పంటలకు కనీస మద్దతు ధరలను ఇటీవల ప్రకటించిందని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల(సి2+50) కంటే చాలా తక్కువగా ఈ ధరలు ఉన్నాయని పేర్కొన్నారు.

రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ పెట్టిన పెట్టుబడులు కూడా రాని దుర్భర పరిస్థితుల్లో రైతాంగం ఉందని పేర్కొన్నారు. గోధుమ పంటకు స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం క్వింటాకు రూ.2,701 ఉందని, కానీ కేంద్ర ప్రభుత్వం రూ.2,585 మాత్రమే ప్రకటించిందని తెలిపారు. సన్‌ఫ్లవర్‌కు రూ.8,607 ఉంటే రూ.6,540 ప్రకటించిందని, బార్లీకి రూ.2,793లకు రూ.2,150 మాత్రమే ప్రకటించిందని వివరించారు. శనగ పంటకు రూ.7,865 ప్రకటించాల్సి ఉండగా, కేంద్ర ప్రభుత్వం రూ.5,875 మాత్రమే ప్రకటించిందని పేర్కొన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన మొదటి నుంచి రైతాంగాన్ని మోసం చేస్తున్నారని విమర్శించారు. రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగం సమస్యలు, కష్టాలను ప్రభుత్వం అర్థం చేసుకొని రబీలో ప్రకటించిన కనీస మద్దతు ధరలను మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో ప్రజలందరికీ ఆహార ధాన్యాలు అందించే సన్న, చిన్నకారు, కౌలు రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని అందరూ ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

ఫ్యాప్టో ఉద్యమానికి 'సిపిఎస్' అసోసియేషన్ మద్దతు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఉపాధ్యాయ, విద్యారంగ, ఆర్థిక సమస్యలపై పోరాటానికి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) చేపట్టిన రాష్ట్రస్థాయి ధర్నాకు ఎపిసిపిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె సతీష్, సిఎం దాస్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఈ నెల 7న ఫ్యాప్టో నిర్వహించే రాష్ట్రస్థాయి ధర్నాలో ఎపిసిపిఎస్ఇఎ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఫ్యాప్టో న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

గిరిజన 'పండిట్ పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలి : ఆప్టా

గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని 417 పండిట్ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) కోరింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఆ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎజిఎస్ గణపతిరావు, కె ప్రకాష్‌రావు శనివారం లేఖ రాశారు. అన్ని యాజమాన్య పాఠశాలల్లో వందశాతం పండిట్, పిఇటి పోస్టులను స్కూల్ అసిస్టెంట్‌గా అప్‌గ్రేడ్ చేసి ఉద్యోగోన్నతి కల్పించారని తెలిపారు. గిరిజన పాఠశాలల పండిట్ పోస్టులు అప్‌గ్రేడేషన్ ఫైల్ ఆర్థికశాఖ వద్ద పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ఈ ఫైల్ ఆమోదింపజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మందస కార్గో ఎయిర్ పోర్టుపై కొత్త డ్రామా

- నేడు పలాసలో రైతులతో సమావేశానికి ఏర్పాట్లు
- భగ్గుమన్న రైతులు
- సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటన

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

మందస కార్గో ఎయిర్‌పోర్టుపై ప్రభుత్వం కొత్త డ్రామాకు తెర లేపింది. ప్రాజెక్టు, పోర్టు ఏదేని ప్రాంతంలో నిర్మిస్తే ప్రభావిత గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం సాధారణంగా జరిగేదే. మందస కార్గో ఎయిర్‌పోర్టు నిర్మాణ విషయంలో ప్రభుత్వం ఇందుకు భిన్నంగా నిర్ణయం తీసుకుంది. మందస కార్గో ఎయిర్ పోర్టు ప్రభావిత గ్రామాల్లో కాకుండా ఏ మాత్రమూ సంబంధం లేని పలాసలో నిర్వహించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశమైంది. మందసలోని లక్ష్మీపురం, బేతాళపురం రెవెన్యూ గ్రామాల పరిధిలోని ఎనిమిది గ్రామాలు, వజ్రపుకొత్తూరు మండలం మెట్టూరు, చీపురుపల్లి రెవెన్యూ గ్రామాల పరిధిలోని మరో ఎనిమిది మొత్తం 16 గ్రామాల్లో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ప్రాథమికంగా ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. మొత్తం 1,383.25 ఎకరాలను సేకరించాలని నిర్ణయించింది. భూములు ఇచ్చే రైతులు, స్థానిక ప్రజలతో ప్రభావిత గ్రామాల్లో సమావేశం నిర్వహించాల్సి ఉండగా, పలాసలోని రైల్వే ఇనిస్టిట్యూట్‌లో రైతులతో ఈ నెల ఐదున సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఈ నెల మూడున కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేరుతో గ్రామాల్లో దండోరా వేయించారు. సమావేశానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష హాజరు కానున్నారని గ్రామాల్లో టాంటాం వేయించారు. రైతులు హాజరు కాకున్నా ఆయా గ్రామాల టిడిపి కార్యకర్తలతో సమావేశం నిర్వహించి అంతా అంగీకారం తెలిపినట్టు ప్రచారం చేసుకునే ప్రయత్నాల్లో భాగంగానే పలాసలో సమావేశం ఏర్పాటు చేశారన్న చర్చ నడుస్తోంది. మరోవైపు ఎయిర్‌పోర్టుకు వ్యతిరేకంగా 11 నెలలుగా గ్రామాల్లో ఆందోళన చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఇప్పటి వరకు ఏ ఒక్క గ్రామంలోనూ పర్యటించలేదు. ఆగ్రహంతో ఉన్న రైతులు మంత్రులను నిలదీస్తే అసలుకే మోసం వస్తుందన్న సమాచారంతో పలాసను ఎంచుకున్నట్లు తెలిసింది.



రాంపురం సచివాలయం అధికారికి వినతిపత్రం అందజేస్తున్న రైతులు, స్థానిక ప్రజలు

సమావేశాన్ని బహిష్కరిస్తున్న రైతులు ప్రకటన -రాంపురం సచివాలయం వద్ద నిరసన

ఈ సమావేశాన్ని తాము బహిష్కరిస్తున్నట్లు రైతులు ప్రకటించారు. ఈ మేరకు రాంపురం సచివాలయం వద్ద శనివారం మందస కార్గో ఎయిర్‌పోర్టు వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యాన పలు గ్రామాల రైతులు, స్థానిక ప్రజలు తీవ్ర నిరసన తెలిపారు. సచివాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్గో ఎయిర్ పోర్టుకు సెంటు భూమి కూడా ఇవ్వబోమని ఇప్పటికే తేల్చి చెప్పామని, ఇంక చర్చలేమిటని వారు ప్రశ్నించారు. ప్రభావిత గ్రామంలో సమావేశం ఏర్పాటు చేయకుండా సుమారు 30 కిలోమీటర్లు దూరంలో ఉన్న పలాస రైల్వే ఇనిస్టిట్యూట్‌లో ఏర్పాటు చేయడమేమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

ఎయిర్ పోర్టు అభివృద్ధి పేరుతో పచ్చని ఉద్దానం గ్రామాలను, పంట పొలాలను విధ్వంసం చేయవద్దని గత 11 నెలలుగా తాము శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నా పట్టించుకోకుండా ముందు సాగడం సరియైనది కాదన్నారు. నిరసన కార్యక్రమంలో రాంపురం సర్పంచ్ పొట్టి ధర్మారావు, చీపురుపల్లి సర్పంచ్ జోగి అప్పారావు, ఎయిర్ పోర్టు వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు కొమర వాసు, డాక్టర్ వైఎస్‌ఆర్ ఉద్యాన యూనివర్సిటీ మాజీ బోర్డ్ సభ్యులు బత్తిని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-బెళుగుప్ప

పంట సాగుకోసం చేసిన అప్పులు తీరే దారిలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అనంతపురం జిల్లా బెళుగుప్ప మండల పరిధిలోని యలగలవంక గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... యలగలవంక గ్రామానికి చెందిన పోతన్న (75) తనకున్న ఏడు ఎకరాల పొలంలో ఎన్నిసార్లు బోర్లు వేయించిన నీరు సంవృద్ధిగా పడలేదు. కొన్ని బోర్లలో ఉన్న కొద్దిపాటి నీటితో ఏడు ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. పంటల సాగు, బోర్లు వేసేందుకు దాదాపు రూ.25 లక్షలు అప్పులు చేశారు. గత ఐదేళ్లుగా ఒక్కసారిగా పంట చేతికందలేదు. దీంతో చేసిన అప్పులు తీర్చడం కష్టతరమవ్వడంతో విషపు గుళికలు తిని ఆత్మహత్యకు యత్నించారు. ఆయన్ను కుటుంబ సభ్యులు గమనించి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించారు. మృతుని భార్య పార్వతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలపై కేలండర్

డిగ్రీ కళాశాలల అసోసియేషన్ విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులు చదువుతున్న విద్యార్థుల ట్యూషన్ ఫీజులు (ఆర్‌టిఎఫ్) 2023-24, 2024-25 విద్యా సంవత్సరాల బకాయిలు విడుదల చేసేందుకు కేలండర్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ కోరింది.

ఈ మేరకు ఆ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె రమణాజీ, జి రాజకుమార్ చౌదరి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం ఫీజులు కూడా కేలండర్‌లో పొందుపరిచి విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.400 కోట్లు విడుదల చేసేందుకు ఇటీవల ఉత్తర్వులిచ్చిందని తెలిపారు.

వీటిల్లో 2024-25 విద్యాసంవత్సరం చివరి సంవత్సరం చదివి వెళ్లిన విద్యార్థుల ఫీజులు దాదాపు రూ.230 కోట్లు కళాశాలలకు జమ చేశారని తెలిపారు. 2023-24 సంవత్సరం ఫీజుల జమ చేసేందుకు ప్రత్యేక జిఓ రావాలని సాంఘిక సంక్షేమశాఖ తెలిపిందని పేర్కొన్నారు. కాబట్టి ప్రభుత్వం ఫీజుల విడుదలకు త్వరగా అనుమతినివ్వాలని కోరారు.

త్వరలో జిల్లాల పర్యటనలు

- క్షేత్రస్థాయిలో కూటమి నేతలతో కలిసి పనిచేయాలి
- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

త్వరలో జిల్లాల పర్యటనలు చేయనున్నట్లు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ప్రకటించారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ ఎంపి, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నామినేటెడ్ పోస్టులపై ఎమ్మెల్యేల అభిప్రాయాలను, క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలని ఎంపి, ఎమ్మెల్యేలకు సూచించారు. క్షేత్రస్థాయిలో కూటమి నేతలతో కలిసి పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఎక్కడైనా అభిప్రాయ భేదాలు తలెత్తితే ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలన్నారు. నియోజకవర్గాల్లో పెండింగ్ హామీలు, ప్రధాన సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు. నిత్యం జనాల్లో ఉండేలా కార్యక్రమాలు రూపొందించుకోవాలని పవన్‌కల్యాణ్ సూచించారు.

అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారిని కఠినంగా శిక్షించండి

- కెవిపిఎస్ నిరసనలో వి.శ్రీనివాసరావు డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేస్తూ ప్రజల ఐక్యతకు చిచ్చుపెట్టేందుకు ప్రయత్నించిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత శోషన్ ముక్తిమంచ్ జాతీయ నాయకులు వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా దేవళంపేటలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నిప్పు అంటించిన ఘటనకు నిరసనగా కెవిపిఎస్ ఆధ్వర్యాన శనివారం విజయవాడ శిఖామణి సెంటర్లో జగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద జి.క్రాంతికుమార్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఇలాంటి దుర్మార్గమైన ఘటన జరిగినా, ప్రభుత్వంలో స్పందనలేదని అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం తాత్సారం చేస్తోందని విమర్శించారు. అలాగే మంత్రుల నియోజకవర్గాల్లోనూ దుర్మార్గమైన ఘటనలు జరుగుతున్నాయని, పిఠాపురంలో దళితులను సాంఘిక బహిష్కరణ చేశారని, కె.బిట్రగుంటలో బుద్దుడు, అంబేద్కర్ చిత్రపటాల ఊరేగింపును అడ్డుకున్నారని చెప్పారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చి మనుస్మృతిని అమలు చేయాలని జరుగుతున్న కుట్రల్లో భాగంగానే అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారని అన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని ఎంతటివారైనా రాజకీయాలకు అతీతంగా కఠినంగా శిక్షించాలని కోరారు. మతోన్మాద బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ అధికారంలో ఇటువంటి చర్యలు నిత్యకృత్యం అవుతున్నాయని తెలిపారు. దళిత నాయకులు చింతా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రజలందరిపై ఉందని అన్నారు. కెవిపిఎస్ చేస్తున్న ఆందోళనలకు మద్దతు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కల్యాణ్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన దళితులకు రావాల్సిన నిధులు రాబట్టుకునేందుకు అందరూ ఐక్యంగా ముందుకు కదలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.హరిబాబు, చింతల శ్రీనివాస్, పి.కృష్ణ, ఎన్.నాగేశ్వరరావు, పి.చంద్రశేఖర్. పి.రమణ, విజయ తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో పాల్గొన్న వి.శ్రీనివాసరావు,ఆండ్ర మాల్యాద్రి తదితరులు

నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేసి నివాళి అర్పిస్తున్న చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

అంబేద్కర్ నూతన విగ్రహం ఏర్పాటు

- నేరస్తులను శిక్షిస్తాం : ఎంపి ప్రసాద్‌రావు

ప్రజాశక్తి - వెదురుకుప్పం

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట కూడలిలో యుద్ధ ప్రాతిపదికను నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం తెల్లవారుజామున విగ్రహానికి దుండగలు నిప్పుపెట్టిన విషయం విదితమే. దుండగలపై కేసు నమోదు చేయాలని అధికార, ప్రతిపక్ష, దళిత సంఘాల నాయకుల డిమాండ్‌తో దేవళంపేట మార్మోగింది. దీంతో యుద్ధప్రాతిపదికన స్థానిక ఎమ్మెల్యే థామస్ ఆధ్వర్యంలో తిరిగి కొత్త విగ్రహాన్ని శనివారం ఏర్పాటు చేశారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు మాట్లాడుతూ... అంబేద్కర్ విగ్రహానికి దుండగులు నిప్పుపెట్టడంపై విచారం వ్యక్తం చేశారు. పోలీసులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్నామని, నేరస్తులకు తగిన శిక్ష పడుతుందన్నారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించే ఇలాంటి చర్యలను ప్రభుత్వం ఉపేక్షించదన్నారు.

దుండగులను శిక్షించాలి : భూమన కరుణాకర్‌రెడ్డి

అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని ఉమ్మడి వైసిపి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం దళిత నాయకులతో కలిసి ఘటనా స్థలంలో నిరసన తెలిపారు. ఆయన వెంట మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, తిరుపతి ఎంపి గురుమూర్తి, చిత్తూరు మాజీ ఎంపి రెడ్డప్ప తదితరులు ఉన్నారు.

బాణసంచా సామగ్రి పేలి ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - తగరపువలస (విశాఖపట్నం)

జివిఎంసి రెండో వార్డు పరిధి వలందపేటలో దుర్గాదేవి మండపం సమీపంలో బాణసంచా సామగ్రి పేలి ముగ్గురికి గాయాలయ్యాయి. శుక్రవారం రాత్రి సుమారు పది గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. సిఐ బి.తిరుమలరావు కథనం ప్రకారం... దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భారీగా అనుపు ఉత్సవం జరపాలని ఉత్సవ కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ క్రమంలో బాణసంచా తయారీకి సంబంధించిన సామగ్రిని ముందుగానే తెచ్చుకున్నారు. స్థానికులు బి.మహేష్, ఎం.వాసు, సిహెచ్.కనకారెడ్డి బాణసంచా తయారీ చేసే క్రమంలో ముడి సరుకు నూరుతూ ఫ్లడ్‌లైట్‌కు దగ్గరలో పనిచేస్తున్నారు. ఆ వేడికి బాణసంచా పేలిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ఘటనలో పైముగ్గురూ గాయపడ్డారు. వారిని వెంటనే సంగివలసలోని అనిల్ నీరుకొండ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యుల సలహా మేరకు కెజిహెచ్‌కు తరలించారు. సిఐ తిరుమలరావు, ఎస్ఐ రాధాకృష్ణ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బస్సులో గుండెపోటుతో కండక్టర్ మృతి

ప్రజాశక్తి - విజయనగరంకోట

పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు డిపో నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఆర్‌టిసి ఎక్స్‌ప్రెస్ బస్ కండక్టర్ డి.దాసు (61) గుండెపోటుతో మృతి చెందారు. ఉదయం 6.40 గంటలకు విధులకు హాజరైన ఆయన సాలూరులో బస్సులో బయలుదేరిన అనంతరం రామభద్రపురం చేరుకునే సరికి ప్రయాణికులకు టికెట్లు ఇస్తుండగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో బస్సులోనే కుప్పకూలిపోయాడు. వెంటనే ప్రయాణికులు తన సీటులో కూర్చోబెట్టి రామభద్రపురంలోని ఎన్‌ఆర్‌ఐ ఆస్పత్రికి బస్సులోనే తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆయన మృతి చెందినట్లు తెలిపారు. మెంటాడ మండలం పోరాం గ్రామానికి చెందిన ఆయన సాలూరులో కుటుంబంతో నివాసముంటున్నారు. ఆయనకు భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. శుక్రవారం అనారోగ్యం కారణంతో సెలవు పెట్టిన ఆయన శనివారం కూడా అధికారులను సెలవు అడిగారు. అధికారులు ఇవ్వకపోవడంతో డ్యూటీకి హాజరు కావాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆయన ఒత్తిడికి గురైనట్లు తెలిసింది. దాసు వచ్చే ఏడాది జూన్‌లో రిటైర్డు కావాల్సి ఉంది. గతనెలలో శృంగవరపుకోటలో బస్సు కండక్టర్ గుండెపోటుతో బస్సులోనే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.

వంశధార, నాగావళి ఉధృతి తగ్గుముఖం

- కొనసాగుతున్న మొదటి ప్రమాద హెచ్చరిక

ప్రజాశక్తి- యంత్రాంగం

వంశధార, నాగావళికి వరద ఉధృతి క్రమేణా తగ్గుముఖం పట్టింది. శుక్రవారం ఉదయం వంశధారకు 1.05 లక్షల క్యూసెక్కుల వరద రావడంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. సాయంకాలం నుంచి క్రమేపి తగ్గుముఖం పట్టింది. శనివారం వంశధారలో 44,734 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండడంతో మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. నాగావళిలోనూ వరద ఉధృతి తగ్గింది. శ్రీకాకుళం నగరం పాతవంతెన వద్ద అర్ధరాత్రి మూడు గంటల తర్వాత గరిష్టంగా 50 వేల క్యూసెక్కుల వరద నీరు చేరింది. ఆ తర్వాత క్రమేణా తగ్గుముఖం పట్టి శనివారానికి 12 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. అటు బహుదా, మహేంద్రతనయ నదుల్లోనూ వరద ప్రవాహం సాధారణ స్థాయికి చేరింది. పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలం బాసంగి గ్రామాన్ని చుట్టుముట్టిన వరద తగ్గుముఖం పట్టడంతో గ్రామస్తులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. నది ప్రవాహం తగ్గడంతో పునరుద్ధరణ పనులు ప్రారంభించారు. మరోవైపు వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసే పనిలో అధికారులంతా నిమగ్నమయ్యారు. ప్రధానంగా అరటి, మొక్కజొన్న, చెరకు, కూరగాయల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

గొట్టబ్యారేజీ వద్ద సాధారణ స్థాయిలో ప్రవహిస్తున్న వరద

నాగావళి నదిలో వ్యక్తి గల్లంతు

శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం కణుగులవలసకు చెందిన రైతు కొక్కిరాల నారాయుడు దూసి రెవెన్యూ గ్రామంలో ఉన్న తన పంట పొలానికి యూరియా చల్లడానికి వెళ్లారు. పనులు ముగించుకున్న తర్వాత శుభ్రం చేసుకునేందుకు నాగావళి నదిలోకి దిగారు. కాలు జారి అందులో పడిపోయారు. వరద ఉధృతికి కొట్టుకుపోయారు. ఆచూకీ కోసం నాగావళి నదిలో ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది గాలిస్తున్నారు.

ఆరు నెలల్లో రూ.4841 కోట్ల ఆదాయార్జన

- డబుల్ డిజిట్ గ్రోత్‌లో వాల్తేరు రైల్వే : డిఆర్‌ఎం లలిత్ బోహ్రా

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

వాల్తేరు రైల్వే డివిజన్ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకూ రూ.4841 కోట్ల ఆదాయం ఆర్జించి 'డబుల్ డిజిట్' గ్రోత్‌లో పయనిస్తోందని వాల్తేరు రైల్వే డిఆర్‌ఎం లలిత్ బోహ్రా వెల్లడించారు. శుక్రవారం దొండపర్తిలోని రైల్వే డిఆర్‌ఎం కార్యాలయంలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ తన్మయ్ ముఖోపాధ్యాయ్, సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ ఎపి దూబేతో కలసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రయాణికులకు అత్యంత ప్రాధాన్యమిస్తూ మౌలిక వసతులు, సేవల అభివృద్ధిలో వాల్తేరు రైల్వే డివిజన్ గణనీయ ప్రగతి సాధించిందన్నారు. ఫలితంగా గడచిన ఆరు నెలల్లో డివిజన్‌లో పాసింజర్ ఆదాయం రూ.426 కోట్లకు చేరిందన్నారు. 121 స్పెషల్ ట్రైన్లను, 3300 కోచ్‌లను వినియోగించామని తెలిపారు. ఈ ఏడాది 1.50 లక్షల మంది పాసింజర్లు అదనంగా విశాఖ మీదుగా ప్రయాణాలు సాగించారన్నారు. ఐరన్ ఓర్ కార్గో ద్వారా ఈసారి రూ.800 కోట్లు లభించిందని వెల్లడించారు. 2024లో ఇది కేవలం రూ.662.92 కోట్లుగా ఉందని తెలిపారు. రైల్వే రేకుల వినియోగం 10.78 శాతం పెరిగిందని, 2023-24లో 53.8 రేకులు వినియోగించగా 2025లో ఈ ఆరు నెలల్లో 59.6 రేకులను వినియోగించామని వివరించారు. సరుకు రవాణా ఈసారి రూ.4841 కోట్లుగా ఉందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.4315.56 కోట్లుగా ఉందని తెలిపారు.

విలేకరులతో మాట్లాడుతున్న వాల్తేరు రైల్వే డిఆర్‌ఎం

మౌలిక వసతుల కల్పన, స్టేషన్ అభివృద్ధి పనులు

విశాఖ రైల్వే స్టేషన్ రీ డెవలప్‌మెంట్ పనులు చేపడుతున్నామని, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తున్నామని డిఆర్‌ఎం తెలిపారు. డివిజన్‌లో 15 అమృత్ భారత్ స్టేషన్లను రూ.320 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అరకు, సింహాచలం, దువ్వాడ స్టేషన్లు ఉమ్మడి విశాఖ జిల్లాలో అభివృద్ధి కానున్నాయని, విశాఖ-గోపాలపట్నం-సింహాచలం నాలుగో లైన్ విస్తరణ ప్రాజెక్టు ఆచరణలోకి రాబోతుందని తెలిపారు.

దోపిడీని ప్రశ్నించేందుకు కమ్యూనిస్టులు అవసరం

- కేంద్ర మంత్రి పెమ్మసాని

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

దోపిడీ సమాజాన్ని ప్రశ్నించేందుకు కమ్యూనిస్టుల అవసరం ఎంతైనా ఉందని కేంద్ర సహాయ మంత్రి, గుంటూరు ఎంపి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం రాత్రి మంగళగిరి డిగ్రీ కళాశాలలో సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అధ్యక్షతన సభలో ఎంపి మాట్లాడుతూ ప్రస్తుత సమాజం క్రోనీ కేపిటలిజం చేతిలో ఉందని, దీనిని ప్రశ్నించేందుకు యువత ముందుకు రావాలని అన్నారు. కంప్యూటర్ యుగం, డిజిటలైజేషన్ యుగంలో చోటుచేసుకుంటున్న దోపిడీని అరికట్టేందుకు యువత సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశనుండి జీవితాంతం పేద ప్రజల కోసం పాటుపడిన మహనీయుడన్నారు. 21 సంవత్సరాలు నిండిన వారికే గతంలో ఓటు హక్కు ఉండేదని, 18 సంవత్సరాలకు ఓటు హక్కు కల్పించే విధానం తీసుకురావడంలో పార్లమెంట్ సభ్యునిగా సురవరం కృషి మరువలేనిదని అన్నారు. సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి కె.నారాయణ మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలంటే కమ్యూనిజం వల్లే వస్తుందని నమ్మి జీవితాంతం పేద ప్రజల అభ్యున్నతి కోసం పనిచేసిన వ్యక్తి సుధాకర్ రెడ్డి అని అన్నారు. రాజకీయ పార్టీల నాయకులతో కలిసి మెలిసి ఉండేవారని, విధానాలపై ఏనాడూ ఆయన రాజీ పడలేదని తెలిపారు. దోపిడీ సమాజం ఉన్నంతవరకు కమ్యూనిస్టులు ఉంటారన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి మార్క్సిజాన్ని ముందుకు తీసుకుపోవడానికి కృషి చేసిన మహనీయుడన్నారు. సభలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, సిపిఐ రాష్ట్ర నాయకులు జంగాల అజయ్ కుమార్, వైసిపి మంగళగిరి నియోజకవర్గం ఇన్‌చార్జ్ డి.వేమారెడ్డి, జనసేన నాయకులు గంజి చిరంజీవి, టిడిపి నాయకులు పాల్గొన్నారు. తొలుత సుధాకర్ రెడ్డి చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.

సభలో మాట్లాడుతున్న మంత్రి పెమ్మసాని

'ఆటో డ్రైవర్ సేవలో' షరతులు ఎత్తివేయాలి

- ఎపి ఆటో అండ్ ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని పొందేందుకు విధించిన షరతులను భేషరతుగా ఎత్తివేయాలని, రవాణా రంగంలో ఉన్న డ్రైవర్లందరికీ లబ్ధి చేకూరేలా నగదు బదిలీ పథకాన్ని అమలు చేయాలని ఎపి ఆటో అండ్ ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ శివాజీ, ముజఫర్ అహ్మద్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్లను జారీ చేసేందుకు ఆటోమెటిక్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటుచేసి ప్రైవేటు సంస్థలకు అప్పగించడమంటే ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమేనని, ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. ఆటో డ్రైవర్లు ఇతర రవాణా రంగ కార్మికుల కుటుంబాలకు రక్షణ కల్పించేలా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, అధిక ఫెనాల్టీలను విధించేందుకు తీసుకొచ్చిన జిఓ నెంబరు 21ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఆటో, క్యాబ్ డ్రైవర్లు సుమారు 12 లక్షల మంది ఉన్నారని, ఆటో డ్రైవర్ల సేవలో పథకం 2 లక్షల 96 వేలమందికి మాత్రమే ఇచ్చారన్నారు. బ్యాటరీ ఛార్జింగ్ ఆటోలను తమ ఇంటి వద్ద డ్రైవర్లు ఛార్జింగ్ పెట్టుకుంటున్నారని, వారికి విద్యుత్తు బిల్లు 300 యూనిట్లు దాటిపోతోందని, అటువంటి వాహనాలను వినియోగించే డ్రైవర్లు కరెంటు బిల్లు పరిమితితో నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చే అరకొర సంక్షేమ పథకాలు, షరతులతో లబ్ధిదారుల సంఖ్యను ఉద్దేశపూర్వకంగా తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించిందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి డ్రైవర్‌కూ ఏడాదికి రూ.30 వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

వచ్చే వారం పబ్లిక్ ఇష్యూకు ఐదు కంపెనీలు

- జాబితాలో ఎల్‌జి ఎలక్ట్రానిక్స్, టాటా క్యాపిటల్

ముంబయి: వచ్చే వారం ఐదు కంపెనీలు ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రానున్నాయి. ఇందులో టాటా క్యాపిటల్, ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇండియా వంటి రెండు పెద్ద సంస్థలు సహా మరో మూడు కంపెనీలు ఉన్నాయి. ఈ ఐదు సంస్థలు రూ.28,500 కోట్ల విలువ చేసే నిధులను సమీకరించాలనే లక్ష్యంతో స్టాక్ మార్కెట్‌లోకి ప్రవేశిస్తోన్నాయి. టాటా గ్రూపునకు చెందిన బ్యాంకింగేతర విత్త సంస్థ టాటా క్యాపిటల్ ఇష్యూ అక్టోబర్ 6న ప్రారంభం కానుంది. ఈ సంస్థ మొత్తం రూ.15,512 కోట్లు మార్కెట్ నుంచి సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2025లో వస్తున్న అతిపెద్ద ఇష్యూల్లో ఇదొక్కటి. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.310-326గా నిర్ణయించింది. ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇష్యూ అక్టోబర్ 7న ప్రారంభమై.. 9న ముగియనుంది. ఇందులో రూ.11,607 కోట్లు సమీకరించనుంది. షేర్ల ధరల శ్రేణిని రూ.1,080-1,140గా ప్రకటించింది. ఫార్మాస్యూటికల్ కంపెనీ రూబికాన్ రీసెర్చ్ మార్కెట్ నుంచి రూ.1,377 కోట్లు సమీకరించేందుకు అక్టోబర్ 9న సబ్‌స్క్రిప్షన్‌కు రానుంది.

ధరల శ్రేణిని ఒక్కో షేరుకు రూ.461-481గా నిర్ణయించింది. అనంతమ్ హైవేస్ ఇన్విట్ సంస్థ రూ.400 కోట్లు సమీకరించేందుకు అక్టోబర్ 7 నుంచి పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ఎస్ఎంఇ సెగ్మెంట్‌లో స్టీల్ ప్రొడక్షన్ కంపెనీ మిట్టల్ సెక్షన్స్ అక్టోబర్ 7న ఇష్యూకు రావడం ద్వారా రూ.53 కోట్లు సమీకరించనుంది. దీని ధరల శ్రేణిని రూ.136-143గా ఉంది.

అమెజాన్ ఫ్రెష్ 270 పట్టణాలకు విస్తరణ

బెంగళూరు : ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ తన ఫ్రెష్ సేవలను 270కి పైగా పట్టణాలకు విస్తరించినట్లు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు, చిత్తూరు, విజయనగరం, తిరుపతి నగరాలు, తెలంగాణలో కొత్తగా వరంగల్, ఆదిలాబాద్ పట్టణాల్లో తమ సేవలు లభ్యం అవుతున్నాయని ఆ సంస్థ పేర్కొంది. కేవలం రెండు సంవత్సరాల్లో 4.5 రెట్లు ఎక్కువ ప్రదేశాలకు విస్తరించామని వెల్లడించింది. తాజా పండ్లు, కూరగాయలు, పప్పుదినుసులు, గృహావసర వస్తుసామాగ్రి, స్థానికంగా ప్రజలు మెచ్చిన వస్తువులతో సహా దైనందిన అవసరాలకు కావలసిన ఉత్పత్తులను లక్షలాది కస్టమర్లకు అందుబాటులోకి తీసుకురావటానికి అమెజాన్ కట్టుబడి ఉందనడానికి ఇది నిదర్శనమని తెలిపింది.

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి డి విశ్వనాథ్

యువకుని హత్య కేసులో ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి - తణుకు (పశ్చిమగోదావరి జిల్లా)

యువకుని హత్య కేసులో ఆరుగురిని తణుకు పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తాడేపల్లిగూడెం డిఎస్‌పి డి.విశ్వనాథ్ వివరించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... కొమ్మాయిచెరువు గట్టుకు చెందిన న్యాయవాది తిర్రే సత్యనారాయణరాజు భార్యతో వివాహేతర బంధం నేపథ్యంలో తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన మడుగుల సురేష్ (25) గత నెల 23న న్యాయవాది ఇంటికి వచ్చారు. ఆ సమయంలో సురేష్‌ను కిడ్నాప్ చేసి అనంతరం హత్య చేసి మృతదేహాన్ని కారులో తరలించి గోదావరిలో పడేశారు. న్యాయవాది తిర్రే సత్యనారాయణపై అనుమానం ఉందని సురేష్ అక్క ప్రశాంతి గత నెల 25న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పట్టణ సిఐ కొండయ్య నాలుగు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. వారం రోజుల అనంతరం సురేష్ మృతదేహాన్ని అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం రామేశ్వరం వద్ద గోదావరిలో పోలీసులు గుర్తించారు. సురేష్‌ను దారుణంగా కొట్టి చంపి అనంతరం గోనెసంచిలో కుక్కి గోదావరిలో పడేశారు. న్యాయవాది తిర్రే సత్యనారాయణరాజు భార్యతో సురేష్‌కు వివాహేతర సంబంధం నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు తేలింది. న్యాయవాదిపై అనుమానంతో ఆయనను అదుపులోకి తీసుకుని విచారించగా విషయాలన్నీ వెల్లడయ్యాయి. మృతదేహాన్ని తరలించడానికి వినియోగించిన కారుతోపాటు మృతుడు, నిందితులకు సంబంధించిన మూడు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో న్యాయవాది తిర్రే సత్యనారాయణరాజు, ఆయన భార్య శిరీషా, ఇరగవరం రోడ్డు కాలనీకి చెందిన వల్లూరి పండుబాబు అలియాస్ పండు, సరెళ్ల సాయికృష్ణ అలియాస్ సాయి, బంటు ఉదయకిరణ్ అలియాస్ బన్నీ, కొమరవరం రోడ్డుకు చెందిన గంటా ఫణీంద్రబాబు అలియాస్ ఫణిని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచామని డిఎస్‌పి తెలిపారు. పరారీలో ఉన్న న్యాయవాది సోదరుడు తిర్రే విజయకృష్ణను త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు.

హైడ్రో ప్రాజెక్టుల పనులు ఆపండి

- రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి

ప్రజాశక్తి - పాడేరు టౌన్ (అల్లూరి జిల్లా)

గిరిజన ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన హైడ్రో పవర్ ప్రాజెక్టులపై రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పందించారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో శనివారం నిర్వహించిన 'ఆటోడ్రైవర్ల సేవ' కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆమె మీడియాతో మాట్లాడారు. ఏజెన్సీలో గిరిజనుల ఇష్టానికి వ్యతిరేకంగా ఏమీ జరగదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. హైడ్రో ప్రాజెక్టులపై ఎక్కడ పనులు అక్కడ ఆపేయాలని అల్లూరి కలెక్టర్‌కు సూచించారు. గిరిజనులందరూ ఒప్పుకుంటేనే పనులు మొదలు పెడతామని చెప్పారు. హైడ్రో ప్రాజెక్టుల విషయమై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడానన్నారు. 1/70 చట్టానికి లోబడి పనిచేస్తామని తెలిపారు. గిరిజనులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా చూస్తామని, అవసరమైతే ప్రభుత్వ జిఒను మార్పు చేస్తామని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ఒక ప్రాజెక్టు అక్కడి వారికి ఇబ్బందిగా ఉందని భావించి ఆపేశామని గుర్తు చేశారు.

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి సంధ్యారాణి

ఆ జిఒలను తక్షణం రద్దు చేయండి : సిపిఎం

ప్రభుత్వానికి ఆదివాసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే హైడ్రో ప్రాజెక్టుల కోసం జారీ చేసిన జిఒలు 51, 13, 2లను తక్షణం రద్దు చేయాలని సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. హైడ్రో ప్రాజెక్టులపై మంత్రి సంధ్యారాణి వ్యాఖ్యలు ఉత్తుత్తివేనని, మోసపూరితమైనవని విమర్శించారు.

మూలుగుతోన్న రూ.1.84 లక్షల కోట్లు

- బ్యాంకుల్లో అన్‌క్లెయిమ్డ్ సొమ్ము
- మంత్రి సీతారామన్ వెల్లడి
- హక్కుదారుల కోసం కేంద్రం క్యాంపెయిన్

అహ్మదాబాద్ : బ్యాంక్‌లు, విత్త, బీమా సంస్థల్లో లక్షల కోట్ల రూపాయల ఖాతాదారుల సొమ్ము మూలుగుతోంది. ఎవరూ క్లెయిమ్ చేయకుండా ఉన్న నగదు విలువ రూ.1.84 లక్షల కోట్లుగా ఉందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అర్హులైన హక్కుదారులు ఈ సొమ్మును తీసుకోవాలని మంత్రి సూచించారు. శనివారం అహ్మదాబాద్‌లో 'మీ సొమ్ము - మీ హక్కు' క్యాంపెయిన్‌ను నిర్మలా సీతారామన్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ అన్‌క్లెయిమ్డ్ సొమ్మును అర్హులైన వారికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యాంక్‌ల్లో డిపాజిట్లు, బీమా, ప్రావిడెంట్ ఫండ్, షేర్లు తదితర వాటిల్లో వివిధ రూపాల్లో రూ.1.84 లక్షల కోట్లు అన్‌క్లెయిమ్డ్ సొమ్ము పోగుబడి ఉందని మంత్రి తెలిపారు. ఈ మొత్తాలను వచ్చే మూడు నెలల్లో సరైన వ్యక్తులకు చేరేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ మొత్తం భద్రంగా ఉందని, సరైన పత్రాలు సమర్పించి నగదు పొందాలని హక్కుదారులకు సూచించారు. ఈ సొమ్ముకు ప్రభుత్వం కస్టోడియన్‌గా వ్యవహరిస్తోందన్నారు.

దీర్ఘకాలంలో నగదును ఎవరూ క్లెయిమ్ చేయకపోవడం వల్ల ఒక సంస్థ నుంచి ఇంకో సంస్థకు బదిలీ అవుతుంటాయని మంత్రి చెప్పారు. బ్యాంకుల నంచి ఆర్‌బిఐకి, సెబీ నుంచి ఇంకో సంస్థకు ఇలా చేరు తుంటాయని పేర్కొన్నారు. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల కోసం ఆర్‌బిఐ ఉద్గామ్ పోర్టల్‌ను రూపొందించిందన్నారు. ఇందులో డిపాజిట్‌దారులు తమ అన్‌క్లెయిమ్డ్ మొత్తాలను గుర్తించవచ్చన్నారు. ఈ పోర్టల్ ద్వారా పౌరులు తమకు చెందిన నగదును క్లెయిమ్ చేసుకొనేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులపై ఉందన్నారు.

అవసరమైతే బ్యాంకులు గ్రామాల్లో స్టాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ఆర్థిక మంత్రి కానుభాయ్ దేశాయ్, వివిధ బ్యాంకులు, ఆర్థిక శాఖకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

సంపాదకీయం

కళ్లను ప్రేమిద్దాం

"సర్వేంద్రియానాం నయనం ప్రధానం' అన్నారు. కళ్లు మన ముఖానికి ఆభరణాలు. కళ్ల అందాన్ని, ప్రకృతి సౌందర్యాన్ని వర్ణించని కవులు వుండరంటే అతిశయోక్తి కాదేమో. 'మెరిసే తారలదే రూపం / విరిసే పువ్వులదే రూపం/ అది నా కంటికి శూన్యం/ మనసున కొలువై/మమతల నెలవై వెలసిన దేవిది ఏ రూపం/ అది నా కంటికి శూన్యం' అంటారు 'సిరివెన్నెల'. ప్రకృతి, పువ్వులు, తారలు, ప్రేయసీ... ఇవేకాదు... మనిషికి నచ్చేవి, మనసు మెచ్చేవి కంటి నిండా దర్శించి, మది నిండా నింపుకోవాలంటే, వాటిని చూడగలిగే దృష్టి వుండాలి. ఆ కళ్లు ఆరోగ్యంగా వుండాలి. కళ్లు ఎంత ఆరోగ్యంగా వుంటే, ఆ మనిషి అంతే ఆరోగ్యంగా వుంటారు. అందుకే వాటిని కాపాడుకోవడం మన విధి. చాలా మంది కళ్ల విషయంలో అజాగ్రత్తగా వుంటారు. కళ్లు తెరిచిన దగ్గర నుంచి తిరిగి మూసేవరకు మనకు నిత్యం కళ్లతోనే పని. మనకు గుండె ఎంత ముఖ్యమో. కళ్లు కూడా అంతే ముఖ్యమని గుర్తుంచుకోవాలి' అంటారు ఆప్తమాలజిస్ట్ సారా మాలింగ్. మనం బాగా పరిగెత్తినప్పుడు గుండె కొట్టుకునే వేగం కూడా పెరుగుతుంది. ఆ సమయంలో పరుగు ఆపి, కాస్త విరామం తీసుకుంటాం. కానీ, కళ్ల దగ్గరకొచ్చేసరికి ఇలాంటి సడలింపులేమీ వుండవు. ఎలాంటి విరామం లేకుండా పనిచేస్తూనే వుంటాయి. ప్రస్తుతం కళ్లపై మరింత భారం, ఒత్తిడి పెరిగింది. చదువుకునే పిల్లలు ప్రింట్ మాధ్యమాల నుంచి దృశ్య (స్క్రీన్) మాధ్యమాల వైపు మారిపోతున్నారు. ఈ ప్రభావం దృష్టి లోపానికి దారి తీస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 220 కోట్ల మంది ప్రజలు ఏదో ఒక రకమైన దృష్టి లోపంతో బాధపడుతున్నారని, 2040 వాటికి మన పిల్లల్లో 50 శాతం పైగా కళ్లద్దాలు ధరించాల్సిన పరిస్థితి ఎదురవుతుందని ఒక అంచనా.

ఆధునిక జీవనశైలి మనిషి చుట్టూ అల్లుకున్న సాలెగూడులా మారింది. కుటుంబం, కెరీర్, అభివృద్ధి వంటివి మనిషి జీవన శైలిని పూర్తిగా మార్చేశాయి. స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు, టాబ్లెట్లు మన రోజువారీ జీవితాల్లో అంతర్భాగమయ్యాయి. ఉద్యోగాలు ఎక్కువగా డిజిటల్ మాధ్యమాలపై ఆధారపడటం, పిల్లల నుంచి పెద్దల వరకూ గంటల తరబడి స్క్రీన్ల ముందే గడపడం ఇప్పుడు కామన్ అయింది. దీని మూలంగా దృష్టి లోపాలు, కళ్లు పొడివారడం, మయోపియా వంటి కంటి సమస్యలు వృద్ధి చెందుతున్నాయి. ఆధునిక జీవనశైలితో ముడిపడిన పిల్లల్లో మయోపియా కేసులు ప్రపంచవ్యాప్తంగా రెట్టింపు అయినట్లు ఇటీవల ఓ మెడికల్ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన హెచ్చరిస్తోంది. ప్రకృతితో మమేకం కావడం తగ్గడం, నిత్యం వర్క్ ఫ్రమ్ హోమ్, స్క్రీన్ టైమ్ పెరగడం, శారీరక చలనం తగ్గిపోవడం వంటి అంశాలు...కంటి ఆరోగ్యాన్ని దెబ్బ తీయడమేగాక చిన్న వయసులోనే అంధత్వం బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ఏడాది అక్టోబర్ రెండో గురువారం 'ప్రపంచ దృష్టి దినోత్సవం' జరుపుకుంటున్నారు. కంటి ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత, అంధత్వాన్ని నివారించడంపై అవగాహన కల్పించడంలో భాగంగా ఒక్కో ఏడాది ఒక్కో థీమ్‌తో ఈ కార్యక్రమం నిర్వహిస్తుంటారు. గతేడాది 'మీ కళ్లను ప్రేమించండి' అన్న థీమ్ ప్రతి మనిషిలో కంటి ఆరోగ్యంపై మక్కువ పెంచాలని పిలుపునిచ్చింది.

'కళ్లు మనసుకు అద్దం లాంటివి' అంటారు షేక్స్పియర్, మన జీవితంలో 80 శాతం సమాచారాన్ని కళ్ల ద్వారానే గ్రహిస్తామట. ఎవరైనా చూపు కోల్పోయినప్పుడు, అది వారి జీవితంలోని ప్రతి అంశాన్ని ప్రభావితం చేస్తుంది. కళ్లను ప్రేమించడం అంటే, వాటిని జాగ్రత్తగా చూసుకోవడం, వాటికి అవసరమైన రక్షణ ఇవ్వడం. పిల్లలైనా, పెద్దలైనా సాధ్యమైనంత వరకూ డిజిటల్ స్క్రీన్లకు దూరంగా వుండాలి. అంతేకాదు. ప్రతి ఏడాది కార్యాలయాల్లో 350 లక్షల కంటి గాయాలు సంభవిస్తున్నాయని అంచనా. అన్ని అంధత్వ కేసుల్లో... 90 శాతం అంధత్వాన్ని ముందుగానే గుర్తిస్తే నివారించవచ్చు లేదా చికిత్స చేయవచ్చు. చిన్న సమస్యే కదా అని నిర్లక్ష్యం చేస్తే...అది పెద్ద సమస్యగా మారే ప్రమాదం వుంది. ఇక్కడ అవగాహన కీలక పాత్ర పోషిస్తుంది. 'మీరు ఎక్కువగా మనిషి కంటే మెషీన్లకే సమయం కేటాయిస్తే...క్రియేటివిటీని కోల్పోతారు' అంటారు యాపిల్ సంస్థ సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్. ఉద్యోగపు ఒత్తిడిలో, డిజిటల్ స్క్రీన్లు, రేడియేషన్ల మధ్య ఆధునిక జీవనశైలికి తలొగ్గినా... కంటిచూపును ఆరోగ్యంగా వుంచుకోవాలి. మన కళ్లను మనం ప్రేమించాలి. ఇది ప్రపంచ దృష్టి దినోత్సవ సందేశం.

మహనీయుని మాట



సాంకేతిక విద్య కేవలం సమాచారం ఇచ్చేదిగానో, కొన్ని సాంకేతికాంశాలను నేర్పేదిగానో కాకుండా... విద్య గరిపేదిగా వున్నంత కాలం... అది కూడా ఒక పిల్లవాడు ఒక మనిషిగా ఎదిగేందుకు తోడ్పడుతుంది.

- ఆంటోనియో గ్రాంసీ,
ఇటాలియన్ మార్క్సిస్టు తత్వవేత్త.

Antonio Gramsci

కేంద్రం నిరంకుశత్వంపై లడాఖ్ నిరసన

ప్రస్తుతం

లడాఖ్ లో నిరసనోద్యమం, కాల్పుల్లో మరణాలు, అరెస్టులు ఒక్కసారిగా దేశమంతటా సంచలనం సృష్టించాయి. 9,600 అడుగుల ఎత్తున చైనా, పాకిస్తాన్ సరిహద్దుల్లో అతి కీలకమైన సరిహద్దు ప్రాంతంగా వున్న లడాఖ్‌లో ఈ స్థాయిలో ఇంత విస్తృతమైన ఆందోళన చెలరేగుతుందని నరేంద్రమోడీ ప్రభుత్వం ఊహించి వుండదు. జమ్ము కాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తినిచ్చిన 370 అధికరణాన్ని 2019 మే లో తొలగించాక అంతా అద్భుతంగా మారిపోయిందని ఊదరగొట్టిన కేంద్రానికి ఇది పెద్ద షాకే. కాశ్మీర్‌లో ముస్లింలు, హిందువులు, బౌద్ధులు, సిక్కులు ఇలా అనేక మతాలవారున్నారు. ప్రత్యేకించి లడాఖ్‌లో బౌద్ధులే ఎక్కువ. గిరిజన ప్రాంతం. జమ్ము, కాశ్మీర్, లడాఖ్ అనే మూడు భాగాలుగా కాశ్మీర్‌ను చూస్తే అన్నిటికన్నా పెద్దది లడాఖే. కానీ జనాభా చాలా తక్కువ. లడాఖ్ ఆ ప్రాంతం పేరైతే, లేహ్ దాని రాజధాని లాంటి కీలక నగరం. లడాఖ్‌లో గత నాలుగేళ్లుగా అనేక రూపాల్లో నిరసన సంకేతాలు కనిపిస్తున్నా ఆ ప్రాంతంలో ప్రజలు ఘోషిస్తున్నా పెడచెవిన పెట్టినందుకు పర్యవసానం ఆ పరిణామాలు. సెప్టెంబరు 24న మొదలైన ఈ అలజడి చివరకు అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు ప్రాంగణం దాకా పాకింది. ఈ ఉద్యమానికి ప్రధాన నాయకుడుగా భావిస్తున్న పర్యావరణవేత్త వాంగ్‌చుక్‌ను విడుదల చేయాలంటూ ఆయన భార్య గీతాంజలి జె ఆంగ్మో హేబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. మరో వంక లడాఖ్‌కు సంబంధించిన రెండు పాలక మండళ్లు కేంద్రంతో చర్చలు జరపబోమని ప్రకటించాయి. ఏది ఏమైనా ఉద్యమకారుల నాలుగు న్యాయమైన కోర్కెలను పరిష్కరించేందుకు మాత్రం చొరవ చూపడం లేదు. పైపెచ్చు అదేదో విదేశీ ప్రేరితమన్నట్టు కథనాలు వదులుతున్నారు. పక్కనే వున్న నేపాల్‌లో జెన్ జెడ్ తిరుగుబాటు ప్రభావం ఇక్కడా పడిందని కొందరు పరిశీలకులు వ్యాఖ్యానిస్తుంటే ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్ కూడా అలాంటివి రాకుండా చూసుకోవాలని వందేళ్ల వేడుకలో హెచ్చరించారు. రెండు గొప్ప పొరుగు దేశాలైన భారత్, చైనాల మధ్య ఇటీవలే చర్చల క్రమం పుంజుకోవడం స్వాగతించదగిందిగా ప్రపంచమంతా భావిస్తున్న తరుణంలోనే ఇలా జరగడంపైనా సందేహాలు వ్యక్తం కాకపోలేదు.



తెలకపల్లి రవి

కేంద్రమే కారణం

ఈ ఆందోళనలకు మూలమైందీ అంజ్యం పోసిందీ కేంద్రమే. లడాఖ్ ప్రాంతానికి సుదీర్ఘ చరిత్ర వుంది. సుసంపన్నమైన చారిత్రిక నేపథ్యం వుంది. చైనాలోని టిబెట్ నుంచి అక్కడకు బౌద్ధం క్రీశ 950ల నుంచి 1834 వరకూ వ్యాపించింది. ఆ విధంగా ఆ ప్రాంతం సాంస్కృతికంగా ప్రత్యేకంగా వుండిపోయింది. 1834లో కాశ్మీర్‌ను పాలించిన డోగ్రా రాజులు లడాఖ్‌ను ఆక్రమించారు. అలా కలిసిపోయిన లడాఖ్ స్వాతంత్ర్యానంతరం కొంత కాలానికి భారత దేశంలో భాగమైంది. కాశ్మీర్‌లో హిందూ రాజు, ముస్లిం జనాభా ఆధిక్యత వుండగా లడాఖ్ బౌద్ధానికి నెలవైంది. 1979లో లడాఖ్, కార్గిల్ జిల్లాలుగా విభజించారు. లడాఖ్‌లో బౌద్ధులు అధికంగా వుండగా కార్గిల్‌లో ముస్లింలు అధికం. మొత్తంగా చూస్తే బౌద్ధులు 77.3 శాతం, ముస్లింలు 13.75 శాతం, హిందువులు 8.16 శాతం వుంటారు. మొత్తం జనాభాలో 97 శాతం గిరిజనులతో వెనకబడి వుంది. అంత ఎత్తులో కొండలు కోనల మధ్య లడాఖ్ వెనకబాటుతనం కారణంగా ప్రత్యేక ప్రతిపత్తినివ్వాలనే కోర్కె ఎప్పటినుంచో వుండేది. ఎట్టకేలకు 1995లో లడాఖ్ కొండ ప్రాంత స్వయం పాలనా మండలి ఏర్పాటైంది. ఈ మండలికి అధికారాలు స్వల్పమైనా తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు లభించిందని ప్రజలు సంతోషించేవారు. 1997లో దాన్ని మరింత విస్తరించారు. స్థానిక అంశాలకు సంబంధించి అనేక నిర్ణయాలు అదే తీసుకునేది. అయితే 2019లో మోడీ సర్కారు కాశ్మీర్ స్వయంప్రతిపత్తిని ఉపసంహరించడమే గాక శాసనసభతో కూడిన కేంద్ర పాలిత ప్రాంతంగా చేసింది. లడాఖ్‌ను శాసనసభా రహిత కేంద్రపాలిత ప్రాంతంగా విడగొట్టింది.



గతంలో వున్నది తీసేసి, కొత్తగా చేర్చకపోవడంతో లడాఖ్ కార్పొరేట్ల స్వర్గధామంగా మారిపోయింది. పర్యాటక పరిశ్రమ విస్తరణ, సంపద సృష్టి పేరుతో బడా కంపెనీలు అక్కడ చొరబడి విచక్షణా రహితంగా నిర్మాణాలు చేస్తూ ప్రకృతి విధ్వంసానికి, ప్రజల ఉపాధి దెబ్బ తీయడానికి కారణమైనాయి. విలువైన ఖనిజ సంపద, గనులు కూడా వారి చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. ఆఖరుకు స్థానికులు గొర్రెలు మేపుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. కేంద్రంలో వుండి ఇందుకు ఆధ్వర్యం వహిస్తున్న బిజెపి, సంఘ పరివార్‌లు హిందూత్వ భావజాలంతో అక్కడ వైవిధ్యాన్ని గుర్తించకపోగా నాశనం చేసి ఏకరూపత రుద్దేందుకు పథకాలు వేశాయి.

ఇప్పుడు కేంద్ర పాలనలో అతి పెద్ద ప్రాంతం అదే. ఈ క్రమంలో కొండ నాలుకకు మందు వేస్తే వున్న నాలుక పోయినట్టు లడాఖ్‌కు వున్న స్వయం పాలనా మండలి కూడా పోయింది. ఇది నిజానికి దశాబ్దాల తరబడి లడాఖ్ ప్రజలు కోరుకుంటున్నదానికి పూర్తి వ్యతిరేక అప్రజాస్వామిక చర్య. దీనివల్ల జరిగిందేమంటే లడాఖ్ ప్రాంతం మొత్తానికి ప్రాతినిధ్యం వహించే శాసన వ్యవస్థ అంటూ లేకుండా పోయింది. కార్గిల్, లడాఖ్ లకు వేర్వేరు పాలన మండళ్లు ఏర్పడినప్పటికీ అంతకు ముందున్న పరిమిత అధికారాలూ లేకుండా పోయాయి. కొండ ప్రాంతాలుగా పర్యావరణ పరిరక్షణ, స్థానికుల సాంస్కృతిక ప్రత్యేకతలు, హక్కులు కాపాడుకోవడం అటుంచి నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయి 26 శాతం దాటింది. కేంద్రం నుంచి కనీస సహాయం కూడా అందని పరిస్థితి.

కార్పొరేట్ల చొరబాటు

లడాఖ్‌లో 'లే అపెక్స్ బాడీ' (లాబ్), కార్గిల్‌లో 'కార్గిల్ డెమోక్రటిక్ అలయెన్స్' (కెడిఎ) పని చేస్తున్నాయి. ఇలాంటి ప్రాంతాల పరిరక్షణకు ప్రత్యేక నిబంధనలున్నాయి. రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూలు అలాంటి ఏర్పాటే. అయితే గతంలో వున్నది తీసేసి, కొత్తగా చేర్చకపోవడంతో లడాఖ్ కార్పొరేట్ల స్వర్గధామంగా మారిపోయింది. పర్యాటక పరిశ్రమ విస్తరణ, సంపద సృష్టి పేరుతో బడా కంపెనీలు అక్కడ చొరబడి విచక్షణా రహితంగా నిర్మాణాలు చేస్తూ ప్రకృతి విధ్వంసానికి, ప్రజల ఉపాధి దెబ్బ తీయడానికి కారణమైనాయి. విలువైన ఖనిజ సంపద, గనులు కూడా వారి చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. ఆఖరుకు స్థానికులు గొర్రెలు మేపుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. కేంద్రంలో వుండి ఇందుకు ఆధ్వర్యం వహిస్తున్న బిజెపి, సంఘ పరివార్‌లు హిందూత్వ భావజాలంతో అక్కడ వైవిధ్యాన్ని గుర్తించకపోగా నాశనం చేసి ఏకరూపత రుద్దేందుకు పథకాలు వేశాయి. సరిహద్దులలోని సున్నితమైన ప్రాంతం గనక సైనిక దళాల ప్రభావం ఎక్కువగా వుండేది. 1999లో పాకిస్థాన్ సైన్యం కార్గిల్ చొరబాటు, 2020లో భారత్‌-చైనాల గాల్వాన్ ఘర్షణ జరిగింది అక్కడే కావడం గమనార్హమైంది. దేశ రక్షణ భద్రత తప్పక చూడవలసిందే గాని ఈ క్రమంలో స్థానిక ప్రజలు పర్యావరణ, సాంస్కృతిక నేపథ్యం పట్టించుకోక పోవడం భరించలేని స్థాయికి చేరింది. సైనిక దళాలకు స్థానికుల సహకారం అందినా ఏకపక్ష పెత్తనాన్ని, హక్కుల హరింపును మాత్రం నిరసిస్తున్నారు. "ఇక్కడ ప్రజలు సైనికుల పట్ల ఎప్పుడూ గౌరవంగానే వుంటూ సహకరించేవారు. అయితే వారిపై దేశ వ్యతిరేకులుగా ముద్ర వేయడం మాత్రం సహించలేకపోయారు" అని మాజీ లెఫ్టినెంట్ జనరల్ దీపేందర్ సింగ్ హుడా అసలు సమస్య చెప్పారు. మొత్తంగా కాశ్మీర్ ప్రతిప్రత్తికే ఎసరు పెట్టిన మోడీ సర్కారు లడాఖ్ ప్రజల ఆకాంక్షలను నిర్లక్ష్యం చేయడం, వనరులు కబళించేందుకు అవకాశమివ్వడంతో పరిస్థితి చివరకు కాల్పుల వరకూ వెళ్లింది.

వాంగ్‌చుక్ ఆందోళన

ఈ ఆందోళన సందర్భంగా ప్రముఖంగా వినవచ్చిన పేరు సోనం వాంగ్‌చుక్. 60 ఏళ్ల వాంగ్‌చుక్ ఇంజనీరింగ్ చదివారు. కేవలం గిరిజన భాష మాత్రమే తెలిసిన ఆయన శ్రీనగర్‌లో చాలా కష్టపడి చదువుకున్నారు. 1997లో ఢిల్లీ వెళ్లి కేంద్రీయ విద్యాలయంలో పై చదువు పూర్తి చేశారు. విద్యారంగంలో మునిగిపోయిన వాంగ్‌చుక్ లడాఖ్‌లో ఏకైక పత్రిక 'లడక్ మెలాంగ్' సంపాదకుడుగా పనిచేశారు. ఆయన జీవితం ఆధారంగానే 'త్రీ ఇడియట్స్'లో అమీర్ ఖాన్ పాత్ర రూపొందింది. మొదట్లో మోడీ చర్యలు కొన్నిటిని వాంగ్ చుక్ గొప్పగా హర్షించారు కానీ త్వరలోనే ఆయనకు వాస్తవం తెలిసివచ్చింది. వాంగ్‌చుక్ నాయకత్వంలోనే గత ఏడాది సెప్టెంబరులో అష్టకష్టాలు పడి కాలినడకన ఢిల్లీకి యాత్రగా వెళ్లారు. వారిని భద్రతా బలగాలు సరిహద్దులోనే ఆపేశాయి. 24 గంటల తర్వాతనే వారిని రాజ్‌ఘాట్ వెళ్లనిచ్చాయి. జంతర్‌మంతర్‌లో పదిమందితో నిరాహారదీక్ష చేస్తామంటే అనుమతి దొరకలేదు. లడాఖ్ భవన్ దగ్గర నిరాహారదీక్ష చేసి హామీలతో విరమించిన వాంగ్‌చుక్...అవి అమలు కావని తేలిపోయాకే ఏడాది తర్వాత ఈ దఫా ఉద్యమం మొదలుపెట్టారు.

లడాఖ్‌కు రాష్ట్ర ప్రతిపత్తినివ్వాలనే కోర్కెతో సహా ఆరవ షెడ్యూలు కింద స్వయం పాలనాధికారం కల్పించాలనీ, స్థానికులకు ఉద్యోగావకాశాలు, ఆస్తి కొనుగోలు హక్కులు పరిమితం చేయాలనీ, సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించాలనీ, రెండు లోక్‌సభ స్థానాలు ఇవ్వాలనీ నాలుగు కోర్కెలతో అక్కడ ఉద్యమాలు నడుస్తూ వచ్చాయి. స్వయం పాలనా మండలిలోనూ 95 శాతం ఆదివాసులకు రిజర్వు చేయాలనీ మహిళలకు 33 శాతం వుండాలని గట్టిగా కోరుతున్నారు. ఈశాన్య ప్రాంతంలో అసోం, మేఘాలయ, త్రిపుర వంటి చోట్ల అప్పటికే ఇలాంటి మండళ్లున్నాయి. లడాఖ్‌లో రెండు స్రవంతులుండేవి. బౌద్ధం అధికంగా వుండే లేహ్ లో కేంద్ర పాలిత ప్రాంతాన్ని కోరుకుంటే, ముస్లింలు అధికంగా వుండే కార్గిల్ వాసులు కాశ్మీర్‌తో తమను విలీనం చేయాలనే కోర్కె వినిపిస్తుండేది. అయితే కేంద్రం ఏకపక్ష వైఖరి వల్ల రెండు చోట్లా ఒకేతాటిపైకి వచ్చి ఆందోళన మొదలెట్టారు. దేశంలో వుండేవారంతా హిందువులేనని చెప్పే ఆరెస్సెస్, కేంద్ర బిజెపిలకు ఇది బొత్తిగా మింగుడు పడని పరిణామమైంది. ఎందుకంటే ఇక్కడ ఇతర మతాలవారే అధికం కాగా ఐక్యంగా నిలిచిన నాయకత్వం కూడా వారిదే. మొత్తంగా కాశ్మీర్‌నే అదుపులోకి తెచ్చేశామన్న మాటలు బూటకం కాగా సరిహద్దు ప్రాంతంలో నిప్పు రాజుకోవడం మరింత ఇబ్బందికరంగా మారింది. మే 25న ఒప్పందం కుదిరినా కేంద్రం అమలు చేయలేదు. దాంతో సెప్టెంబరు 9 నుంచి 24 వరకూ నిరాహార దీక్షలు నిర్వహించారు. 25న షట్‌డౌన్ పేరిట అన్నీ మూసివేయాలని పిలుపునిచ్చారు. ఆ సమయంలోనే నిరసనకారులు బిజెపి కార్యాలయానికి కూడా నిరసనగా వెళ్లారు. కాల్పులు జరగ్గా నలుగురు చనిపోవడంతో ఆందోళన రాజుకుంది. మణిపూర్‌లో ఉద్రిక్తతలు బాగా తెలిసినవే. కాగా త్రిపురలోనూ తమను మోసం చేశారని 'తిప్రా మోతా' అనే గిరిజనుల పార్టీ ఆందోళనకు దిగింది. ఈ విధంగా కేంద్రం తీరుపై గిరిజన, ఆదివాసీ ప్రాంతాలన్నిటా నిరసన పెరుగుతున్నది. లడాఖ్ వాసుల న్యాయమైన కోర్కెల దృష్ట్యా కేంద్రం వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలి. దాంతో పాటుగా మొత్తం జమ్ము కాశ్మీర్ స్వయం ప్రతిపత్తిని కల్పించే 370వ అధికరణాన్ని పునరుద్ధరించాలి. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కదలకుండా నిర్బంధించే ప్రస్తుత పరిస్థితి దేశానికి క్షేమదాయకం కాదు.

మే 25న ఒప్పందం కుదిరినా కేంద్రం అమలు చేయలేదు. దాంతో సెప్టెంబరు 9 నుంచి 24 వరకూ నిరాహార దీక్షలు నిర్వహించారు. 25న షట్‌డౌన్ పేరిట అన్నీ మూసివేయాలని పిలుపునిచ్చారు. ఆ సమయంలోనే నిరసనకారులు బిజెపి కార్యాలయానికి కూడా నిరసనగా వెళ్లారు. కాల్పులు జరగ్గా నలుగురు చనిపోవడంతో ఆందోళన రాజుకుంది. మణిపూర్‌లో ఉద్రిక్తతలు బాగా తెలిసినవే. కాగా త్రిపురలోనూ తమను మోసం చేశారని 'తిప్రా మోతా' అనే గిరిజనుల పార్టీ ఆందోళనకు దిగింది. ఈ విధంగా కేంద్రం తీరుపై గిరిజన, ఆదివాసీ ప్రాంతాలన్నిటా నిరసన పెరుగుతున్నది. లడాఖ్ వాసుల న్యాయమైన కోర్కెల దృష్ట్యా కేంద్రం వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలి. దాంతో పాటుగా మొత్తం జమ్ము కాశ్మీర్ స్వయం ప్రతిపత్తిని కల్పించే 370వ అధికరణాన్ని పునరుద్ధరించాలి.

సామాజిక మార్పు సాధించే నూతన తరం కావాలి

సందర్భం

ప్రతి సంవత్సరం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం (అక్టోబర్ 5) సందర్భంగా యునెస్కో ఒక ప్రత్యేక థీమ్‌ని విడుదల చేస్తుంది. 'తదుపరి తరం అభ్యాసకులను ప్రేరేపించడం, భవిష్యత్తు నాయకులను, ఆలోచనాపరులను రూపొందించడం' 2025 అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ థీమ్. ఆ దేశ అభివృద్ధికి అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను విద్య సృష్టించాలి. దేశ ఆర్థిక, సామాజిక అవసరాలకనుగుణంగా విద్యా వ్యవస్థను రూపొందించాలి. కాని, స్వేచ్ఛా వాణిజ్యం, ప్రపంచీకరణ విధానాలను అమలు చేస్తున్న దేశాల విద్యార్థులలో ఎక్కువ మంది జి7 దేశాల్లో పనిచేసే వారిగా, ఆ దేశ అవసరాలకు తగ్గ వనరులుగా మారే వారిగా తయారవుతున్నారు.

భారతదేశ జాతీయ విద్యా విధానం 2020, ప్రపంచ బ్యాంకుతో చేసుకున్న 'సాల్ట్' పథక ఒప్పందం ప్రకారం ఆంధ్ర రాష్ట్ర విద్యార్థులను అంతర్జాతీయ విద్యార్థులుగా తయారు చేయడమంటే వారు మన రాష్ట్ర అవసరాలకు తగ్గ వనరులుగా మారరనేది అర్థమవుతుంది. కనుక 'సాల్ట్' పథకం రద్దు కావాలి.

ఎన్. వెంకటేశ్వర్లు

థీమ్‌కి అనుగుణంగా....

మంచి నాయకులు, మంచి ఆలోచనా పరులను రూపొందించడానికి పాఠశాలలు వేదికలు కావాలి. వితంతు పునర్వివాహాల కోసం కందుకూరి వీరేశలింగం కృషి, శ్రీనారాయణ గురుకుల వ్యవస్థకు వ్యతిరేకంగా పనిచేయటం, జ్యోతిబా పూలే, సావిత్రీబాయి పూలే మహిళా ఉద్ధరణ కోసం కృషి చేయడం, ఈశ్వరచంద్ర విద్యాసాగర్ వితంతు వివాహాల కోసం పని చేయడాన్ని, గురజాడ అప్పారావు 'కన్యాశుల్కం', దేశమును ప్రేమించమన్న దేశభక్తి గీతాలను ఉపాధ్యాయులు అధ్యయనం చేయాలి.

ఆనాటి సమాజంలో గూడుకట్టుకున్న దురాచారాలను కూకటి వేళ్ళతో పెకిలించడానికి ఎన్ని అవరోధాలను ఎదుర్కొన్నారో తెలుసుకోవాలి. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, పుచ్చలపల్లి సుందరయ్య లాంటి వారు సంఘ సంస్కరణ ఉద్యమం కోసం ఎలా కృషి చేశారో తెలుసుకోవాలి. వీరిలో ఎక్కువమంది ఉపాధ్యాయులుగా ఉంటూ సామాజిక మార్పు కోసం పని చేశారు. ఉపాధ్యాయులు వీరిని ఆదర్శంగా తీసుకోవాలి.

నిత్య జీవితంలో వారు ఎలా బతకాలో, ఆటుపోట్లను ఎలా తట్టుకోవాలో, కఠినమైన పరీక్షలు వచ్చినప్పుడు జారిపోకుండా ఎలా నిలబడాలో విద్యార్థులకు చెప్పాలి. పాఠశాలలో కష్టం, సుఖం చెప్పకునే స్వేచ్ఛను వారికివ్వాలి. ఊ-కొట్టేవారు కాదు సామాజిక మార్పు తీసుకొచ్చేవారిని తయారు చేయాలి. బోధన ద్వారా విద్యార్థికి ప్రపంచం మొత్తాన్ని ఆవిష్కరింపచేయాలి. శ్రమే మనం వాడే ప్రతి వస్తువుకి కీలకమనే భావనను అలవర్చాలి. ఉపాధ్యాయుడుగా ఈ పని చేయకుండా రోజువారీ గణాంకాలు చెప్పేవారిగా మారిపోతే, సామాజిక మార్పుకు దోహదపడే నూతన తరం తయారు కాదు.

నేడు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం

కేవలం విద్య అందించడమే కాకుండా సమాజ మార్పుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి. బడిలో ఉపాధ్యాయుడు చేయాల్సింది పిల్లల నుంచి రాబట్టడం కాదు, పిల్లలకు తనను తాను సమర్పించుకోవడం అంటారు నీల్ అనే ఉపాధ్యాయుడు. నాటి యు.ఎస్.ఎస్.ఆర్‌లో ఒక స్కూల్ టీచర్ "ఒక వ్యక్తి ఒక వస్తువును 50 రూబుళ్లకు కొని 10 శాతం లాభానికి అమ్మాడు. అతనికి ఎంత లాభం వస్తుంది?" అని అడిగితే ఒక పిల్లవాడు "మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష" అని టక్కున సమాధానం చెప్పాడు. అంటే లాభం నష్టం అనేది ఈ దేశంలో లేదు అని చెప్పటం. ఇది విద్య ద్వారా సాధించాల్సిన ఒక సామాజిక కర్తవ్యం.

ఉపాధ్యాయుని ప్రాధాన్యత

విద్యా క్షేత్రంలో భవిష్యత్తు తరాన్ని తయారు చేసే పనిలో నియమించబడటం అనేది ఆర్థిక, జీతాల లెక్కలకు సంబంధించిన వ్యవహారం కాదు. రోజువారీ పాఠ్యాంశాలలో ఉన్న అంశాలను వల్లెవేయటం ఎంత మాత్రం కాదు. ఆసక్తి ఉండి లేదా ఏదో ఉద్యోగం కోసం ఈ వృత్తిలోకి వచ్చినా ఇది ఒక బృహత్తరమైన పని. ఎందుకంటే ఉపాధ్యాయులకు మాత్రమే రేపటి సమాజం ఎలా ఉండాలో తయారు చేయగలిగిన శక్తి ఉంటుంది. విద్యార్థికి నాలుగు అక్షరాలు నేర్పటం కోసం పైనుంచి కింది వరకు అధికారులు, విధానాలు, సంస్కరణలు ఎన్ని ఉన్నా, ప్రధాన కేంద్రం విద్యార్థి మాత్రమే. ఉపాధ్యాయులు ఈ విద్యార్థి చుట్టూనే ఏమైనా మాట్లాడాలి, పని చేయాలి. గతంలో 'మట్టి ముద్దగా బడికి పిల్లలు వస్తారు. వారిని మనం ఎలా కావాలంటే అలా తీర్చిదిద్దుకోవచ్చు' అనేవారు. కానీ నేడు చుట్టూ ప్రపంచీకరణ భ్రమలు, అవాస్తవ అంశాలు, విచ్చలవిడి స్వేచ్ఛా జీవితం కళ్ళ ముందుంది. ప్రపంచీకరణ నేపథ్యంలో ఏదో ఒక పని చేస్తేగాని రోజు గడవడం కష్టమైపోయిన నేటి కాలంలో తల్లిదండ్రులు పిల్లల మీద శ్రద్ధ పెట్టడం సాధ్యం కాని పరిస్థితులు ఉన్నాయి. బడికి వచ్చే పిల్లలపైనా ప్రపంచీకరణ భావజాలం టన్నుల కొద్దీ ఉంటుంది. వీరిని సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా తయారు చేయటం ఉపాధ్యాయుల బాధ్యతగా ఉండాలి.

ప్రపంచీకరణ ఏం నేర్పుతుంది?

"నీవు మాత్రమే ప్రపంచంలో ఉన్నావు. పెద్ద, చిన్న ఎవరినీ పట్టించుకోవాల్సిన పనిలేదు. రెక్కలు విచ్చుకుని ఎగిరిపో. ఎలా సంపాదించావు అన్నది కాదు? ఎంత సంపాదించావు, ఎంత విలాసంగా బతుకుతున్నావు అన్నదే ముఖ్యం! పోరాటం, నిజాయితీ, మాట తప్పనితనం, సమానత్వం, మానవత్వం, త్యాగం ఇవన్నీ నాన్సెన్స్, న్యూసెన్స్ మాటలు" అని ప్రపంచీకరణ చెబుతుంది. "ఇజాలు వేస్ట్, విహార యాత్రలు బెస్ట్" అని చెబుతుంది. వస్తువులను వినియోగించే పరికరంగా మనిషిని మార్చుతుంది. ఈరోజు గురించి మాత్రమే ఆలోచించు, రేపటి గురించి పట్టించుకోవద్దు అంటూ నీలోంచి నిన్ను కూడా వంటరి చేస్తుంది. నిన్ను వంటరి చేయటానికి తన భావజాలం సరిపోకపోతే కులం, మతం, జాతి భావనను ప్రేరేపిస్తుంది. నాకే అన్నీ తెలుసనే ధోరణి పెంచుతుంది. సాధించలేకపోతే ప్రాణాలు తీసుకోమంటుంది. ఇంతటి కల్మషమైన భావజాల ప్రభావం విద్యార్థుల పైనా వుంటుంది.

బడిలో ఏం జరుగుతుంది?

విద్యార్థులకు అక్షర జ్ఞానం నేర్పాల్సిన ఉపాధ్యాయులను పాలకవర్గాలు ఊపిరి ఆడకుండా చేస్తున్నాయి. వర్క్ పుస్తకాలు, టూల్ 1,2, యాప్‌లు, గిన్నిస్ బుక్ రికార్డ్స్, వీడియో కార్యక్రమాలు, నేర్చుకున్నది ఎంత అని అడిగే కంటే వీడియోలు అప్‌లోడ్ చేశారా లేదా అనే డేటా చుట్టూ ఉపాధ్యాయులు సాలెగూడులో చిక్కుకుపోయేట్లు చేస్తున్నాయి. దేశభక్తి, నైతిక విలువలు, రాజ్యాంగం, సమానత్వం వంటి అంశాలు చెప్పాలని ఉన్నా అవకాశం లేకుండా కార్యక్రమాల మీద కార్యక్రమాలు, ఈవెంట్లకు వేదికగా పాఠశాల మారిపోయింది. కొద్దిమంది ఉపాధ్యాయులు ఎన్ని ఆటంకాలు ఎదురైనా వీటిని అధిగమిస్తూనే విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించడానికి ప్రయత్నిస్తున్నారు.

వారిని అభినందించాలి. మరికొద్ది మంది ఉపాధ్యాయులు ఇంటికి పరిమితం కావలసిన వారి వ్యక్తిగత నమ్మకాలను విద్యా క్షేత్రంలో ప్రదర్శిస్తున్నారు. అందరూ ఉండే బడిలో నమ్మకాలను, సాంప్రదాయాలను పాటించటం క్షమించరాని నేరం. ఈ బడి అందరిదీ, దీనిలో ఎలాంటి వ్యత్యాసాలు, అంతరాలు సృష్టించే పని మనం చేయకూడదు.

బడిలో ఏం నేర్పాలి?

ఇప్పుడు ఉపాధ్యాయులుగా ఉన్న వారంతా ప్రభుత్వ బడిలో చదువుకున్నవారే. ఈ ప్రభుత్వ బడి మన ఆకాంక్షలకు అక్షర రూపాన్ని ఇచ్చింది. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా క్రమశిక్షణతో సాధించి తీరాలనే పట్టుదల నేర్పింది. ఆ రోజుల్లో సామాజిక స్పృహ కలిగిన ఎన్నో కథనాలను, సంఘటనలను ఉపాధ్యాయులు చెప్పేవారు. మరి ఇప్పుడు పిల్లలకు సామాజిక స్పృహ కలిగించే కథనాలు, సంఘటనలు, నిత్యజీవిత అనుభవాలను ఎంతమంది ఉపాధ్యాయులు చెప్తున్నారు? సమయాన్ని దొరకపుచ్చుకొని పిల్లలకు చెప్పాల్సినవి ఇవే.

అల్లరి చేయటం పిల్లల సహజ లక్షణం. ఆ అల్లరి నుంచే వారు నేర్చుకోవాలనే జిజ్ఞాసను కలిగించాలి. ఏదైనా వస్తువులు చూస్తే దానిలో ఏముందో తెలుసుకోవాలనే ఆసక్తి కొద్దీ వస్తువుని చిన్నచిన్న పార్టులుగా విడదీసేస్తుంటారు. ఆ వస్తువుల్ని పాడు చేసే అంశాల నుండే వాళ్లకు శాస్త్ర సాంకేతిక రంగాల మీద ఆసక్తి కలిగించాలి. చిన్న చిన్న ప్రశ్నలతో విసిగిస్తారు. ఆ ప్రశ్నలో నుంచే ప్రకృతిని పరిశీలించడం, అర్థం చేసుకోవడాన్ని నేర్పాలి. టీవీలు, సెల్ ఫోన్లకు అలవాటు పడి వుంటారు. వాటి నుంచి మనసు మళ్లించడానికి ఫీల్డ్ ట్రిప్స్ తీసుకు వెళ్లాలి. వారితో ఎక్కువ సమయం గడపడానికి ప్రయత్నం చేయాలి. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ఇంటి దగ్గర సెల్‌ఫోన్, టీవీలు చూడకుండా పుస్తకాలు చదివేలా చేయాలి. తద్వారా పిల్లలకు పుస్తకాలు చదివే ఆసక్తిని పెంచాలి.

నిత్య జీవితంలో వారు ఎలా బతకాలో, ఆటుపోట్లను ఎలా తట్టుకోవాలో, కఠినమైన పరీక్షలు వచ్చినప్పుడు జారిపోకుండా ఎలా నిలబడాలో విద్యార్థులకు చెప్పాలి. పాఠశాలలో కష్టం, సుఖం చెప్పుకునే స్వేచ్ఛను వారికివ్వాలి. ఊ-కొట్టేవారు కాదు సామాజిక మార్పు తీసుకొచ్చేవారిని తయారు చేయాలి. బోధన ద్వారా విద్యార్థికి ప్రపంచం మొత్తాన్ని ఆవిష్కరింపచేయాలి. శ్రమే మనం వాడే ప్రతి వస్తువుకి కీలకమనే భావనను అలవర్చాలి. ఉపాధ్యాయుడుగా ఈ పని చేయకుండా రోజువారీ గణాంకాలు చెప్పేవారిగా మారిపోతే, సామాజిక మార్పుకు దోహదపడే నూతన తరం తయారు కాదు.

/ వ్యాసకర్త యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు/

ఫాల్కే అవార్డు గ్రహీత

మోహన్‌లాల్‌కు కేరళ సత్కారం

- మలయాళ వానోలం, లాల్ సలాం పేరుతో ప్రత్యేక కార్యక్రమం

తిరువనంతపురం: దేశంలోనే అత్యున్నత చలనచిత్ర పురస్కారం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుతో అందుకున్న మలయాళ సినిమా దిగ్గజం మోహన్‌లాల్‌ను కేరళ ప్రభుత్వం సత్కరించింది. మలయాళ వానోలం, లాల్ సలాం అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి పినరయి విజయన్ మాట్లాడుతూ నటుడిగా మోహన్‌లాల్ చేసిన అపురూపమైన కృషిని, మలయాళీల హృదయాలలో ఏర్పరుచుకున్న శాశ్వత బంధాన్ని ప్రశంసించారు. భారత రాష్ట్రపతి చేతుల మీదుగా మోహన్‌లాల్‌కు ప్రదానం చేసిన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు, భారతీయ సినిమాకు ఆయన చేసిన అసాధారణ కృషిని గుర్తిస్తుంది, 2004లో చిత్రనిర్మాత అదూర్ గోపాలకృష్ణన్ తర్వాత ఈ గౌరవాన్ని అందుకున్న రెండవ మలయాళీ మోహన్‌లాల్ కావటం విశేషమన్నారు. "సత్యజిత్ రే, రాజ్ కపూర్, అమితాబ్ బచ్చన్ వంటి దిగ్గజ వ్యక్తులతో పాటు, ఈ అమూల్యమైన గౌరవ స్థానాన్ని ఇప్పుడు మలయాళ స్టార్ కలిగి ఉన్నారు" అని ముఖ్యమంత్రి అన్నారు, నటుడు, మలయాళ సినిమా రెండింటికీ ఈ గుర్తింపు ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. మలయాళ కళలు, భారతీయ సినిమా మధ్య ఉన్న చారిత్రాత్మక సంబంధాలను సీఎం విజయన్ గుర్తుచేసుకున్నారు. రాజా రవివర్మ దాదాసాహెబ్ ఫాల్కే తన మొదటి సినిమా నిర్మాణంలో ఆయనకు ఎలా మద్దతు ఇచ్చారో గుర్తు చేసుకున్నారు. 1978లో తిరనోత్తంతో ప్రారంభమైన 48 సంవత్సరాల మోహన్ లాల్ యొక్క అద్భుతమైన కెరీర్‌ను ముఖ్యమంత్రి ప్రశంసించారు. మోహన్ లాల్ గుర్తింపు మలయాళ సినిమాకే ఒక వేడుక అని కూడా విజయన్ నొక్కి చెప్పారు. తమిళం, తెలుగు, కన్నడ, హిందీ చిత్రాల ద్వారా మోహన్‌లాల్ పాన్-ఇండియా నటుడని అన్నారు. నటుడిగా, నిర్మాతగా ఆయన ద్విపాత్రాభినయం చేశారని పినరయి విజయన్ ప్రశంసించారు, ప్రణవం ఆర్ట్స్, ఆశీర్వాద్ సినిమాస్ ఆధ్వర్యంలో ఆయన నిర్మాణ సంస్థల విజయాన్ని గుర్తించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జి ఆర్ అనిల్, సాజి చెరియన్, కె ఎన్ బాలగోపాల్, ఎంపి ఎ ఎ రహీం, ఎమ్మెల్యేలు ఎం వి గోవిందన్, ఆంటోనీ రాజు, సిపి అదూర్ గోపాలకృష్ణన్, జోషి, నటీమణులు అంబిక, రంజిని, రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ కె మధు, రాష్ట్ర చలనచిత్ర కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ కె మధుపాల్, ఫిల్మ్ అకాడమీ చైర్మన్ ప్రేమ్ కుమార్, బి కె రాజీవ్ కుమార్, రాజకీయ, సాంస్కృతిక, సామాజిక రంగాలకు చెందిన ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

వెనిజులాపై ఏ క్షణాన్నైనా దాడి ?

- ఎఫ్-35, యుద్ధ నౌకలను మోహరించిన అమెరికా

కారకాస్ : అమెరికా, వెనిజులా మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. వెనిజులాకు చెందిన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌లోకి అమెరికా ఎఫ్-35 యుద్ధ విమానాలను పంపింది. దీనిపై మండిపడిన వెనిజులా ఈ చర్యను చొరబాటుగా అభివర్ణించింది. తమ సార్వభౌమత్వంపై అమెరికా దాడి చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ సముద్ర తీరానికి 75 కిలోమీటర్ల దూరంలో యుద్ధ విమానాలు కన్పించాయని వెనిజులా విదేశాంగ, రక్షణ మంత్రిత్వ శాఖలు తెలియజేశాయి. కరేబియన్ ద్వీపంలో అమెరికాకు చెందిన ప్యూర్టో రికోలో ట్రంప్ గత నెలలో పది ఎఫ్-35 యుద్ధ విమానాలను మోహరించిన విషయం విదితమే. వాస్తవానికి గత మూడు దశాబ్దాలుగా కరేబియన్ ద్వీపంలో అమెరికా తన సైనిక సన్నాహాలను ముమ్మరం చేస్తోంది. కరేబియన్ సముద్రం మీదుగా అమెరికాకు మాదక ద్రవ్యాల రవాణా జరుగుతోందన్న కారణంతో దానిపై పోరాడేందుకు ఎనిమిది యుద్ధ నౌకలను, ఓ అణు జలాంతర్గామిని కూడా ఆ ప్రాంతానికి పంపింది. అయితే వెనిజులా సమీపంలోనే ఈ మోహరింపులన్నీ జరగడం గమనార్హం. తన ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ట్రంప్ ప్రయత్నాలు చేస్తున్నారని వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో ఆరోపించారు.

సిట్ విచారణలో నిజం వెల్లడవుతుంది : స్టాలిన్

చెన్నై : కరూర్ తొక్కిసలాట ఘటనపై మద్రాస్ హైకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ ప్రారంభిస్తుందని, ఈ విచారణ ద్వారా సిట్ నిజాన్ని వెలికితీస్తుందని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ హామీ ఇచ్చారు. ఈ మేరకు స్టాలిన్ శనివారం ఎక్స్‌లో ఒక పోస్టు చేశారు. 'ప్రతి స్థాయిలోనూ జవాబుదారీతనం నిర్ధయమవుతుంది' అని స్టాలిన్ తెలిపారు. అలాగే, అనేక అంశాల్లో తమిళనాడు దేశంలోనే అగ్రగామిగా ఉందని, జనసమూహ సంబంధిత ప్రమాదాలను నివారించడంలోనూ దేశానికి నాయకత్వం వహిస్తుందని అన్నారు. ఈ ప్రమాదాలను నివారించడానికి సమగ్ర స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌ఒపి)ను రూపొందించడానికి నిపుణులు, పార్టీల ప్రతినిధులు, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలతో చర్చలు జరుపుతామని చెప్పారు. ఈ ఫ్రేమ్‌వర్క్ కేవలం తమిళనాడుకు మాత్రమే కాకుండా, యావత్తు దేశానికే ఒక నమూనాగా ఉపయోగపడుతుందని స్టాలిన్ తన పోస్టులో తెలిపారు. అలాగే కరూర్ విషాదంపై రాజకీయ నిందలు వేయకుండా, దీర్ఘకాలిక పరిష్కారం కోసం కలిసి పనిచేద్దామని స్టాలిన్ పిలుపునిచ్చారు.

మళ్లీ కోర్టును ఆశ్రయించిన నీరవ్ మోడీ

- భారత్‌కు అప్పగింత వేళ పిటిషన్

లండన్ : పంజాబ్ నేషనల్ బ్యాంకు స్కామ్‌లో నిందితుడు, దేశం విడిచి పారిపోయిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ మరోసారి లండన్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ నవంబర్ 23న విచారణకు వచ్చే అవకాశం ఉంది. భారత్‌కు అప్పగింత కేసును తిరిగి విచారించాలని ఆయన కోర్టును అభ్యర్థించారు. మోడీని భారత్‌కు అప్పగించవచ్చని వార్తలు వస్తున్న వేళ ఈ పిటిషన్ వేశారు. నీరవ్ మోడీ ఇప్పటికే సుప్రీంకోర్టుతో సహా తన అన్ని చట్టపరమైన అప్పీళ్లు చేసిన విషయం తెలిసిందే. తాజాగా తను కేసును మరోసారి విచారించాలని వెస్ట్‌మినిస్టర్ కోర్టును ఆశ్రయించారు. తనను భారత్‌కు అప్పగిస్తే పలు ఏజెన్సీలు తనను విచారించడంతోపాటు హింసించే అవకాశం ఉందని నీరవ్ మోడీ పిటిషన్‌లో ఆరోపించారు. యూకె కోర్టు ఆదేశిస్తే నీరవ్‌ను భారత్‌కు అప్పగిస్తే విచారించబోమని హామీ ఇస్తున్నట్లుగా సంబంధిత వర్గాలు తెలిపాయి. వందలాది మిలియన్ డాలర్ల మోసపూరిత లెటర్స్ ఆఫ్ అండర్‌టేకింగ్ ద్వారా పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి రూ.6,498 కోట్లకుపైగా మోసం చేశాడని మోడీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్న సంస్థలు నీరవ్‌ను విచారించాల్సిన అవసరం లేదని తెల్పి చెబుతున్నాయి. భారత్ తీసుకువస్తే ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైలులోని బ్యారక్ 12లో మోడీని ఉంచనున్నట్లుగా భారత్ ఇప్పటికే బ్రిటన్‌కు తెలిపింది.

బీహార్‌లో రెబల్స్ బెడద

- ప్రధాన పార్టీల్లో టెన్షన్..టెన్షన్

పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్‌కు కౌంట్‌డౌన్ మొదలైన వేళ ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ కూటముల సీట్ల సర్దుబాటు చేసుకునేందుకు శరవేగంగా సన్నాహాలు చేస్తున్నాయి. అయితే తమకు పార్టీ నిరాకరిస్తే రెబెల్‌గా పోటీ చేసేందుకు కొందరు, ఇండిపెండెంట్లు బరిలోకి దిగేందుకు ఇంకొందరు సిద్ధమవుతున్నారు. గతంలో జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ దాదాపు 20కి పైగా సీట్లలో రెబెల్ బరిలోకి దిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వీరు ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థుల విజయావకాశాలను ప్రభావితం చేస్తారు. ఈ క్రమంలో ప్రధాన పార్టీల నాయకులు రెబల్స్‌గా బరిలోకి దిగితే ఏయే పార్టీకి ఎంత నష్టం? గత ఎన్నికల్లో ఎంతమంది రెబల్స్ గెలిచారు? వంటి విషయాలపై ఆసక్తికరంగా మారింది. ఈ సారి బీహార్‌లో దాదాపు 24 స్థానాల్లో రెబెల్స్ దిగే అవకాశం కనిపిస్తోంది. 2020లో 11 అసెంబ్లీ స్థానాల్లో గెలుపు, ఓటముల మధ్య తేడా 1,000 కంటే తక్కువ ఓట్లే. దీంతో రెబెల్స్ ప్రతిపార్టీకి ఆందోళనకరంగా మారారు. పాట్నాలోని బార్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే జ్ఞానేంద్ర సింగ్ పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా ప్రకటనలు చేసే వార్తల్లో నిలిచారు. అక్కడ కరణ్ వీర్ సింగ్ యాదవ్ కూడా పోటీదారుల జాబితాలో ఉన్నారు. ఆయనకు పార్టీ టికెట్ లభించకపోతే, స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగే అవకాశం ఉంది. అలాగే, గైఘాట్, ఛత్ర దుమ్రావ్, కర్గార్, అరా, మహువా, దానాపూర్, కుమ్రార్, దిఘా సహా అనేక స్థానాలకు ఆశావహ పోటీదారులు ఉన్నారు. సీట్ల కేటాయింపు అభ్యర్థుల ప్రకటన తర్వాత ఎంతమంది తిరుగుబాటుదారులు ఎన్నికల్లో పోటీ చేస్తారో స్పష్టంగా తెలుస్తుంది.

'కార్యకర్తలకు ఎప్పుడూ మొండిచెయ్యే'

అభ్యర్థులకు టికెట్ల కేటాయింపులో రాజకీయ పార్టీలకు పారదర్శకత లేదని రాజకీయ విశ్లేషకుడు ప్రవీణ్ బాగి తెలిపారు. టికెట్ కేటాయింపులో పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలను తరచుగా నిర్లక్ష్యం చేస్తారని, అలాగే టికెట్ల కేటాయింపులో ధనబలం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పార్టీలు టికెట్లను అమ్ముతున్నట్లు కూడా ఆరోపణలు వస్తున్నాయన్నారు. అందుకే చాలా మంది సీనియర్ నాయకులు తమ పార్టీ టికెట్ నిరాకరించినప్పుడు రెబెల్స్‌గా మారి ఎన్నికల బరిలోకి దిగుతారని పేర్కొన్నారు.

'టికెట్ ఆశతో ఇతర పార్టీల్లోకి జంప్'

చాలా మంది నాయకులు టికెట్ ఆశతో ఇతర పార్టీలోకి చేరుతారని, కానీ అది జరగనప్పుడు వారు తిరుగుబాటు చేస్తారని రాజకీయ నిపుణుడు సునీల్ పాండే అన్నారు. అదేవిధంగా కొన్నిసార్లు వేరే పార్టీ నుంచి వచ్చిన వ్యక్తికి టికెట్ లభించినప్పుడు, నాయకులు రెబెల్‌గా మారి పోటీ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. "చాలా మంది ప్రముఖ నాయకులు తమకు లేదా వారి కుటుంబసభ్యులకు టికెట్ పొందాలని ఆశతో ఆ పార్టీలోకి చేరుతారు. ఎన్నికలకు ముందు ప్రతిసారి ఇలా జరుగుతుంది. ఈసారి కూడా ఈ పరిస్థితులు కనిపిస్తున్నాయి." అని సునీల్ పాండే వెల్లడించారు.

ఈ సారి వారిలో కొందరికి టికెట్ కష్టమే!

ప్రస్తుతం బీహార్‌లో 70 నుంచి 80 ఏళ్ల మధ్య వయసు గల 31 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ సారి వారిలో చాలా మందికి టికెట్లు దక్కకపోవచ్చు. దీంతో అనేక మంది నాయకులు తిరుగుబాటు వైఖరిని అవలంబించే అవకాశం ఉంది. ఈ క్రమంలో రెబల్స్, ఇండిపెండెంట్లుగా పోటీ చేసే అవకాశం ఉంది. గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థుల విజయాల రేటు చాలా తక్కువగా ఉంది. కొంత మందికి డిపాజిట్లు కూడా దక్కలేదు. కానీ వీరు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే స్థానంలో ఉంటారు. అందుకే వీరు పార్టీలకు టెన్షన్, టెన్షన్‌గా మారారు.

ఐదేళ్ల తర్వాత భారత్- చైనాల మధ్య

విమాన సర్వీసులు పున:ప్రారంభం

న్యూఢిల్లీ : దాదాపు ఐదేళ్ల తర్వాత భారత్- చైనా మధ్య విమాన సర్వీసుల పున:ప్రారంభానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఈ నెల 26 నుండి సర్వీసులు ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని ఓ సీనియర్ ప్రభుత్వాధికారి వెల్లడించారు. శీతాకాల ప్రారంభమయ్యే కాలంలో భారత్- చైనాల మధ్య నేరుగా విమాన రాకపోకల్ని అక్టోబర్ 26 నుండి పున:ప్రారంభించడానికి అంగీకరించినట్టు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ఇటీవల ప్రకటించింది. మరోవైపు అక్టోబర్ 26 నుండి కోల్‌కతా- గ్వాంగ్‌జౌ రోజువారీ సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో విమానయాన సంస్థ తెలిపింది. ఈ దేశాల మధ్య నియంత్రణ ఆమోదాలు అమల్లోకి వచ్చిన తర్వాత న్యూఢిల్లీ నుండి గ్వాంగ్‌జౌకు రోజువారీ విమాన సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఇండిగో తెలిపింది. ఈ సేవల్లో ప్రయాణీకుల, కార్గో విమానాల కోసం చైనా ఎయిర్‌లైన్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ)ని సంప్రదించింది. అలాగే, విమానాల రాకపోకల పున:ప్రారంభించడానికి ఇక ఆలస్యం చేయకూడదని భారత- చైనా నేతలు కోరుకుంటున్నారని ప్రభుత్వాధికారి పేర్కొన్నారు. ఇక ఇరు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం చేసుకోవడానికి చర్చలు జరుపుతున్నాయి, ఇందులో విమాన సేవా ఒప్పందం కూడా ఉంది. భారత విదేశాంగశాఖ గురువారం విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఇప్పటివరకు ఎయిర్ ఇండియా కూడా ఈ ఏడాది చివరి నుంచి చైనాకు విమాన సర్వీసులను ప్రారంభించాలని భావిస్తోంది. ఇక ఆకాశ విమానయాన సంస్థ కూడా ఇదే ఆలోచనలో ఉంది. ఇక చైనా నుంచి భారత్‌కు చేరే ప్రయాణికుల కోసం చైనా కూడా షాంఘై - ఢిల్లీ (వారానికి ఐదు విమానాలు) విమాన సర్వీసులను ప్రారంభించింది. వీటికి డిజిసిఎ అనుమతినిచ్చింది. ప్రయాణికుల విభాగంలో ఎయిర్ చైనా, షాంఘై ఎయిర్‌లైన్స్ దరఖాస్తు చేసుకున్నాయి. వీటితోపాటు ఇతర విమానయాన సంస్థలు కూడా దరఖాస్తు చేశాయి. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్, సిచువాన్ ఎయిర్‌లైన్స్ కార్గో విమానాలకు అనుమతి కోరాయి. భారతీయ విమానయాన సంస్థలు ఇరు దేశాల మధ్య సేవల్ని కొనసాగించడానికి ఒప్పందానికి కట్టుబడి ఉన్నాయి. ప్రస్తుత ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం ఈ గమ్యస్థానాలకు చేరుకోవడానికి వీలుకల్పిస్తుంది. అయితే వారంలో 42 విమానాల కంటే ఎక్కువ నడపకూడదని ఒప్పందంలో ఉంది. చైనా విమానాలు ప్రభావారం 42 విమానాలను నడుపుతున్నాయి. వాటిలో ఎయిర్ చైనా (బీజింగ్- ముంబై) వారానికి నాలుగుసార్లు, బీజింగ్ -ఢిల్లీకి ఐదుసార్లు సర్వీసు ప్రయాణికుల రాకపోకల్ని కొనసాగిస్తుంది. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్ ఢిల్లీ- గ్వాంగ్‌జౌ రోజుకు రెండుసార్లు సర్వీస్‌లని కొనసాగిస్తుంది. చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ వారానికి ఎనిమిది, వాటిలో రోజువారీ ఢిల్లీ- షాంఘై విమానాలను నడుపుతుంది. షాన్డాంగ్ ఎయిర్‌లైన్స్ కున్మింగ్ నుండి ఢిల్లీకి వారానికి నాలుగుసార్లు విమానాలను నడుపుతుంది. చైనాకు చెందిన రువాంగ్ ఎయిర్‌లైన్స్ కూడా వారానికి మూడుసార్లు గ్వాంగ్‌జౌ - ముంబైల మధ్య విమాన సర్వీసుల్ని కొనసాగిస్తుంది. ఇండిగో కూడా ఢిల్లీ- గ్వాంగ్‌జౌ, కోల్‌కతా మధ్య రోజువారీ విమానాలను నడిపింది.

IDBI BANK CIN:65190MH2004GOI148838
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
శాఖ చిరునామా : డో.నం.27-37-20, సంభవ్ ఎన్‌క్లేవ్, రాజగోపాలాచారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002. బోర్డ్‌లైన్.1:0866-6670481/6670483

స్వాధీనత నోటీసు
అనుబంధం IV (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (54 యొక్క 2002) క్రింది మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **తేది 23.06.2025న డిమాండ్ నోటీసును** జారీ చేయడమైనది. పిలువబడిన రుణగ్రహీతలు **శ్రీమతి.శిఖ మరియమ్మ** (భర్త. శిఖ మాధవరావు) **మరియు కుమారి శివ శ్రవణ్ సంధ్యా** (తండ్రి. శిఖ మాధవరావు) సదరు నోటీసులో చెల్లించడానికి ఉన్న మొత్తం **రూ.14,57,490.93/- (పద్నాలుగు లక్షల యాభై ఏడు వేల నాలుగు వందల తొంభై రూపాయల తొంభై మూడు పైసలు మాత్రమే)** సదరు నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోపు చెల్లించమని కోరడమైనది.
రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సాధారణ ప్రజలకు మరియు రుణగ్రహీతలకు తెలియజేయనది ఏమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ అధీకృత అధికారి దిగువ వివరించిన ఆస్తిని 30 సెప్టెంబరు, 2025న స్వాధీనపరుచుకోవడమైనది.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే లావాదేవీలు ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ కు **రూ.14,99,413.93/-26.09.2025 నాటికి** మరియు దానిపై వడ్డీ చెల్లించి జరపాలని తెలియజేయడమైనది.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

ఆస్తి వివరణ :
(ఎ) తనఖా ఆస్తి : (ఆస్తి యజమాని శ్రీమతి.మరియమ్మ, 12.06.2023న రిజిస్టర్ చేయబడిన వైడ్ డాక్.నం.4975/2023 ఐడిబిఐ బ్యాంక్ అనుకూలంలో రిజిస్టర్డ్ సేల్ డీడ్)
షెడ్యూల్-ఎ : కృష్ణాజిల్లా, ఎస్ఆర్ఓ కంకిపాడు, పెనమలూరు మండలం, చోడవరం గ్రామం ఆర్‌సిసి భవనం డో.నం.1-61/1 తో సైట్ మొత్తం పరిధి 96.53 చ.గ.లు., ఆర్.ఎస్.నం.308/1 లో పరిధి 72.41 చ.గ.లు. మరియు ఆర్.ఎస్.నం.405 లో విస్తీర్ణం 24.12 చ.గ.లు. మరియు క్రింది విధమైన సరిహద్దులు : ఫ్లాట్ కొరకు సరిహద్దులు : తూర్పు : చోడవరపు సీతయ్య ఆస్తి, పడమర : శిఖ మాధవరావు ఆస్తి, ఉత్తరం : అకరపు నరసింహారావు ఆస్తి, దక్షిణం : పంచాయతీ బజారు. పై నాలుగు సరిహద్దుల మధ్య సైట్ పరిధి 96.53 చ.గ.లు. లేదా 80.70 చ.మీ.లు. తో ఆర్‌సిసి భవనం ప్లింత్ ఏరియా 420 చ.అ.లు. తో కలిపి అన్నీ భవనములు మరియు నిర్మాణాలు మరియు భూమికి జోడించబడిన దేనికైనా వర్తమానం మరియు భవిష్యత్తు రెండూ శాశ్వతంగా కట్టుబడి ఉంటాయి.

తేది:05.10.2025
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
రికవరీ సెక్షన్, గురునానక్ కాలనీ, విజయవాడ. ఫోన్: 0866-2468600

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత:** M/s. **లైట్ ట్రావెల్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి జ్యోతి కొల్లూరి, భర్త : రమేష్ బాబు కొల్లూరి మరియు శ్రీ కొల్లూరి రమేష్ బాబు, తండ్రి : సోమేశ్వర రావు (తనఖాదారు & హామీదారు)** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ.1,04,07,535.64 (అక్షరాల ఒక కోటి నాలుగు లక్షల ఏడు వేల ఐదు వందల ముప్పై ఐదు రూపాయలు మరియు అరవై నాలుగు పైసలు మాత్రమే)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **28.07.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **03.10.2025 తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్, గవర్నర్‌పేట బ్రాంచ్** వారికి చెల్లించవలిసిన బకాయి **తేది.26.09.2025 నాటికి రూ.1,01,95,910.67/- (అక్షరాల ఒక కోటి ఒక లక్ష తొంభై ఐదు వేల తొమ్మిది వందల పది రూపాయల అరవై ఏడు పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు కాస్ట్స్ కలిపి మొత్తమునకు లోబడి వుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
1వ ఐటమ్: ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రార్ అధికారి పరిధి, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, విజయవాడ టౌన్, గుణదల, శ్రీనివాసబ్యాంక్ కాలనీ, డోర్ నెం. 54-14/3-26, లేఅవుట్ నెం. 87/1982, ఆర్.యస్.నెం. 383/3 లో 386.75 చ॥గ॥ల స్థలం మరియు **మొత్తం స్థలం హద్దులు: తూర్పు:** 30'-0" వెడల్పు మున్సిపల్ రోడ్డు 51.0 అ॥లు, **దక్షిణం:** పిన్నిబోయిన వెంకాయమ్మ ఇతరులకు అమ్మబడింది 68.6 అ॥లు, **పడమర:** జి. లక్ష్మీ బిల్డింగ్ యొక్క ఆస్తి 51.0 అ॥లు, **ఉత్తరం:** బి. మాధవరెడ్డి & ఇతరుల యొక్క ఆస్తి 68.0 అ॥లు.
పై నాలుగు హద్దుల మధ్య 386.75 చ॥గ॥ లేదా 323.36 చ॥మీ॥ల స్థిరాస్తి రెసిడెన్షియల్ స్థలం, దీనిలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు ఉమ్మడి వాటా 126.7 చ॥గ॥ లేదా 105.93 చ॥మీ॥ స్థిరాస్తి రెసిడెన్షియల్ స్థలం. మరియు
2వ ఐటమ్: (కన్‌స్ట్రక్షన్ వివరాలు): పై 1వ ఐటెమ్ స్థలం నందు నిర్మించబడిన ''అర్జున్ మనోర్'' పేరున గల అపార్ట్‌మెంట్ లో మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.201. **హద్దులు: తూర్పు:** వరండా, **దక్షిణం:** శూన్యాకాశం, **పడమర:** శూన్యాకాశం, **ఉత్తరం:** శూన్యాకాశం. పై నాలుగు హద్దుల మధ్య ఫ్లాట్ ప్లింత్ ఏరియా 1895 చ॥అ॥ల, 400 చ॥అ॥ ఉమ్మడి ఏరియా, 200 చ॥అ॥ల పార్కింగ్ ఏరియా.

తేది : 03.10.2025
స్థలం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
కెనరా బ్యాంక్

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
ఎనికేపాడు బ్రాంచి (32980)
1-81, జి.ఎన్.టి.రోడ్డు, వయా రామవరప్పాడు, ఎనికేపాడు, కృష్ణాజిల్లా-521108.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రెండవ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **ఎనికేపాడు బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత మరణించిన శ్రీమతి తలారి సబితా రాణి** ఎస్టేట్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమె భర్త శ్రీ నున్న లక్ష్మీ ప్రసాద్ మరియు ఇతర చట్టపరమైన వారసులు శ్రీ నున్న లక్ష్మీ ప్రసాద్ (సహ-ఋణగ్రహీత), నివాసము: ఫ్లాట్ నెం:7, మొదటి అంతస్తు, సూర్య తేజ రెసిడెన్సీ-2, ఆర్.ఎస్.నెం. 345/8, 345/14, 345/15, వికాస్ కాలేజ్ రోడ్డు, నున్న గ్రామం మరియు గ్రామ పంచాయతీ, నున్న, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521212 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 30,09,041.80** (అక్షరాలా ముప్పై లక్షల తొమ్మిది వేల నలభై ఒక్క రూపాయల ఎనభై పైసలు మాత్రమే) + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 26-03-2025**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 9 ప్రకారము **తేది. 01-10-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 30,09,041.80** (అక్షరాలా ముప్పై లక్షల తొమ్మిది వేల నలభై ఒక్క రూపాయల ఎనభై పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (నోటీసు జారీ చేసిన తరువాత చెల్లించినవి మినహాయించవలయును).

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు
ఆంధ్ర ప్రదేశ్, కృష్ణాజిల్లా, నున్న-521212, నున్న గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని వికాస్ కాలేజ్ రోడ్డు నందు గల మొత్తం 596.0 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్దేశించబడని, అవిభక్త వాటా 33.11 చదరపు గజాలు లేదా దానికి సమానమైన 27.68 చదరపు మీటర్ల స్థలంతో కూడిన, ఆర్.ఎస్.నెం. 345/8, 345/14, 345/15 లలో ఉన్న "సూర్య తేజ రెసిడెన్సీ-2" మొదటి అంతస్తులోని 836 చదరపు అడుగుల సూపర్ బిల్డప్ ఏరియా, కామన్ ఏరియా మరియు 20.0 చదరపు అడుగుల కార్ పార్కింగ్, సాధారణ సౌకర్యాలు మరియు సదుపాయాలతో సహా గల నివాస ఫ్లాట్ నెం:7 లేట్ శ్రీమతి తలారి సబితా రాణి గారి పేరున కలదు. **అపార్ట్‌మెంట్ హద్దులు: తూర్పు:** గుంటక వెంకట రంగారెడ్డి గారి ఆస్తి, **దక్షిణం:** లేట్ సోమి రెడ్డి గారి కుమారుడు గుంటక లక్ష్మారెడ్డి గారి ఆస్తి, **పడమర:** జి. కృష్ణ కుమారి గారి ఆస్తి & సూర్య తేజ రెసిడెన్సీ, **ఉత్తరం:** 18.0 అడుగుల సాధారణ దారి. **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** ఖాళీ స్థలం, **దక్షిణం:** ఖాళీ స్థలం, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఫ్లాట్ నెం. 6 యొక్క ఆస్తి.

తేది: 01-10-2025
ప్రదేశము: ఎనికేపాడు, విజయవాడ
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్ : నెం. హెచ్.948, మ్యూజియం రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520002. ఫోన్ : 0866-2433379, 2436365

స్వాధీనతా ప్రకటన (అనుబంధం - 4 - స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8(1) క్రింద. సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద ఏర్పాటు కాబడినది. SARFAESI చట్టం 2002 క్రింద బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/రుణగ్రహీతల యొక్క న్యాయవారసులకు డిమాండు నోటీసు జారీచేసి సదరు నోటీసులో పేర్కొనబడిన మొత్తంతో పాటు చెల్లించు వరకు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు మొదలగు వాటిని తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.రుణగ్రహీతలు దిగువ పేర్కొనబడిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఇందుమూలముగా ప్రత్యేకించి పైన పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానికమునకు తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ పేర్కొనబడిన ఆస్తిన దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నారు.** ప్రత్యేకించి పైన పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదు మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరిపితే లోన్ రీకాల్ డిమాండ్ నోటీసులో పేర్కొనబడిన మొత్తంతో పాటు తదుపరి వడ్డీలు, ఛార్జీలు మొదలగు వారి కొరకు బ్యాంకు యొక్క ఛార్జీకి లోబడి ఉండగలదు. హామీగల ఆస్తులు విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకురావడం జరుగుచున్నది.

1	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **అన్నాబత్తిన అంకమ్మ** W/o మాల కొండయ్య, **2. కొడుకు మరియు సహ రుణగ్రహీత: అన్నాబత్తిన శ్రీనివాసరావు. డిమాండ్ నోటీసు తేదీ:** 02-05-2025. **బకాయి మొత్తం రూ.13,61,698/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **భవానీపురం బ్రాంచ్** నందలి **లోన్ నెం. 05-2213-000972**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: అన్నాబత్తిన అంకమ్మ** W/o మాల కొండయ్య, డోర్ నెం. 76-8/1-27, ప్లాట్ నెం.46, లలిత నగర్ కాలనీ, సుధా టవర్స్, కామకోటి నగర్, భవానీపురం, విజయవాడ-520012. సర్వే నెం.76/4లో 116-5 చ.గజాల అడ్మెజర్ ఆస్తి RCC బిల్డింగ్‌ను కలిగి ఉంది. అసెస్‌మెంట్ నెం.1073039149. విజయవాడ సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం.2672/1998 & MD:8304/2019. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- తటవర్తి చెన్న బాబు (31-9 అడుగులు), దక్షిణం:- మల్లెల నర్సింహం (32-9 అడుగులు), పశ్చిమం:- రోడ్డు (31-9 అడుగులు), ఉత్తరం:- కంకిపాటి సుబ్బారావు (33-3 అడుగులు) **స్వాధీనం చేసుకున్న తేదీ: 03-10-2025.**
2	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **బూరుగు సాంబయ్య,** S/o పిచ్చయ్య **2. సహ రుణగ్రహీత : బూరుగు శరత్ బాబు,** S/o సాంబయ్య. **డిమాండ్ నోటీసు తేదీ:** 02-05-2025. **బకాయి మొత్తం రూ.5,28,144/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **భవానీపురం బ్రాంచ్** నందలి **లోన్ నెం. 052213001015**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: బూరుగు సాంబయ్య,** డోర్ నెం. 20-34/2, ప్లాట్ నెం.7, అంబేద్కర్ నగర్, స్కూల్ రోడ్, గొల్లపూడి-521225. గొల్లపూడి సర్వే నెం.507/1A1లో 59.4 చదరపు గజాల ఆస్తి (G+1) భవనం ఉంటుంది. అసెస్‌మెంట్ నెం. 4763. ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం.2241/2018 & MODT: 870/2020. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- ఇతరుల ఆస్తి (11-88 అడుగులు), దక్షిణం:- బూరుగు నాగేశ్వరరావు (45 అడుగులు), పశ్చిమం:- పంచాయతీ బజార్ (11-88 అడుగులు), ఉత్తరం:- బూరుగు నాగరాజు (45 అడుగులు). **స్వాధీనం చేసుకున్న తేదీ: 03-10-2025.**
3	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **దురగాసి రాజేశ్వరి,** W/o డి. సాయిబాబు (లేటు). **డిమాండ్ నోటీసు తేదీ:** 02-04-2025. **బకాయి మొత్తం రూ.19,33,991/-** ది.31.03.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **వన్‌టౌన్ బ్రాంచ్** నందలి **లోన్ నెం. 10-2213-00-0291**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్:** దురగాసి రాజేశ్వరి దేవి, డోర్ నం. 6-13-59, సైకం భాస్కరరావు వీధి, ఎదురుగా. అరుణా కాన్వెంట్, గొల్లపాలెం గట్టు, విజయవాడ- 520001. NTS నెం.1915 & వార్డ్ నెం.4 & బ్లాక్ నెం.14లో 64.33 చదరపు గజాల ఆస్తి RCC బిల్డింగ్‌ను కలిగి ఉంది. విజయవాడ సబ్ రిజిస్ట్రీ కింద అసెస్‌మెంట్ నెం.1073018440 (పాత అసిస్ట్ నం.44172) డాక్ నెం.1393/2011 మరియు MODT నెం.7563/2018. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- గుడిమెట్ల కనక మహా లక్ష్మి, ఇల్లా సుబ్బన్న (25-5 అడుగులు), దక్షిణం: పడాల ఆది లక్ష్మి, త్రిమూర్తులు పశ్చిమం (25-5 అడుగులు), పశ్చిమం:- దుర్గాసి దుర్గా ప్రసాద్ (దివంగత) కుటుంబ సభ్యులకు (దుర్గాసి వర లక్ష్మి మరియు తరువాత పామర్తి నాగేశ్వరరావు (20-6 అడుగులు) కు విక్రయించబడిన విభజన పత్రం యొక్క డాక్యుమెంట్ నెం.6437/2010లోని బి షెడ్యూల్‌లోని 1వ అంశం, ఉత్తరం: మునిసిపల్ రోడ్ (25-6 అడుగులు). **స్వాధీనం చేసుకున్న తేదీ: 03-10-2025.**
4	**రుణగ్రహీతల వివరాలు:** మరణించిన ప్రధాన రుణగ్రహీత కుటుంబ సభ్యులు: **ఇప్పర్ల నర్సింహారావు,** S/o కాశయ్య. **1. భార్య మరియు సహ రుణగ్రహీత: ఇప్పర్ల అంకమ్మ, 2. కుమార్తె: CH రమాదేవి, 3. కుమార్తె: ఇప్పర్ల జయ లక్ష్మి, 4. కుమార్తె: ఇప్పర్ల రజనీ కుమారి. డిమాండ్ నోటీసు తేదీ:** 02-06-2025. **బకాయి మొత్తం రూ.6,79,614/-** ది.31.05.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **గుంటూరు బ్రాంచ్** నందలి **లోన్ నెం. 12-2213-000131** లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్:** ఇప్పర్ల నర్సింహారావు (లేటు), డోర్ నెం. 62-30-1400, చెన్నం వారి వీధి, పార్క్ రోడ్, పాత గుంటూరు-522001. సర్వే నెం. 804లోని 52 4/9 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తిలో టెయిల్డ్ రూఫ్డ్ ఇల్లు ఉంది. అసెస్‌మెంట్ నెం. 73071. గుంటూరు సబ్ రిజిస్ట్రీ కింద డాక్యుమెంట్ నెం. 2407/1957 & MD/MODT: 11421/2018 కింద **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- 4 అడుగుల వెడల్పు (14.9 అడుగులు), దక్షిణం:- బజార్ (32 అడుగులు), పడమర:- కట్ట అప్పయ్య (14.9 అడుగులు), ఉత్తరం:- వి అమ్ముడు & ఆదినారాయణ (32 అడుగులు). **స్వాధీనం చేసుకున్న తేదీ: 01-10-2025.**
5	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **గోపిశెట్టి కోటేశ్వరమ్మ,** W/o పరమేశ్వరరావు **2. నల్లజేరు శ్రీనివాసరావు,** S/o నల్లజేరు నాగేశ్వరరావు. **డిమాండ్ నోటీసు తేదీ:** 02-05-2025. **బకాయి మొత్తం రూ.5,49,070/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **పటమట బ్రాంచ్** నందలి **లోన్ నెం. 0002-30141-00-1046** లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్:** గోపిశెట్టి కోటేశ్వరమ్మ, W/o పరమేశ్వరరావు, డోర్ నెం.12-101 (పాత డోర్ నెం.10-128 A), ఈత కొట్టు వారి వీధి, లక్ష్మి హాస్పిటల్స్ దగ్గర, కంకిపాడు, కృష్ణా జిల్లా - 521151. ఆస్తి 145.2 చదరపు వైడ్‌లు/ఆర్ఎస్ 1 చదరపు వైడ్స్‌లో 145.2 చదరపు వైడ్లు కలిగి ఉంది. అసెస్‌మెంట్ నం.2301. కంకిపాడు సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం.3235/2006 మరియు MODT నెం.4944/2021. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- రోడ్డు, దక్షిణం:- యర్రపోతు వెంకటేశ్వరరావు, పడమర:- సనక మాణిక్యమ్మ, ఉత్తరం:- గోపిశెట్టి శ్రీనివాస రావు. **స్వాధీనం చేసుకున్న తేదీ: 30-09-2025.**
6	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **గోపు శ్రీనివాసరావు,** S/o వెంకటేశ్వరరావు. **2. సహ రుణగ్రహీత : గోపు లీలా కుమారి,** W/o **గోపు శ్రీనివాసరావు. డిమాండ్ నోటీసు తేదీ:** 02-05-2025. **బకాయి మొత్తం రూ.14,54,326/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **పటమట బ్రాంచ్** నందలి **లోన్ నెం. 0002-30141-002441** లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: గోపు శ్రీనివాసరావు,** డోర్ నెం.11-59 (పాత డి.నెం.9-29), ప్లాట్ నెం.GF-2, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర రెసిడెన్సీ, పంట కలువ రోడ్, కానూరు, విజయవాడ-7. కానూరు గ్రామం లోని సర్వే నెం.225/4C లో 370 చదరపు గజాలలో 36 చదరపు గజాల UDS ఉన్న అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్. అసెస్‌మెంట్ నెం.1192013628. డాక్యుమెంట్ నెం.4408/2009 & MD/MODT:11020/2022 తో పట్మాటా సబ్ రిజిస్ట్రీ కింద. మొత్తం వైశాల్యం: 780 SFT, ఇందులో ప్లింత్ ఏరియా, కామన్ ఏరియా మరియు పార్కింగ్ ఏరియా ఉన్నాయి. **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు:- కామన్ కారిడార్, దక్షిణం:- కారిడార్, పశ్చిమం:- మెట్లు, ఉత్తరం:- పార్కింగ్ ప్రాంతం, **అపార్ట్‌మెంట్ సరిహద్దులు:** తూర్పు:- 18 లింక్స్ రోడ్, దక్షిణం:- దొడ్డ నిర్మలా దేవి, పశ్చిమం:- బొక్కసం సత్యనారాయణమ్మ, ఉత్తరం:- పంట కాలువ రోడ్డు. **స్వాధీనం చేసుకున్న తేదీ: 30-09-2025.**
7	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: ప్రధాన రుణగ్రహీత: **జెద్దు అంజమ్మ,** W/o సుబ్బారావు, **2. కుమారుడు & సహ రుణగ్రహీత: జెద్దు వీర్రాజు, డిమాండ్ నోటీసు తేదీ:** 02-05-2025. **బకాయి మొత్తం రూ.16,19,524/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **భవానీపురం బ్రాంచ్** నందలి **లోన్ నెం. 05-2213-000607** లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్:** జెద్దు అంజమ్మ, W/o సుబ్బారావు, డోర్ నెం.1-3/24-15 (పాత డోర్ నం.1-4-74), కృష్ణ నగర్ కాలనీ, RTC వర్ షాప్ రోడ్ దగ్గర, కామ కోటి నగర్, విద్యాధరపురం, విజయవాడ-12. న్యూ టౌన్ సర్వే నెం.1/1లో 147 చ.గజాల అడెమెజరింగ్ ఆస్తి (G+2) RCC బిల్డింగ్‌ను కలిగి ఉంది. అసెస్‌మెంట్ నం.7231. డాక్ నెం.5926/2003 & MODT:973/2016తో విజయవాడ సబ్ రిజిస్ట్రీ కింద. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- కుంభం ఝాన్సీ రాణి, దక్షిణం:- షేక్ రియాజ్ ఖాన్, పశ్చిమం:- RTC వర్క్ షాప్ రోడ్, ఉత్తరం:- మున్సిపల్ రోడ్. **స్వాధీనం చేసుకున్న తేదీ: 03-10-2025.**
8	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **కావటి దామోధర్ రావు,** S/o **దాసు(లేట్), 2. సహ రుణగ్రహీత : కావటి సుశీల,** W/o **దాసు(లేట్). డిమాండ్ నోటీసు తేదీ:** 02-05-2025. **బకాయి మొత్తం రూ.23,63,854/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **పటమట బ్రాంచ్** నందలి **లోన్ నెం. 0002-30141-003799** లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్:** కావటి దామోధర్ రావు, S/o దాసు (లేట్)), డోర్ నెం.59A-3-4/1, ప్లాట్ నెం.22, యెర్నేని గోవిందయ్య వీధి, సాయిబాబా ఆలయం దగ్గర, P&T కాలనీ, విజయవాడ-8. పటమట గ్రామంలోని సర్వే నెం.132/3లో 150 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తిలో RCC భవనం ఉంది. అసెస్‌మెంట్ నెం.1073135769. పటమట సబ్ రిజిస్ట్రీ కింద డాక్యుమెంట్ నెం.2743/2011 & MD/MODT:12176/2023 కింద ఉంది. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు: కె. నాంచరయ్య యొక్క ప్లాట్ నెం.57 (36 అడుగులు), దక్షిణం: రామదాస్ యొక్క ప్లాట్ నెం.55 (37.5 అడుగులు), పశ్చిమం: కాలనీ రోడ్ (36 అడుగులు), ఉత్తరం: కాలనీ రోడ్ (37.5 అడుగులు). **స్వాధీనం చేసుకున్న తేదీ: 30-09-2025.**
9	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **కోలా దుర్గా రాణి,** W/o **చలపతి రావు (లేటు), సహ-రుణగ్రహీత : కోల శివ రామ తేజ,** S/o **చలపతి రావు (లేటు). డిమాండ్ నోటీసు తేదీ:** 02-05-2025. **బకాయి మొత్తం రూ.6,51,494/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **పటమట బ్రాంచ్** నందలి **లోన్ నెం. 0002-30141-000393** లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: కోలా దుర్గా రాణి,** డోర్ నెం.15-397, ఆంధ్రా బ్యాంక్ ఎదురుగా, రెడ్ల బజార్, పోరంకి, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా - 521137. సర్వే నెం. 414/2లో 97.23 చదరపు గజాల ఆస్తి RCC బిల్డింగ్‌ను కలిగి ఉంది. అసెస్‌మెంట్ నం.2504. కంకిపాడు సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం.4616/2008 & MD/MODT:1631/2021. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- వెలగ లక్ష్మి & ఇతరులు (24.8 లింకులు), దక్షిణం:- భీమిరెడ్డి వెంకట సుబ్బమ్మ (81 లింకులు), పశ్చిమం:- ఉమ్మడి మార్గం (24.8 లింకులు), ఉత్తరం:- కోల వెంకట రమణారావు (81 లింకులు). **స్వాధీనం చేసుకున్న తేదీ: 30-09-2025.**
10	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **కొల్లి ఫిరోజ్‌బాబు,** S/o **గురునాథం. డిమాండ్ నోటీసు తేదీ:** 02-05-2025. **బకాయి మొత్తం రూ.10,24,988/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **గుంటూరు బ్రాంచ్** నందలి **లోన్ నెం. 0012-30141-00-0543** లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్:** డోర్ నెం. 15-3-79, 3వ లైన్, వెంకటరావు నగర్, గుంటూరు-522001. సర్వే నెం.457లోని 88 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తిలో RCC భవనం ఉంది. అసెస్‌మెంట్ నెం. 10210-66050. గుంటూరు సబ్ రిజిస్ట్రీ డాక్ నెం.3940/2020 మరియు MODT/MD నెం.9784/2021. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు: పెసల చంద్రశేఖర్ (40 అడుగులు) ప్లాట్ నెం.240లో భాగం, దక్షిణం: మలిశెట్టి హనుమయ్య (20 అడుగులు) ప్లాట్ నెం.256, పశ్చిమం: మల్లికా బేగం (40 అడుగులు) ప్లాట్ నెం.239, ఉత్తరం: 20 అడుగుల వెడల్పు గల మున్సిపల్ రోడ్ (19-7 అడుగులు). **స్వాధీనం చేసుకున్న తేదీ: 01-10-2025.**
11	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **కోనేరు రాజ్యలక్ష్మి,** W/o **కోనేరు రామారావు (లేటు), కోనేరు రామారావు,** W/o **కోనేరు రాజారావు (లేటు). డిమాండ్ నోటీసు తేదీ:** 02-05-2025. **బకాయి మొత్తం రూ.6,92,008/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **మెయిన్ బ్రాంచ్** నందలి **లోన్ నెం. 2-2213-005756** లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: కోనేరు రాజ్య లక్ష్మి,** డోర్ నెం.1-136 (పాత డోర్ నెం.1-125), పంచాయతీ కార్యాలయం దగ్గర, వేణు గోపాల స్వామి ఆలయం పక్కన, గోసాల, పెమ్మమలూరు మం॥, కృష్ణాజిల్లా - 521151. గోసాల గ్రామంలోని సర్వే నెం. 48/3లో 105 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తిలో ఆర్‌సిసి భవనం ఉంది. అసెస్‌మెంట్ నెం.136. డాక్యుమెంట్ నెం. 2880/2009 & MD/MODT:4857/2019తో కంకిపాడు సబ్ రిజిస్ట్రీ కింద. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: వ్యవసాయ భూమి, పశ్చిమం: ఖాళీ భూమి, ఉత్తరం: వేణు గోపాల స్వామి ఆలయం. **స్వాధీనం చేసుకున్న తేదీ: 30-09-2025.**
12	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **నల్లమోతు జయ లక్ష్మి,** W/o నల్లమోతు కృపాలు యేసుదాసు, **2. సహ-రుణగ్రహీత: నల్లమోతు ప్రేమ్ ప్రసాద్,** S/o నల్లమోతు కృపాలు యేసుదాసు, **3. సహ-రుణగ్రహీత: నల్లమోతు దేవ ప్రసాద్,** S/o నల్లమోతు కృపాలు యేసుదాసు, **4. సహ-రుణగ్రహీత: నల్లమోతు సుప్రీత,** D/o నల్లమోతు కృపాలు యేసుదాసు & W/o రాజేంద్ర కుమార్. **డిమాండ్ నోటీసు తేదీ:** 02-04-2025. **బకాయి మొత్తం రూ.14,10,173/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **మెయిన్ బ్రాంచ్** నందలి **లోన్ నెం. 0005-30140-00-1444**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: నల్లమోతు కృపాలు ప్రసాద్ (లేటు),** డోర్ నెం.2-29-29 (పాత డోర్ నం.29-29), జాకీర్ హుస్సేన్ కాలేజ్ రోడ్, గాంధీ విగ్రహం దగ్గర, ప్రసాద్ నగర్, ఇబ్రహీంపట్నం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521456. ఆస్తి అడ్మీజర్ 242 చదరపు గజాలలో (RG/I 1) 80 సర్వే సంఖ్యలు భవనం. అసెస్‌మెంట్ నం.11870-11741. ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం.3624/2018 మరియు MD నం.3563/2023. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- క్రీస్తు సంఘము చర్చి, దక్షిణం:- నల్లమోతు ప్రసాద్, పశ్చిమం:- పంచాయతీ రోడ్డు, ఉత్తరం:- పంచాయతీ రోడ్డు. **స్వాధీనం చేసుకున్న తేదీ: 30-09-2025.**
13	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **పందిరి శ్రీ రజని,** W/o **శ్రీనివాసరావు. డిమాండ్ నోటీసు తేదీ:** 02-05-2025. **బకాయి మొత్తం రూ.3,30,010/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **భవానీపురం బ్రాంచ్** నందలి **లోన్ నెం. 05-2213-000721**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: పందిరి శ్రీ రజిని,** డోర్ నెం. 3-1-291/12, ప్లాట్ నెం. 1 నుండి 4 అంగుళాలు, కబేలా సెంటర్, బ్రహ్మయ్య కాలనీ, పెట్రోల్ బంక్ 3వ లైన్, రామరాజ్య నగర్, విద్యాధరపురం, విజయవాడ-520012. విద్యాధరపురంలోని సర్వే నెం. 4/1B భాగంలో 88.77 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తిలో RCC భవనం ఉంది. అసెస్‌మెంట్ నెం. 13848. విజయవాడ సబ్ రిజిస్ట్రీ కింద డాక్యుమెంట్ నెం. 7730/2011 & MD: 9980/2016. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- ప్రైవేట్ స్థలం, దక్షిణం:- MPL రోడ్డు, పడమర:- ప్లాట్ నెం. 5, ఉత్తరం:- ప్రైవేట్ స్థలం. **స్వాధీనం చేసుకున్న తేదీ: 03-10-2025.**
14	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **పాటకమూరి సూర్యతేజ,** S/o **నాగేశ్వరరావు(లేటు), 2.సహ-రుణగ్రహీత: పాటకమూరి విజయలక్ష్మి,** W/o **నాగేశ్వరరావు(లేటు) డిమాండ్ నోటీసు తేదీ:** 02-05-2025. **బకాయి మొత్తం రూ.9,08,447/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **పటమట బ్రాంచ్** నందలి **లోన్ నెం. 0002-3014-00-4134**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: పాటకమూరి సూర్య తేజ,** డోర్ నెం.5-60 మరియు 5-61, ఇండియన్ బ్యాంక్ రోడ్, శివాలయం బ్యాక్ సైడ్ రోడ్, వణుకూరు, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా - 521139. ఆస్తి 140 + 60 వ 200 చదరపు వైశాల్యంలో 140 + 60 వ 200 చదరపు వైడ్‌లు R 13ఆర్ఎస్ భవనాలు ఉన్నాయి. అసెస్‌మెంట్ నెం.665 & 666. డాక్ నెం.6423/2023 మరియు MODT నెం.9001/2023తో కంకిపాడు సబ్ రిజిస్ట్రీ. అంశం నం.1: 140 చదరపు గజాల **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- బందారు దుర్గమ్మ (45 లింకులు), దక్షిణం:- పంచాయతీ రోడ్డు మరియు జాయింట్ బజార్ (67 లింకులు), పశ్చిమం:- 60 చదరపు గజాలలో అంశం నం. 2 (45 లింకులు), ఉత్తరం:- వల్లభనేని శ్రీ రామ దాసు (62 లింకులు), అంశం నం.2: 60 చదరపు గజాలలో అంశం నం. 1, తూర్పు:- 140 చదరపు గజాలలో అంశం నం. 1 (45 లింకులు), దక్షిణం:- పంచాయతీ రోడ్డు (31 లింకులు) పశ్చిమం:- పంచాయతీ రోడ్డు (34 లింకులు), ఉత్తరం:- పావులూరి ప్రవల్లిక (32 లింకులు). **స్వాధీనం చేసుకున్న తేదీ: 30-09-2025.**
15	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **రాయవరపు ప్రమీల,** W/o **బాబూరావు, 2. సహ రుణగ్రహీత : రాయవరపు స్వరూప ప్రమీల,** D/o **బాబురావు, 3. సహ రుణగ్రహీత : రాయవరపు లావణ్య,** D/o **బాబురావు. డిమాండ్ నోటీసు తేదీ:** 19-05-2025. **బకాయి మొత్తం రూ.11,18,482/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **భవానీపురం బ్రాంచ్** నందలి **లోన్ నెం. 05-2213-001049**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: రాయవరపు బాబూరావు (లేట్).** డోర్ నెం. 4-89, గంగనమ్మ ఆలయం దగ్గర, వన్ సెంటర్, గొల్లపూడి, విజయవాడ -521225. సర్వే నెం.554/2లోని 96.97 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి (G+2) RCC భవనం కలిగి ఉంది. అసెస్‌మెంట్ నెం.1213. ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ కింద డాక్యుమెంట్ నెం.6478/2005 & MODT:4366/2020 కింద ఉంది. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- పలవంచ బసవయ్య (37 అడుగులు), దక్షిణం:- 6 అడుగుల మార్గం (23-9 అడుగులు), పడమర:- 6 అడుగుల మార్గం (36-6 అడుగులు), ఉత్తరం:- యెర్రంశెట్టి పురుషోత్తం రావు (23-9 అడుగులు). **స్వాధీనం చేసుకున్న తేదీ: 03-10-2025.**
16	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **సన్నాల శ్రీనివాసరావు,** S/o **వీర స్వామి, 2. సహ రుణగ్రహీత: సన్నాల అనిత,** W/o **శ్రీనివాసరావు. డిమాండ్ నోటీసు తేదీ:** 02-05-2025. **బకాయి మొత్తం రూ.11,86,984/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **పటమట బ్రాంచ్** నందలి **లోన్ నెం. 02-2213-00-5620**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: సన్నాల శ్రీనివాసరావు,** S/o వీర స్వామి. డోర్ నెం. 2-87, శివాలయం వీధి, బొడ్డపాడు రోడ్, ప్రొద్దుటూరు, కంకిపాడు మండలం -521151. RS నెం.229/18 & 229/19లో 960 చదరపు Yds విస్తీర్ణంలో ఉన్న ఆస్తి మరియు RCC భవనం ఉంటుంది. అసెస్‌మెంట్ నం.260. కంకిపాడు సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం.3243/2008 మరియు MODT నెం.196/2019. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- బొమ్మారెడ్డి రంగారెడ్డి, దక్షిణం:- బొమ్మారెడ్డి రంగారెడ్డి, పశ్చిమం:- బొడ్డపాడు రోడ్డు, ఉత్తరం:- బొమ్మారెడ్డి రంగారెడ్డి. **స్వాధీనం చేసుకున్న తేదీ: 30-09-2025.**
17	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **షేక్ ఇస్మాయిల్,** S/o **ఇబ్రహీం, 2. సహ రుణగ్రహీత: షియాక్ సల్మాన్,** S/o **ఇస్మాయిల్. డిమాండ్ నోటీసు తేదీ:** 02-05-2025. **బకాయి మొత్తం రూ.14,03,157/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **మొయిన్ బ్రాంచ్** నందలి **లోన్ నెం. 0002-30141-000591**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: షేక్ ఇస్మాయిల్,** S/o ఇబ్రహీం. డోర్ నెం.11-424/1, GF-1, SIS టవర్స్, పాముల వెంకయ్య వీధి, కృష్ణ నగర్, కానూరు, విజయవాడ రూరల్-520007. సర్వే నెం.219/4లో 237.22 చదరపు గజాలలో 23.75 చదరపు గజాల UDSతో 780 SFT ప్లింత్ ఏరియా, కామన్ ఏరియా 50 SFT మరియు కార్ పార్కింగ్ ఏరియా 100 SFTతో గ్రూప్ హౌస్‌లోని ఫ్లాట్. అసెస్‌మెంట్ నెం.14062. డాక్ నెం. 6792/2020 & MD/MODT:4592/2021తో పటమట సబ్ రిజిస్ట్రీ కింద. **గ్రూప్ హౌస్ సరిహద్దులు:** తూర్పు: మీరా మొహిద్దీన్ మరియు Md. రఫీ, దక్షిణం: Md షరీఫుద్దీన్, పశ్చిమం: రోడ్, ఉత్తరం: Sk సకీనా మరియు ఇతరులు. **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు: కామన్ కారిడార్, మెట్ల కేసు మరియు లిఫ్ట్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పశ్చిమం: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై. **స్వాధీనం చేసుకున్న తేదీ: 30-09-2025.**
18	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **సయ్యద్ అబ్బాస్,** S/o **సయ్యద్ బదేమియా సాహెబ్. డిమాండ్ నోటీసు తేదీ:** 02-05-2025. **బకాయి మొత్తం రూ.6,22,718/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **భవానీపురం బ్రాంచ్** నందలి **లోన్ నెం. 05-2213-000628**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: సయ్యద్ అబ్బాస్,** S/o సయ్యద్ బదేమియా సాహెబ్. డోర్ నెం. 8-115, మసీదు వెనుక వైపు, 2వ లైన్, అబ్బాస్ ఫౌండ్రీ, గొల్లపూడి, విజయవాడ గ్రామీణ. సర్వే నెం.550/1Aలోని 226 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తిలో RCC భవనం ఉంది. అసెస్‌మెంట్ నెం.664. ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ కింద డాక్యుమెంట్ నెం.3012/1971 కింద. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- Sk సలీమ్, దక్షిణం:- రోడ్డు, పడమర:- Sk మస్తాన్, ఉత్తరం:- సయ్యద్ మౌలాలి. **స్వాధీనం చేసుకున్న తేదీ: 03-10-2025.**
19	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **తాజ్నోత్ శ్రీనివాస్ నాయక్,** S/o గోపాల్ నాయక్. **డిమాండ్ నోటీసు తేదీ:** 01-04-2025. **బకాయి మొత్తం రూ.14,01,109/-** ది.31.03.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **వన్‌టౌన్ బ్రాంచ్** నందలి **లోన్ నెం. 10-2213-00-0178**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: తాజ్నోత్ శ్రీనివాస్ నాయక్,** S/o గోపాల్ నాయక్. డోర్ నెం.5-6-59/31/8A, భీమన్న వారి వీధి, సౌమ్య థియేటర్ వెనుక వైపు, రాజీవ్ శర్మ నగర్, లంబాడిపేట, విజయవాడ- 520001. విద్యాధరపురం గ్రామంలోని RS నెం.144/3Bలో 60 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి మరియు RCC భవనం ఉంది. అసెస్‌మెంట్ నెం.1073016513 (పాత అసిస్టెంట్ నెం.36022). విజయవాడ సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం.4000/2012తో, **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- రోడ్డు (13-6 అడుగులు), దక్షిణం:- హజరత్తయ్య (40 అడుగులు), పడమర:- రాజగిరి బాల రామమూర్తి (13-6 అడుగులు), ఉత్తరం:- బనావత్ సోమ్లా (40 అడుగులు). **స్వాధీనం చేసుకున్న తేదీ: 03-10-2025.**
20	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **టేకి విజయ లక్ష్మి,** D/o టేకి వెంకటేశ్వరరావు, **2. సహ రుణగ్రహీత: టేకి మోహనరావు,** S/o వెంకటేశ్వరరావు. **డిమాండ్ నోటీసు తేదీ:** 02-05-2025. **బకాయి మొత్తం రూ.14,99,863/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **పటమట బ్రాంచ్** నందలి **లోన్ నెం. 02-2213-00-5871**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: టేకి విజయ లక్ష్మి,** డోర్ నెం.1-41 (పాత డోర్ నం.1-28/2), ప్లాట్ నెం.31, గుండాబత్తుల వారి వీధి, హోండా షో రూమ్ ఎదురుగా రోడ్డు, కంకిపాడు - 521151. ఆర్ఎస్ నెం. 2/2లో 144 చదరపు గజాల ఆస్తి మరియు ఆర్‌సిసి నం. 2/2లో గల ఆస్తి. అసెస్‌మెంట్ నం.41. కంకిపాడు సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం. 814/2000 మరియు MODT నెం.287/2020. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు: సరికోనాడ వెంకటేశ్వరరావు ప్లాట్ నెం.25 (36 అడుగులు), దక్షిణం: పక్కాల నాంచారయ్య (36 అడుగులు), పశ్చిమం: పంచాయతీ బజార్ (36 అడుగులు), ఉత్తరం: పంచాయతీ బజార్ (36 అడుగులు). **స్వాధీనం చేసుకున్న తేదీ: 30-09-2025.**
21	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **యర్రంశెట్టి ఉదయ్ భాను,** S/o వెంకటేశ్వరరావు, **2. సహ రుణగ్రహీత : యర్రంశెట్టి వెంకటేశ్వరరావు,** S/o వీర రాఘవయ్య, **భార్య: యర్రంశెట్టి సామ్రాజ్యం, కుమారుడు: యర్రంశెట్టి ఉదయ్ భాను. డిమాండ్ నోటీసు తేదీ:** 02-05-2025. **బకాయి మొత్తం రూ.23,63,854/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **పటమట బ్రాంచ్** నందలి **లోన్ నెం. 02-2213-005688**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: యర్రంశెట్టి ఉదయ్ భాను,** డోర్ నెం.70-11-52/A2, చర్చి దగ్గర, VSM పబ్లిక్ స్కూల్ ఎదురుగా రోడ్డు, పటమట, విజయవాడ-10. సర్వే నెం.190/6లోని 134.33 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తిలో ACC షెడ్ ఉంది. అసెస్‌మెంట్ నెం.1073192574. పటమట సబ్ రిజిస్ట్రీ కింద డాక్యుమెంట్ నెం.4223/2013 & MD/MODT:3799/2019తో. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు: రోడ్డు (13 అడుగులు), దక్షిణం: ఎం. పాండు రంగారావు (93 అడుగులు), పశ్చిమం: బత్తిన సత్యనారాయణ (13 అడుగులు), ఉత్తరం: కోనేరు సుబ్రమణ్యం (93 అడుగులు). **స్వాధీనం చేసుకున్న తేదీ: 30-09-2025.**
22	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **గొర్రెముచ్చు పెద్ద రామ స్వామి,** S/o నాగయ్య **2. సహ రుణగ్రహీత: గొర్రెముచ్చు వెంకట నరసింహారావు,** S/o **గొర్రెముచ్చు పెద్ద రామ స్వామి. డిమాండ్ నోటీసు తేదీ:** 02-05-2025. **బకాయి మొత్తం రూ.2,70,121/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **అజిత్‌సింగ్‌నగర్ బ్రాంచ్** నందలి **లోన్ నెం. 042213000656**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్:** గొర్రెముచ్చు లక్ష్మి నరసమ్మ (లేట్), పెద్ద రామస్వామి ఇంటి యజమాని. డోర్ నెం: 77-54/1-15, ప్లాట్ నెం - 1457, రామాలయం ఆలయం దగ్గర, ప్రకాష్ నగర్, పాయకాపురం, విజయవాడ. అసెస్‌మెంట్ నెం.1073072251 (పాత అసిస్టెంట్ నెం.157867), బ్లాక్ నెం:54. విజయవాడ సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం.3239/2006 & MD/MODT:5387/2012. ఆస్తి అడ్మిషన్ 72 చదరపు గజాలు సర్వే నెం. 8p,46,47p,48,57, 58,59,60p,63p, 80p,86,85; RCC భవనం కలిగి ఉంది. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- ప్లాట్ నెం:1458, దక్షిణం:- రోడ్డు, పడమర:- ప్లాట్ నెం:1456, ఉత్తరం:- ప్లాట్ నెం:1450. **స్వాధీనం చేసుకున్న తేదీ: 04-10-2025.**
23	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: **జనమల అరుణ,** D/o **గురవయ్య (లేట్), డిమాండ్ నోటీసు తేదీ:** 02-05-2025. **బకాయి మొత్తం రూ.12,00,206/-** ది.30.04.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **అజిత్‌సింగ్‌నగర్ బ్రాంచ్** నందలి **లోన్ నెం. 042213000710** లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్:** జనమల అరుణ, D/o గురవయ్య (లేట్). డోర్ నెం: 77-54/1-15A, ప్లాట్ నెం.1458, బ్లాక్ నెం:54. పాత పోస్ట్ ఆఫీస్ రోడ్, రామాలయం ఆలయం దగ్గర, ప్రకాష్ నగర్, పాయకపురం, విజయవాడ -520015. అసెస్‌మెంట్ నెం.10730-72250 (పాత అసిస్టెంట్ నెం.157866), విజయవాడ సబ్ రిజిస్ట్రీ డాక్ నెం.3240/2006 కింద. ఆస్తి అడ్మిషన్ 72 చదరపు గజాలు సర్వే నెం. 8p,46,47p,48,57,58,59,60p,63p,80p,86; RCC భవనం కలిగి ఉంది. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- ప్లాట్ నెం-1459, దక్షిణం:- రోడ్డు, పడమర:- ప్లాట్ నెం-1457, ఉత్తరం:- ప్లాట్ నెం-1449. **స్వాధీనం చేసుకున్న తేదీ: 04-10-2025.**

ది.04-10-2025, స్థలం : విజయవాడ
సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

క్వారీ పేలుళ్లలో ఒకరు మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- పాచిపెంట (పార్వతీపురం మన్యం జిల్లా)

క్వారీ పేలుళ్లలో బండ రాళ్లు తగిలి ఒకరు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ఎస్ఐ వెంకట సురేష్ తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం సాయంత్రం గ్రీన్ ఫీల్డ్ హైవే కెఎం స్టోన్ బంగారు గుడ్డ వద్ద రోడ్డు పనుల్లో భాగంగా కంపెనీ బండ రాళ్లను తొలగించే క్రమంలో పేలుడు పదార్థాలు వినియోగించారు. రాళ్లను పేల్చుతున్నప్పుడు ఆ మార్గంలో నడుచుకొని వెళ్తున్న ఇద్దరు వ్యక్తులకు అవి తగిలాయి. దీంతో, కేశవ్ కుమార్ అక్కడికక్కడే మరణించారు. సూరజ్ కుమార్‌కు బలమైన గాయాలవ్వడంతో విజయనగరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు వీరిద్దరూ బీహార్‌కు చెందిన వారు. కాంట్రాక్టర్ వద్ద కూలి పని చేస్తున్నారు. బండరాళ్లను పేల్చేటప్పుడు భద్రతా చర్యలు తీసుకోనందునే ఈ ఘటన చోటుచేసుకుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విఆర్ఒ ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెన్షన్ డబ్బుతో పరార్

ప్రజాశక్తి - గూడూరు టౌన్

గూడూరు మండల పరిధిలోని కొమ్మనేటూరు గ్రామ పరిధిలో పెన్షన్ పంపిణీ జాప్యం జరిగిందని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ కౌసల్య తెలిపారు. గ్రామ సచివాలయ పరిధిలో 64 మందికి పింఛన్లు అందించాల్సిన రూ.2.85 లక్షలను వార్డు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ రాకేష్ తీసుకుని పరారయ్యాడు. గ్రామ పంచాయతీ సెక్రటరీ ఫిర్యాదు మేరకు రాకేష్‌కు మెమో జారీ చేశామన్నారు.

విద్యార్థినుల మరణాలపై సమగ్ర దర్యాప్తు

- ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్

ప్రజాశక్తి- సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా)

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలోని ఎపి గిరిజన బాలికల గురుకుల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు మృతి చెందడంపైనా, 85 మంది విద్యార్థినులకు పచ్చకామెర్లు రావడంపైనా సమగ్ర దర్యాప్తు చేయాలని ఎపి ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని, 4వ తరగతి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాయంలో గిరిజన సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సీదరపు అప్పారావు విలేకర్లతో మాట్లాడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గిరిజన సంక్షేమ హాస్టల్లో ఎఎన్ఎం నియమకాలు చేపడతామంటూ మంత్రి సంధ్యారాణి తొలి సంతకం చేశారని, ఆ హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు మరణాలు పెరుగుతున్నాయని. ఇటీవల కాలంలో కురుపాం గురుకుల

పాఠశాలలో ఇద్దరు విద్యార్థినులు అకాల మరణం చెందారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశ్రమ పాఠశాలలో వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యార్థినుల అనారోగ్య సమస్యపై సమగ్ర దర్యాప్తు చేసి అనారోగ్యానికి కారణాలను వెతికితీసి పరిష్కారం చూపాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనకు సిద్ధమవుతామని తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి గెమ్మెల జానకిరావు, నాయకులు చింత జోగయ్య, సీదరపుసుందరరావు, మెల్లిక అయోధ్య పాల్గొన్నారు.

యూరియా కోసం తప్పని నిరీక్షణ

పంపిణీ కేంద్రం వద్ద రైతుల పడిగాపులు

ప్రజాశక్తి-రొద్దం

రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు. రొద్దం సొసైటీ వద్ద యూరియా కోసం శనివారం రైతులు పెద్ద సంఖ్యలో క్యూలైన్లో నిల్చున్నారు. రొద్దం సొసైటీకి 260 పాకెట్ల యూరియా వాటిని శనివారం పంపిణీ చేపట్టారు. యూరియా ఇస్తున్నారన్న విషయం తెలుసుకున్న రైతులు పెద్ద సంఖ్యలో సొసైటీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. క్యూలైన్లో నిల్చున్న వారికి ఒక్కొక్కరికి 2 ప్యాకెట్ల యూరియాను అందించారు. కలిపి సొసైటీ పరిధిలోనూ ఎల్‌జిబి.నగర్ వద్ద యూరియా పంపిణీ చేశారు. రైతులకు సరిపడా యూరియా రాకపోవడంతో గంటల తరబడి క్యూలైన్లో వేచి ఉండాల్సి పరిస్థితి నెలకొంది. పంట సాగు సమయంలో యూరియా లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి పంటకు సరపడా యూరియా అందజేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎన్‌టిఆర్ జిల్లాకు 8 రాష్ట్రస్థాయి స్వచ్ఛాంధ్ర పురస్కారాలు

ప్రజాశక్తి - విజయవాడ : పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్‌టిఆర్ జిల్లాకు 'స్వచ్ఛాంధ్ర పురస్కారాలు - 2025'లో ఎనిమిది రాష్ట్రస్థాయి అవార్డులు లభించాయని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. సమష్టి కృషి ఫలితంగానే అవార్డులు సాధించగలిగామని చెప్పారు. ఈ నెల 6న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి అవార్డులను స్వీకరించనున్నామని పేర్కొన్నారు. సరైన స్వచ్ఛతా ప్రణాళికలు అమలు చేయడమే 69 రాష్ట్ర స్థాయి పురస్కారాల్లో ఎనిమిది పురస్కారాలు ఎన్‌టిఆర్ జిల్లాకు రావడానికి కారణమని తెలిపారు. ప్రత్యేక కేటగిరీ అవార్డులు (స్వచ్ఛ్ సర్వేక్షణ్)లో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ విజేతగా నిలిచిందని చెప్పారు. స్వచ్ఛ కాలనీల విభాగంలో విజయవాడలోని కెపి నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, స్వచ్ఛ ఆస్పత్రుల విభాగంలో విజయవాడ హెచ్‌బి కాలనీ యుపిహెచ్‌సి, అనిగండ్లపాడు జిఎడి - ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఎంపికయ్యాయని తెలిపారు. స్వచ్ఛ అంగన్‌వాడీల విభాగంలో విజయవాడ కేదారేశ్వరపేట - 3 అంగన్‌వాడీ కేంద్రం, స్వచ్ఛ బస్‌స్టేషన్ల విభాగంలో విజయవాడ బస్‌స్టేషన్, స్వచ్ఛ పాఠశాలల కేటగిరీలో విజయవాడ కృష్ణలంకలోని విఎంఆర్‌ఆర్ (జి) మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, స్వచ్ఛతా ఎన్‌జిఒలు కేటగిరీలో రైజ్ సంస్థ ఎంపికైనట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. స్వచ్ఛాంధ్ర పురస్కారాల్లో ఎన్‌టిఆర్ జిల్లాకు వివిధ కేటగిరీల్లో 50 జిల్లాస్థాయి పురస్కారాలు లభించినట్లు తెలిపారు.

వాడీవేడిగా పుట్టపర్తి కౌన్సిల్ మీట్

- ప్రొటోకాల్ పాటించకపోవడంపై అధికారులపై సభ్యుల ఆగ్రహం

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

'బిల్లులు పాస్ కావాలంటే కౌన్సిలర్లు అవసరం కానీ ప్రొటోకాల్ పాటించరా'?.. అధికారులు మాకు మర్యాద ఇవ్వరా?.. అంటూ కౌన్సిల్ సమావేశంలో ఛైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ ఛైర్మన్ మాతంగి తిప్పన్న అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఛైర్మన్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రారంభంలోనే ఛైర్మన్, వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ మేము వైసిపి కాబట్టి ప్రొటోకాల్ పాటించడడం లేదని, ఏ విషయంపైనా సమాచారం ఇవ్వడం లేదని అధికారులపై మండిపడ్డారు. దీంతో సమావేశం కాసేపు రసాభాసగా మారింది. టిడిపి ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి మాట్లాడుతూ మర్యాద ఇవ్వనప్పుడు గద్దె దిగడం శ్రేయస్కరం అని సలహా ఇచ్చారు. స్పందించిన వారు మేము నిన్ను అడగలేదని, అధికారులను అడుగుతున్నామని, మెజార్టీ ఉన్న మేమెందుకు గద్దె దిగుతామని ప్రశ్నించారు. కౌన్సిలర్ సూర్యగౌడ్ మాట్లాడుతూ 2020లో మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో ఉండేదని ఇప్పుడు అట్టడుగులో ఉండడం సిగ్గుచేటు అన్నారు. కమిషనర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ గతంలో ఏమి జరిగిందో తనకు తెలియదని ఇప్పటినుంచి ప్రొటోకాల్ పాటిస్తామని తెలిపారు. అందరి సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 20 వార్డులు ఉన్న మున్సిపాలిటీని 27 వార్డులుగా విభజించామని, అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చు అన్నారు. ఆదివారం కూడా అభ్యంతరాలు, సలహాలు స్వీకరిస్తామని తెలిపారు. కౌన్సిలర్ చెరువు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, వీధి దీపాలు, తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. సమావేశంలో ఆర్ఐ నర్సింహులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కేన్సర్ బాధితుల గోడు పట్టదా?

- నిర్థారణ పరీక్షలకు రూ.30 వేలకుపైగా ఖర్చు
- ఎన్‌టిఆర్ వైద్యసేవలో వర్తించకపోవడంతో జేబులు గుల్ల
- ఆరోగ్యశ్రీ రోగులకు ఇచ్చే 'ఆసరా'ను నిలిపివేసిన కూటమి సర్కార్
- జిల్లా ప్రభుత్వాసుపత్రుల్లో ప్రత్యేక కేన్సర్ చికిత్సా విభాగంపై నిర్లక్ష్యం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

'నిడమర్రు మండలంలోని ఓ గ్రామంలో మహేష్ అనే 17 ఏళ్ల యువకుడికి బోన్ కేన్సర్ వచ్చింది. రోజు కూలికెళ్తే తప్ప రోజు గడవని కుటుంబం వారిది. కేన్సర్ చికిత్స కోసం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలోని అనేక ఆసుపత్రులకు ఆ కుటుంబం చికిత్స కోసం తిరుగుతోంది. ఎన్‌టిఆర్ వైద్యసేవలో కీమోలు మాత్రమే ఉచితంగా చేస్తున్నారు. రోగ నిర్థారణ పరీక్షల నుంచి మిగిలిన ఖర్చులన్నీ బాధితులే భరించాల్సి వస్తోంది. ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయమూ అందడం లేదు. రెండేళ్లుగా ఆ కుటుంబం ఆర్థికంగా నలిగిపోతుంది. కేన్సర్ రోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది ఒక నిదర్శనం'.

'ఏలూరుకు చెందిన కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగికి కేన్సర్ బయటపడింది. రెండేళ్లుగా చికిత్స పొందుతున్నా ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్థిక సాయం లేకుండాపోయింది. గత ప్రభుత్వంలో ఆసరా కింద అందిన సొమ్ము సైతం ఇవ్వడం లేదు. కాంట్రాక్ట్ ఉద్యోగి కావడంతో మెడికల్ లీవ్‌లు పెట్టుకునే పరిస్థితి లేకుండాపోయింది. సెలవు పెడితే జీతంలో కోత పడుతోంది. దీంతో కేన్సర్ చికిత్స తీసుకుంటూనే కష్టాలను ఓర్చుతూ ఉద్యోగం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కేన్సర్ రోగుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్యమే దీనికి కారణమని చెప్పొచ్చు'.

కేన్సర్ రోగుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణంగా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో కేన్సర్ బారిన పడ్డ రోగులు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. ఇటీవల కాలంలో కేన్సర్ బారిన పడుతున్న రోగుల సంఖ్య పెరుగుతోంది. మారిన జీవన పరిస్థితులు దీనికి ప్రధాన కారణంగా వైద్యులు చెబుతున్నారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలో దాదాపు 40 లక్షల జనాభా ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2024 నవంబర్ 14న ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షలు ప్రారంభించింది. మొదటిదశలో స్క్రీనింగ్ పరీక్షల్లో పశ్చిమగోదావరి జిల్లాలో ఎనిమిది వేల మందికిపైగా కేన్సర్ అనుమానితులను గుర్తించారు. ఏలూరు జిల్లాలోనే అదే సంఖ్యలో కేన్సర్ అను మానితులు ఉన్నారు. కేన్సర్ బయటపడిన తర్వాత రోగులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారుతున్నాయి. కేన్సర్ బాధితులకు ప్రభుత్వం నుంచి పెద్దగా సాయం అందకపోవడంతో ఆయా కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. కేన్సర్ నిర్థారణ కోసం చేసే పెట్‌స్కాన్, ఎంఆర్ఐ, బయాప్సీ పరీక్షలకే రూ.30 వేలకుపైగా ఖర్చవుతోంది. ఈ పరీక్షలేవీ ఎన్‌టిఆర్ వైద్యసేవలో లేకుండాపోయాయి. కేన్సర్ నిర్థారణ తర్వాత చేసే కీమోలు, రేడియేషన్ తప్ప మిగిలిన అన్నింటికీ రోగులు, సొంత డబ్బు వెచ్చించాల్సి వస్తోంది. వైసిపి ప్రభుత్వం అప్పట్లో ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన రోగులకు 'ఆసరా' పథకం కింద రోజుకు రూ.225 చొప్పున అత్యధికంగా నెలకు రూ.ఐదు వేలు వరకూ అందించేది. దీంతో రోగులకు చికిత్స తర్వాత మందులకు, పౌష్టికాహారం తినేందుకు ఆర్థికంగా ఉపయోగపడేది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆసరా పథకాన్ని నిలిపివేసింది. కేన్సర్ రోగులకు ఇది తీవ్ర ఇబ్బందిగా పరిణమించింది. కేన్సర్ రోగులు పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వం అందుకు తగినట్లుగా ఎటువంటి సాయమూ అందించడం లేదు.

కేన్సర్ రోగులకు పింఛన్ ఇవ్వకపోవడం దారుణం

డయాలసిస్ చేయించు కుంటున్న కిడ్నీ రోగులకు ప్రభుత్వం పింఛన్ అందిస్తోంది. కీమోలు, రేడియేషన్ తీసుకుంటున్న కేన్సర్ రోగులకు మాత్రం ప్రభుత్వం పింఛన్ ఇవ్వడం లేదు. కిడ్నీ రోగుల పరిస్థితి కంటే కేన్సర్ చికిత్స అత్యంత బాధాకరంగా ఉంటుంది. కేన్సర్ రోగులు శారీరకంగా తీవ్రంగా దెబ్బతింటారు. ఎటువంటి పనులూ చేసే పరిస్థితి ఉండదు. అటువంటి కేన్సర్ రోగులకు పింఛన్ ఇవ్వాలని బాధితులు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

కేన్సర్ రోగులకు పింఛన్ అందిస్తే ఆర్థికంగా వారికి చేయూతగా ఉంటుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో కేన్సర్ ఆసుపత్రులు పెద్దగా లేవు. ప్రతి జిల్లా ఆసుపత్రిలోనూ కేన్సర్ విభాగం ఏర్పాటు చేసి వైద్యులను నియమించి చికిత్స అందించాల్సి ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెట్‌స్కాన్ వంటివి ఉచితంగా చేసే చర్యలను ప్రభుత్వం తీసుకోవాల్సి ఉంది. మహిళలకు కేన్సర్ రాకుండా ముందస్తుగా ఇచ్చే హెచ్‌పివి వ్యాక్సిన్‌ను కూడా ప్రభుత్వం ఉచితంగా ఇవ్వడం లేదు. దీంతో ప్రయివేటు ఆసుపత్రుల్లో సొమ్ములు వెచ్చించాల్సి వస్తోంది. దీంతో చాలామంది హెచ్‌విపి వ్యాక్సిన్ వేసుకోవడం లేదు. కేన్సర్ వ్యాక్సిన్‌ను ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా ఇవ్వాల్సి ఉన్నా పాలకులు పట్టించుకోకపోవడం అత్యంత దారుణంగా చెప్పొచ్చు. కేన్సర్ రోగులను ప్రభుత్వం పట్టించుకోవాలని బాధితులు కోరుతున్నారు.

కొబ్బరికి ముప్పు తప్పేనా?

- ఉప్పు నీటితో చనిపోతున్న వేలాది చెట్లు
- అమలు కాని మంత్రి, ఎంఎల్ఎ హామీ

ప్రజాశక్తి - రాజోలు (డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ)

కోనసీమ వాసుల జీవనాధారంలో కీలకంగా ఉండే కొబ్బరి చెట్లు ఇప్పుడు కనుమరుగవుతున్నాయి. వాతావరణ పరిస్థితులు, పర్యావరణంలో మార్పులు, చేపలు, రొయ్యల చెరువులు వల్ల వేలాది ఎకరాల్లో కొబ్బరి చెట్లు కళ్లముందే నిర్జీవమైపోతున్నాయి. లేఅవుట్ల పేరిట సారవంతమైన కొబ్బరి తోటలను నిర్దాక్షిణ్యంగా నరికేస్తున్నారు. డ్రెయిన్‌ను ఆనుకుని రొయ్యల చెరువులు, పంట చేలు, కొబ్బరి తోటల పక్కనే ఉప్పు నీటి చెరువులు తవ్వి రొయ్యలను సాగు చేస్తుండడంతో కొబ్బరి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. గత కొన్నేళ్లగా రాజోలు నియోజకవర్గ తీర ప్రాంతవాసులకు కంటి మీద కనుక లేకుండా చేస్తున్న ప్రధాన సమస్య శంకరగుప్తం మేజర్ డ్రెయిన్‌పై రాజోలు ఎంఎల్ఎ దేవవరప్రసాద్ లేవనెత్తారు. సిఎం, డిప్యూటీ సిఎంకు విన్నవించారు. దీంతో, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఇటీవల శంకరగుప్తం డ్రెయిన్ కేశనపల్లి, పరిసర గ్రామాలలో చేసిన విధ్వంసాన్ని, మోడు బారిన కొబ్బరి తోటలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం శంకరగుప్తం డ్రెయిన్ పూడికతీతకు, గట్ల నిర్మాణానికి జలవనరుల శాఖ మంత్రి హామీ ఇచ్చారు. రూ.9.30 కోట్లతో శంకరగుప్తం మేజర్ డ్రెయిన్‌లో ఎనిమిది కిలోమీటర్ల పూడికతీయడానికి, రూ.6.10 కోట్లతో గట్లు నిర్మించడానికి నిధులు విడుదల చేస్తామని, వీటికి సంబంధించి త్వరలో జిఒ వస్తుందని కేశనపల్లిలో జరిగిన రైతుల సమావేశంలో ఆయన హామీ ఇచ్చారు. ఇది నెరవేరితే రైతులకు, 13 గ్రామాల ప్రజలకు మేలు జరుగుతుంది.

ఉప్పునీటి కారణంగా...

కేశనపల్లి నుంచి అంతర్వేది ఉన్న ప్రధాన మురుగు కాలువలో 20 ఏళ్లగా పుడిక తీయలేదు. దీంతో, శంకరగుప్తం, కేశనపల్లి, తూర్పుపాలెం పరిసర ప్రాంతాల్లో కొబ్బరి తోటలకు ఉప్పు నీరు వెనుకకు ప్రవహించి తోటల్లో నిల్వ ఉండిపోయి లవణగాఢత అధికమై కొబ్బరి చెట్లు చనిపోతున్నాయి. ప్రభావిత ప్రాంతాల్లో వ్యవసాయ క్షేత్రాల నుంచి మట్టి, నీటి నమూనాలను సేకరించి వాటి విద్యుత్వాహకత, పిహెచ్, ఇతర కీలకమైన భౌతికాంశాలపై అధ్యయనం చేశారు. సమస్య పరిష్కారానికి శంకరగుప్తం మురుగు కాలువను పూర్తిగా తవ్వడంతోపాటు ఆధునీకరించేందుకు సిద్ధమయ్యారు. ఉప్పు నీటి రొయ్యల చెరువుల వల్ల కొబ్బరి చెట్లు పాడైపోగా, మరి కొన్నిచోట్ల ఒఎన్‌జిసి కార్యకలాపాల వల్ల వెలువడుతున్న కాలుష్యంతో ఆ పరిసరాల్లోని కొబ్బరి చెట్లు తలలు వాల్చేస్తున్నాయి. రొయ్యలు, చేపల చెరువులు ఎక్కడ సాగు జరుగుతున్నా ఆ ప్రాంతంలో కొబ్బరి చెట్లు, వరి సేద్యానికి తీవ్రంగా ముప్పు పొంచి ఉంది. రాజోలు దీవిలో అతి ప్రధానమైన శంకరగుప్తం డ్రెయిన్ నుంచి వెనక్కు సముద్రపు నీరు రావడం వల్ల సమీపంలోని అనేక గ్రామాలకు చెందిన వేలాది కొబ్బరి చెట్లు మోడుబారుతున్నాయి. మలికిపురం మండలం పరిధిలోని సుమారు పది గ్రామాలకు చెందిన కొబ్బరి చెట్లు ఉప్పు నీటి కారణంగా దెబ్బతిని పాడైపోతున్నాయంటూ మలికిపురం మండలంలోని వివిధ గ్రామాల రైతులు తరచూ ఆ భూముల్లో ఆందోళనలకు దిగుతున్నారు. 13 గ్రామాల గుండా సాగే శంకరగుప్తం డ్రెయిన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రెండు వేల ఎకరాల విస్తీర్ణంలో వేలాది కొబ్బరి చెట్లలోకి డ్రెయిన్ గుండా సముద్రపు నీరు పోటెత్తడంతో సుమారు 50 వేల కొబ్బరి చెట్లు నాశనమయ్యాయి.

డ్రెడ్జింగ్ నిలిచిపోవడంతో సమస్య తీవ్రతరం

పోటు సమయంలో సముద్రం నీరు వైనతేయ పాయలోకి వస్తుంది. ఆ ఉప్పు నీరు అక్కడి నుంచి శంకరగుప్తం డ్రెయిన్‌లోకి చేరుతుంది. ఆటు సమయంలో మళ్లీ ఆ నీరు సముద్రంలోకి వెళ్లిపోతుంది. సహజసిద్ధంగా జరగాల్సిన ఈ ప్రక్రియకు డ్రెయిన్‌లో పూడిక అడ్డుపడుతోంది. దీంతో, ఈ పూడికను తొలగించేందుకు 2017లో ప్రభుత్వం టెండర్లు పిలిచింది. నదీముఖద్వారం నుంచి కేశనపల్లి వంతెన వరకు సుమారు 8.5 కిలోమీటర్ల పొడవున డ్రెడ్జింగ్ చేశారు. అంతకుముందు 2013లో కాలువ ప్రారంభ స్థానం నుంచి 6.3 కిలోమీటర్ల వరకు డ్రెడ్జింగ్ నిర్వహించారు. మధ్యలో 7.9 కిలోమీటర్ల మేర పూడిక తీయకుండా వదిలేశారు. 2019 నుంచి ఈ పనులు నిలిచిపోయాయి.

రైతులు అన్ని విధాలా నష్టపోతున్నారు



నాకు ఆరు ఎకరాల్లో కొబ్బరి తోట ఉంది. 2019 నుంచి డ్రెయిన్‌లో ఉప్పు నీరు నిండిపోయింది. ఆరుతడులు ఇవ్వాల్సిన కొబ్బరి చెట్లకు 24 గంటలూ ఉప్పు నీరే చుట్టు ముట్టేసింది. ఫలితంగా కొత్త వేరు రావట్లేదు. ఉన్న వేర్ల వ్యవస్థ ఉప్పునీటి వల్ల నాశనమైపోతోంది. మా కేశనపల్లి పంచాయతీ పరిధిలో 500 ఎకరాల వరకూ కొబ్బరి తోటలు దెబ్బతిన్నాయి. 150 మంది వరకు రైతులకు ప్రత్యక్షంగా నష్టం కలిగింది.

యనముల నాగు, సర్పంచ్ , కేశనపల్లి

త్వరలో పనులు

ఏడేళ్లగా శంకరగుప్తం డ్రెయిన్ ఇరువైపులా 13 గ్రామాల్లో కొబ్బరి చెట్లు చనిపోతున్నాయి. శంకరగుప్తం మేజర్ డ్రెయిన్లో పూడికతీత, గట్ల నిర్మాణానికి జలవనరుల శాఖ అంగీకారం తెలిపింది. ఈ పనులు జరిగితే శంకరగుప్తం డ్రెయిన్ విధ్వంసానికి గురైన గ్రామాల ప్రజలకు మేలు జరుగుతుంది. పూడిక తీసి గట్లు బలపరచి ఆధునీకరించేలా త్వరలో జిఒ విడుదలవుతుంది. త్వరలో పనులు ప్రారంభించి డ్రెయినేజీని ప్రక్షాళన చేస్తాం.

-దేవ వరప్రసాద్, ఎంఎల్ఎ, రాజోలు

మిస్టరీ కేసు ఛేదింపు.. ముగ్గురు నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-కదిరి టౌన్

2023లో చోటుచేసుకున్న ఓ మిస్టరీ కేసును ఛేదించి, ముగ్గురు నిందితుల ను అరెస్టు చేసినట్లు డీఎస్పీ శివనారాయణ స్వామి తెలిపారు. కదిరి రూరల్ సిఐ కార్యాలయంలో శనివారం డీఎస్పీ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నల్లచెరువు మండలం అల్లుగుండు గ్రామానికి చెందిన షేక్‌దాదాపీర్, తంగేడుకుంట అమరనాథ్ స్నేహితులు. దాదాపీర్ ఇంట్లో లేని సమయంలో అమర్‌నాథ్ వారి ఇంటికొచ్చి దాదాపీర్ భార్యను లైంగికంగా వేధించే వాడు. ఈ విషయం భార్య దాదాపీర్‌కు తెలిపింది. దీన్ని జీర్ణించుకోలేని దాదా పీర్ అమర్‌నాథ్‌పై కక్ష పెంచుకొని తన మిత్రులు కదిరి పట్టణానికి చెందిన పటాన్ మహమ్మద్ యాసీన్, నల్లచెరువు మండలం కుమ్మరవాండ్లపల్లికి చెందిన పటాన్ సాధిక్‌బాషాతో కలిసి హత్యకు కుట్ర పన్నారు. ఆ మేరకు 2023 జూన్ 10వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో ఆటోలో అమర్‌నాథ్‌ను కలిసి కదిరి రూరల్ మండలం బాలప్పగారిపల్లి సమీపంలోని ఓ గుట్ట వద్దకు తీసుకెళ్లి రాళ్లతో కొట్టి హత్య చేశారు. మృతదేహాన్ని సొంత ఆటోలో తీసుకెళ్లి కాళ్లు, చేతులు తాడుతో కట్టి నడుముకు బండరాళ్లు కట్టి చెర్లోపల్లి డ్యాంలో పడేశారు. అమర్‌నాథ్ కనిపించకుండా పోవడంతో అప్పట్లో నల్లచెరువు పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమో దైంది. నూతన ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు కదిరి రూరల్ సిఐ నాగేంద్ర, నల్లచెరువు ఎస్ఐ, వారి సిబ్బంది ఈ కేసులో సమగ్రంగా విచా రణ చేపట్టారు. ఈ క్రమంలో దాదాపీర్‌ను అనుమానితుడిగా భావించి విచారించగా నేరాన్ని అంగీకరిం చారని తెలిపారు. అమర్‌నాథ్‌ను హత్యచేసిన ముగ్గురు నిందితులను అరెస్టు చేయడంతో పాటు ఆటోను స్వాధీనం చేసున్నామన్నారు. కదిరి ప్రాంతంలో జరిగిన పాత నేరాలన్నింటినీ ఎస్పీ సహకారంతో త్వరలోనే ఛేదిస్తామని తెలిపారు.

హైడ్రో, బల్క్ డ్రగ్ ప్రాజెక్టులు వద్దు

- అల్లూరి జిల్లా కలెక్టర్ తీరుపై ఏజెన్సీ జెడ్‌పిటిసిలు ఆగ్రహం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్

ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం వాడీవేడిగా సాగింది. ప్రజా సమస్యలపై జెడ్‌పిటిసి సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజలకు హాని కలిగించే హైడ్రో పవర్ ప్రాజెక్టులు, బల్క్ డ్రగ్ పార్కును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన జడ్‌పి సర్వసభ్య సమావేశం జరిగింది. సిపిఎం అనంతగిరి జెడ్‌పిటిసి సభ్యులు దీసరి గంగరాజు మాట్లాడుతూ అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు జిల్లా ప్రభుత్వాస్పత్రిలో రెండు రోజులుగా విద్యుత్, నీటి సరఫరా లేదని, సెల్ ఫోన్ల వెలుతురులో ఆపరేషన్లు చేసే పరిస్థితి నెలకొందని చెప్పారు. ఇంత దారుణమైన పరిస్థితి ఉన్నప్పటికీ అక్కడి కలెక్టర్ స్పందన కరువైందన్నారు. గిరిజనులంటే ఆయనకు, ఉన్నతాధికారులకు ఎంత నిర్లక్ష్యమో ఈ సంఘటన రుజువు చేస్తుందని పేర్కొన్నారు. ఈ విషయానికి కలెక్టర్ హాజరు కాకపోవడం సరికాదని అన్నారు. ఇదే కలెక్టర్ తమ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న హైడ్రో పవర్ ప్రాజెక్టు కోసం అరకు కేంద్రంగా జిల్లా అధికారులను వెంటబెట్టుకొని నవయుగ, అదాని కంపెనీలకు లబ్ధి చేకూర్చేందుకు గిరిజనులను ఒప్పించడానికి మాత్రం వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన సమస్యలపై కలెక్టర్ నిర్లక్ష్య తీరును ఖండిస్తూ గంగరాజు ఆధ్వర్యాన ఏజెన్సీ ప్రాంత జెడ్‌పిటిసి సభ్యులు శెట్టి రోషిణి (అరకు), కూడ బొంజుబాబు (పెదబయలు) తదితరులు జడ్‌పి ఛైర్‌పర్సన్ పోడియం వద్ద పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. స్పందించిన ఛైర్‌పర్సన్ సుభద్ర సమావేశంలో ఉండగానే అల్లూరి జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి పాడేరు జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రి దుస్థితిని వివరించారు. ఎందుకు చర్య తీసుకోలేదని ప్రశ్నించారు. అనంతరం ఏజెన్సీ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టులను రద్దు చేయాలని గంగరాజు ప్రతిపాదించగా, ఈ ప్రాజెక్టుల వల్ల ఏజెన్సీ ప్రాంతం ముంపునకు గురవుతుందని, వాతావరణానికి, రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని, ఆ ప్రాజెక్టులను ఆపాలని, ప్రస్తుతం జరుగుతున్న సర్వేను వెంటనే నిలిపివేయాలని ఏజెన్సీ జెడ్‌పిటిసి సభ్యులు డిమాండ్ చేశారు.

గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం ఆదుకోవాలి : బొత్స

శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఫ్యాక్టరీ రైతులకు బకాయి ఉన్న సుమారు రూ.30 కోట్లను తక్షణమే ఇవ్వాలన్నారు. ఫ్యాక్టరీకి మొత్తం ఉన్న బకాయిలు రూ. 178 కోట్లను ప్రభుత్వమే చెల్లించాలని, ఫ్యాక్టరీని సహకార రంగంలోనే కొనసాగించాలని కోరారు. బుచ్చెయ్యపేట జెడ్‌పిటిసి సభ్యుడు దొండా రాంబాబు కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ఈ అంశంపై బొత్స సత్యనారాయణ చేసిన ప్రతిపాదన మేరకు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం ఆమోదించారు. రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు మాట్లాడుతూ నక్కపల్లి మండలంలో ఏర్పాటు చేస్తున్న ప్రమాదకర బల్క్ డ్రగ్ పార్కును రద్దు చేయాలని కోరారు. ఈ విషయమై ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించాలని ఆయన ప్రతిపాదించగా సమావేశం ఆ మేరకు తీర్మానాన్ని ఆమోదించింది. శాసనమండలి సభ్యులు వరుదు కల్యాణి మాట్లాడుతూ మాకవరపాలెం మండలంలో ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రైవేటుపరం చేయడం తగదన్నారు. అచ్యుతాపురం మండలం పారిశ్రామిక ప్రాంతమని, అక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అంబులెన్సులు తక్కువగా ఉండడం వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోవలసి వస్తోందని అచ్యుతాపురం, మునగపాక జెడ్‌పిటిసిలు తెలిపారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

IDBI BANK
CIN: L65190MH2004GOI148838

ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
డో.నం.27-37-20, సంభవ్ ఎన్‌క్లేవ్, రాజగోపాలాచారి వీధి, గవర్నర్ పేట-విజయవాడ-520002.ఎపి
బొరాడ్ లైన్1: 0866-667048/6670483

అనుబంధం IV [రూల్ 8(1)]
స్వాధీనత నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (54 యొక్క 2002) క్రింది మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ తేది 28.08.2023న డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. పిలువబడిన రుణగ్రహీతలు **శ్రీ.కంచర్ల నాగ రవి చంద్ర శేఖర్, తండ్రి. కంచర్ల రాజేశ్వర రావు మరియు కంచర్ల అనురాధ మట్టా సునీత, భర్త. కంచర్ల నాగ రివి చంద్రశేఖర్,** సదరు నోటీసులో చెల్లించడానికి **ఉన్న మొత్తం రూ.27,95,172/- (ఇరవై ఏడు లక్షల తొంభై ఐదు వేల నూట డెబై రెండు రూపాయలు మాత్రమే)** సదరు నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోపు చెల్లించమని కోరడమైనది.
రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సాధారణ ప్రజలకు మరియు రుణగ్రహీతలకు తెలియజేయనది ఏమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ అధీకృత అధికారి దిగువ వివరించిన ఆస్తిని **సెప్టెంబరు 29వ తేదీ 2025న** స్వాధీనపరుచుకోవడమైనది.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే లావాదేవీలు ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ కు **రూ.33,81,460/- (ముప్పై మూడు లక్షల ఎనభై ఒక్క వేల నాలుగు వందల అరవై రూపాయలు మాత్రమే)26.09.2025** నాటికి మరియు దానిపై వడ్డీ చెల్లించి జరపాలని తెలియజేయడమైనది. రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.
ఆస్తి వివరణ: (ఎ) తనఖా ఆస్తి : (ఆస్తి యజమాని మరియు తనఖా పెట్టిన వారు శ్రీ.కంచర్ల రాజేశ్వరరావు, శ్రీ కంచర్ల రాజేశ్వరరావు తండ్రి: కె యల్లమంద చారి పేరు మీద అనుకూలంగా రిజిస్టర్డ్ సేల్ డీడ్ ప్రకారం,డాక్యుమెంట్ నెం: 2235/2020 ద్వారా, 09.03.2020న రిజిస్టర్ చేయబడింది. ఆస్తి యొక్క ఆ భాగం మరియు పార్శిల్ విస్తీర్ణత 75.00 చ.గ.లు లేదా 62.71 చ.మీ.ల సైటు టైల్స్ ఉన్న ఇల్లు మరియు ప్రతిపాదిత నిర్మాణంతో టి.ఎస్.నం 518లో, పాత వార్డు నం 17, క్రొత్త వార్డు నం.22, బ్లాక్ నం 18, మూల్యాంకనం నం.36162 డోర్ నం.25-17-361 లో శ్రీనివాసరావు తోట, గుంటూరు ఈ సరిహద్దులలో. **రెసిడెన్షియల్ ఇంటి యొక్క సరిహద్దులు:**

తూర్పు	సోమవరపు సీతారామయ్య ఆస్తి
పడమర	కలపాల వెంకటేశ్వరరావు ఆస్తి
ఉత్తరం	మునిసిపల్ రోడ్డు
దక్షిణం	కంచెర్ల రాజ్యలక్ష్మి ఆస్తి

దానిపై ఉన్న అన్ని నిర్మాణాలు మరియు భూమికి అనుసంధానించబడిన లేదా శాశ్వతంగా భూమికి అనుసంధానించబడిన దేనికైనా కట్టుబడి ఉన్న అన్ని వస్తువులతో కలిపి.

తేది : 05-10-2025
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

ఫారం జి
ఆంధ్రప్రదేశ్, విజయవాడ వద్ద "కన్‌స్ట్రక్షన్" లో రామకృష్ణ టౌన్షిప్స్ అండ్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభం యొక్క ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానం
(ఇన్సాల్వెన్సీ అండ్ బాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్సాల్వెన్సీ రిసొల్యూషన్ ప్రక్రియ) యొక్క రెగ్యులేషన్ 36ఎ లోని సబ్ రెగ్యులేషన్ (1) క్రింద)

క్రసం.	సంబంధిత వివరాలు	
1.	కార్పొరేట్ రుణగ్రస్తుని పేరు తో పాటు పాన్/ సిఐఎన్/ఎల్ఎల్‌పి నం.	రామకృష్ణ టౌన్‌షిప్ అండ్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ PAN: AADCR7946J CIN: U70102AP2007PTC056238
2.	నమోదిత కార్యాలయం చిరునామా	54-15-20, శ్రీనగర్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008.
3.	వెబ్‌సైట్ యొక్క యుఆర్ఎల్	https://rtppl.stellarinsolvency.com/
4.	స్థిర ఆస్తులలో ఎక్కువ భాగం ఉన్న ప్రదేశం యొక్క వివరాలు	స్థిర ఆస్తులు ఎక్కడ ఉన్నాయో అనే వివరాలు ఆర్‌పి వద్ద అందుబాటులో లేవు.
5.	ప్రధాన ఉత్పత్తులు/సేవల స్థాపిత సామర్థ్యం	ఎన్.ఎ
6.	గత ఆర్థిక సంవత్సరంలో అమ్ముడైన ప్రధాన ఉత్పత్తులు/సేవల పరిమాణం మరియు విలువ	2021-22 ఆర్థిక సంవత్సరానికి అందుబాటులో ఉన్న చివరి ఆడిట్ చేయబడిన ఆర్థిక నివేదికల ప్రకారం, కార్యకలాపాల నుండి వచ్చే ఆదాయం నిల్
7.	ఉద్యోగులు/కార్మికుల సంఖ్య	తెలియదు
8.	చివరిగా అందుబాటులో ఉన్న రెండు సంవత్సరాల ఆర్థిక నివేదికలు (షెడ్యూల్‌లతో సహా) తో పాటు మరిన్ని వివరాలు, రుణదాతల జాబితాలు యుఆర్ఎల్ వద్ద అందుబాటులో ఉన్నాయి:	2020-21 ఆర్థిక సంవత్సరం మరియు 2021-22 ఆర్థిక సంవత్సరానికి ఆడిట్ చేయబడిన ఆర్థిక నివేదికలు అందుబాటులో ఉన్నాయి. రుణదాతల జాబితాతో సహా ఈ ఆర్థిక నివేదికలను sipl.ramakrishna@gmail.com వద్ద ఆర్‌పి కి ఇ మెయిల్ చేయడం ద్వారా పొందవచ్చు.
9.	కోడ్ యొక్క సెక్షన్ 25(2) (హెచ్) క్రింద పరిష్కార దరఖాస్తుదారులకు అర్హత యుఆర్ఎల్‌లో అందుబాటులో ఉంది :	sipl.ramakrishna@gmail.com వద్ద ఆర్‌పి కి ఇ మెయిల్ చేయడం ద్వారా పొందగలరు.
10.	ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణకు చివరి తేది	బుధవారం, 19 నవంబరు, 2025
11.	సంభావ్య పరిష్కార దరఖాస్తుదారుల తాత్కాలిక జాబితా జారీ తేది	శనిశారం, 29 నవంబరు, 2025
12.	తాత్కాలిక జాబితాకు అభ్యంతరాలు సమర్పించడానికి చివరి తేది	గురువారం, 04 డిసెంబరు, 2025
13.	సంభావ్య రిజల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేది	ఆదివారం, 14 డిసెంబరు, 2025
14.	సమాచార మెమోరాండం జారీ చేసిన తేది, మూల్యాంకన మాతృక మరియు పరిష్కార అభ్యర్థన కాబోయే పరిష్కార దరఖాస్తుదారులకు ప్రణాళికలు	శుక్రవారం, 19 డిసెంబరు, 2025
15.	పరిష్కార ప్రణాళికలను సమర్పించడానికి చివరి తేది	సోమవారం, 19 జనవరి, 2026
16.	ఆసక్తి వ్యక్తీకరణ సమర్పించడానికి ఇ మెయిల్ ఐడి ప్రక్రియ	sipl.ramakrishna@gmail.com
17.	ఎమ్ఎస్ఎమ్ఇ గా రిజిస్ట్రేషన్ స్థితి కార్పొరేట్ రుణగ్రహీత యొక్క వివరాలు	తెలియదు

సం/-
శ్రీ.అనూప్ కుమార్ సింగ్
రిసొల్యూషన్ ప్రొఫెషినల్
రామకృష్ణ టౌన్‌షిప్ అండ్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్
IBBI/IPA-001/IP-P00153/2017-2018/10322
ఎఎఫ్ఎ 31.12.2025 వరకు చెల్లుతుంది
సూట్ 1బి, 1వ అంతస్తు, 22/28ఎ మనోహర్‌పుకుర్ రోడ్డు, కోల్‌కత్తా-700029, పశ్చిమ బెంగాల్, ఇండియా
తేది మరియు ప్రదేశం : 5 అక్టోబరు, 2025, కోల్‌కత్తా.

నీరుకారుతున్న లడఖ్ ఆశలు

- నెరవేరని ప్రభుత్వ హామీలు
- సరిహద్దు ప్రాంతంపై పాలకుల చిన్నచూపు
- ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహావేశాలు

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా లడఖ్‌లో ఆందోళన చేస్తున్న స్థానికులు (ఫైల్‌ఫోటో)

న్యూఢిల్లీ : అది హిమాలయాలలోని ఓ ఎత్తయిన ప్రదేశం. పర్యాటకులకు ప్రసిద్ధి చెందిన అద్భుత ప్రాంతం. అదే లడఖ్. అయితే ఇప్పుడు ఆ ప్రదేశం ప్రాణాంతకమైన హింస కారణంగా ప్రశాంతతను కోల్పోయింది. స్వయం ప్రతిపత్తి కోసం గత వారం చెలరేగిన నిరసనలు ప్రజలు, పోలీసులకు మధ్య ఘర్షణలకు దారితీశాయి. నలుగురు పౌరులు ప్రాణాలు కోల్పోగా 80 మంది గాయపడ్డారు. నిరసనలకు నేతృత్వం వహించిన పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు జాతీయ భద్రతా చట్టం కింద అరెస్ట్ చేసి రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ జైలులో నిర్బంధించారు. ఆందోళనలు ఉధృత రూపు దాల్చడంతో అధికారులు ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. సుందరమైన రాజధాని లెహ్‌లో కర్ఫ్యూ విధించడంతో అక్కడ భద్రతా దళాల పద ఘట్టనలు మాత్రమే వినిపిస్తున్నాయి. పారా మిలిటరీ దళాలను మోహరించారు. అనేక మంది నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు.

అసంతృప్తికి హింస తోడైతే...

లడఖ్ ప్రజల్లో అసంతృప్తి చెలరేగడం కొత్తేమీ కాదు. అయితే ఇప్పుడు దానికి హింస కూడా తోడైంది. తూర్పున చైనా, పశ్చిమాన పాకిస్తాన్...మధ్యలో ఉన్నదే లడఖ్. ఇది బౌద్ధ చరిత్ర కలిగిన ఆధ్యాత్మిక ప్రదేశం. 2019లో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని విభజించింది. ప్రత్యక్ష పాలన విధించింది. అప్పటి వరకూ అది కాశ్మీర్‌లోనే అంతర్భాగంగా ఉండేది. లడఖ్‌కు రాష్ట్ర హోదా, ఉద్యోగ కోటా, ప్రత్యేక హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రజలు 2021 నుంచి శాంతియుతంగా ఆందోళన సాగిస్తున్నారు. తమ ప్రత్యేక గుర్తింపును, సంస్కృతిని కాపాడుకోవడానికి ఈ చర్యలు అవసరమన్నది వారి వాదన. ఏదేమైనప్పటికీ లద్దాఖ్ హింసపై ప్రస్తుతం మెజిస్ట్రేట్ నేతృత్వంలో విచారణ జరుగుతోంది. పలు ఆంక్షలను అధికారులు ఎత్తివేసినప్పటికీ భయం, అపనమ్మకం ప్రజలను పట్టిపీడిస్తున్నాయి.

సైన్యాన్ని సమర్ధిస్తుంటే అపవాదులా?

'లడఖ్ అత్యంత సున్నితమైన ప్రాంతం. కయ్యానికి కాలు దువ్వే చైనా, పాకిస్తాన్ దేశాలతో సరిహద్దును పంచుకుంటోంది. కాబట్టి ఈ ప్రాంతాన్ని స్థిరంగా ఉండేలా చూసుకోవడం చాలా ముఖ్యం' అని గతంలో సైనిక దళంలో నార్తర్న్ కమాండ్‌కు నేతృత్వం వహించిన లెఫ్టినెంట్ జనరల్ దీపేంద్ర సింగ్ హూడా అభిప్రాయపడ్డారు. 2020లో చైనా, భారత్ మధ్య జరిగిన సరిహద్దు ఘర్షణకు లడఖ్ వేదికగా నిలిచింది. అలాగే భారత్, పాక్ మధ్య 1999లో జరిగిన చిన్నపాటి యుద్ధంలో లడఖ్‌కు చెందిన కార్గిల్ ఓ భాగం. లడఖ్ ప్రజలు సైన్యాన్ని సమర్ధిస్తుంటే వారిని జాతి వ్యతిరేకులుగా చిత్రీకరిస్తున్నారని హూడా వాపోయారు. లడఖ్ జనాభా మూడు లక్షలు. వీరిలో బౌద్ధులు, ముస్లింలు సమాన సంఖ్యలో ఉంటారు. లెహ్ ప్రాంతంలో బౌద్ధులు...ప్రధానంగా గిరిజనుల ప్రభావం ఎక్కువగా ఉండగా కార్గిల్‌లో ముస్లింలు అధిక సంఖ్యలో నివసిస్తున్నారు. బౌద్ధ సమాజం తన ప్రజల కోసం ప్రత్యేక ప్రాంతాన్ని డిమాండ్ చేస్తోంది. కార్గిల్‌లో ఉంటున్న వారు తమను కాశ్మీర్‌లో కలపాలని కోరుతున్నారు. కాశ్మీర్‌లో ముస్లింల జనాభా అధికంగా ఉంటుంది.

ఏం జరిగింది?

నరేంద్ర మోడీ ప్రభుత్వంపై కాలం గడిచేకొద్దీ ఇక్కడి ప్రజలు ఆశలు నీరుకారుతున్నాయి. తాము ఆశించిన ప్రయోజనాలేవీ దక్కలేదని వారు మండిపడుతున్నారు. ప్రత్యేక హోదాను కోల్పోవడంతో 1990వ దశకంలో ఏర్పడిన హిల్ కౌన్సిల్స్ స్వయం ప్రతిపత్తి క్షీణించడం మొదలైంది. రాజకీయాల్లో స్థానికులకు ప్రాధాన్యత కల్పించేందుకు ఈ హిల్ కౌన్సిల్స్‌ను ఏర్పాటు చేశారు. ఆర్టికల్ 370 రద్దుతో స్థానికేతరులు ఈ ప్రాంతంలో భూమి, ఆస్తులు కొనుగోలు చేయడానికి అవకాశం లభించింది. దీంతో ఒకప్పుడు ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన వారు సైతం ఇప్పుడు తమ భద్రతపై ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతాన్ని ప్రభుత్వం పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు అప్పగిస్తోందని, దీనివల్ల వారి ప్రాబల్యం పెరుగుతుందని ఆరోపిస్తున్నారు.

చేతులు కలిపిన లెహ్, లడఖ్ వాసులు

'మేము మోసపోయాం. మా భూమి, ఉద్యోగాలు, సాంస్కృతిక గుర్తింపును కాపాడతామని హామీ ఇచ్చారు. కానీ అది అబద్ధం' అని నిరసనలకు నాయకత్వం వహిస్తున్న లడఖ్ బౌద్ధ సంఘం (ఎల్‌బిఎ) మండిపడుతోంది. ఆగ్రహం పెల్లుబకడంతో ఇప్పుడు లెహ్, లడఖ్ ప్రజలు చేతులు కలిపారు. తమ ప్రాంతానికి పూర్తి రాష్ట్ర హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. లడఖ్‌ను ఆరో షెడ్యూల్ అని పిలిచే జాబితాలో చేర్చాలని కూడా వారు కోరుతున్నారు. ఇది రాజ్యాంగం ప్రకారం భూమికి రక్షణ, గిరిజన ప్రాంతాలకు నామమాత్రపు స్వయం ప్రతిపత్తికి హామీ ఇస్తుంది. అలాగే లెహ్, కార్గిల్ జిల్లాలకు ఒక్కో పార్లమెంట్ స్థానాన్ని కేటాయిస్తుంది. డిమాండ్ల సాధన కోసం లడఖ్‌లోని న్యాయవాద బృందాల సమాఖ్య అనేక సంవత్సరాలుగా కేంద్ర హోం శాఖతో చర్చలు జరుపుతున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ఈ క్రమంలోనే అక్కడ నిరుద్యోగం బాగా పెరిగింది. దీంతో యువతలో నిరాశా నిస్పృహలు పెల్లుబికాయి. ఈ నేపథ్యంలోనే వాంగ్‌చుక్, ఇతరులు గత నెలలో నిరసన ప్రారంభించారు.

చర్చలకు దూరం

వాంగ్‌చుక్ అరెస్ట్ తర్వాత ఆ ప్రాంతానికి చెందిన ప్రధాన పౌర సమాజ సంఘాలు ప్రభుత్వంతో చర్చల నుంచి వైదొలిగాయి. లడఖ్‌లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులను చూస్తుంటే అక్కడ ఇప్పట్లో శాంతి నెలకొనేలా లేదు. గత వారం నుంచి వందలాది మంది సైనికులు లెహ్‌లోని ప్రధాన ఉద్యాన వనాలలో ఒకటైన నిరసన ప్రదేశాన్ని పహారా కాస్తున్నారు. ఆందోళనలను ప్రారంభించాలని నిరసనకారులు బావిస్తున్నారు..

అమెరికాలో దుండగుడి కాల్పులు

- హైదరాబాద్ విద్యార్థి మృతి

హైదరాబాద్: అమెరికాలో మరోసారి దారుణం చోటు చేసుకున్నది. ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో తెలంగాణకు చెందిన విద్యార్థి మృతి చెందాడు. ఎల్బీనగర్ పరిధిలోని బి.ఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023లో బిడిఎస్ పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. శనివారం తెల్లవారుజామున డాలస్‌లో దుండగుడు జరిపిన కాల్పుల్లో చంద్రశేఖర్ మృతి చెందాడు. బి.ఎన్ రెడ్డి నగర్‌లో ఉన్న బాధిత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి మాజీమంత్రి హరీశ్‌రావు పరామర్శించారు. ఉన్నత స్థానంలో ఉంటాడనుకున్న కుమారుడు ఇక లేడన్న విషయం తెలిసి తల్లిదండ్రులు పడుతున్న ఆవేదన చూసి గుండె తరుక్కు పోతోందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి

చంద్రశేఖర్ మృతిపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం ఆవేదన కలిగించిందన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

చంద్రశేఖర్ భౌతికకాయాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు.

కోల్ డ్రిఫ్ దగ్గు మందు నిషేధం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో చిన్నారుల మరణాలకు కారణంగా భావిస్తున్న కోల్ డ్రిఫ్ (దగ్గు మందు)ను డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డిసిఎ) నిషేధించింది. ఈ మేరకు శనివారం డిసిఎ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే రెండేళ్లలోపు పిల్లలకు ఈ దగ్గు మందును ఉపయోగించవద్దని కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం నిషేధించింది. తాజాగా తెలంగాణలోనూ నిషేధం విధించారు. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 11 మంది చిన్నారులు ఈ మందును తీసుకున్న తర్వాత మరణించిన్నట్టు వచ్చిన ఆరోపణలతో ఆ మందును ప్రయోగశాలలకు పంపించారు. దీనిని తమిళనాడులోని కంచిపురం జిల్లా సుంగువర్చితిరంలోని శ్రీసన్ ఫార్మా తయారు చేస్తున్నది. ఈ మందులో ప్రమాదకరమైన 'డయెథిలీన్ గ్లైకాల్' రసాయనం వినియోగించినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రయోగశాలల నుంచి ఫలితాలు వచ్చేంత వరకు ఉత్పత్తిని కూడా నిలిపివేస్తూ ఇది వరకే కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు రెండు సంవత్సరాలలోపు పిల్లలకు దగ్గు, జలుబు మందులను సిఫారసు చేయొద్దని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ సలహాలతో లేఖ రాసింది. కోల్ డ్రిఫ్ మందుకు సంబంధించి నిషేధించిన బ్యాచ్ నెంబర్ ఎస్ఆర్-13 కు సంబంధించి ఇప్పటికే మార్కెట్‌లో ఉన్న వాటిని విక్రయించకుండా చర్యలు తీసుకోవాలనీ డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లను ఆదేశించారు.

బందీల విడుదలకు సిద్ధం !

- స్వతంత్ర సంస్థకు అధికారాన్ని అప్పగిస్తాం
- మిగిలిన అంశాలపై మరింతగా చర్చలు అవసరమన్న హమాస్
- నిరాయుధీకరణ గురించి మాట్లడని నేతలు
- మొదటి దశ అమలుకు సన్నాహాలు : ఇజ్రాయిల్
- తాజా దాడుల్లో ఆరుగురు మృతి
- హమాస్ స్పందనను స్వాగతించిన యుఎన్ సహా పలు దేశాలు

గాజాపై ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా స్పెయిన్‌లో బార్సిలోనాలో శనివారం జరిగిన భారీ నిరసన ర్యాలీ

గాజా : తమ వద్ద వున్న బందీలందరినీ విడుదల చేయడానికి సిద్ధంగానే వున్నామని శుక్రవారం పొద్దుపోయిన తర్వాత పాలస్తీనా గ్రూపు హమాస్ ప్రకటించింది. అలాగే అధికారాన్ని స్వతంత్ర పాలస్తీనా నిపుణులతో కూడిన సంస్థకు అప్పగించడానికి కూడా అంగీకరించింది. కానీ ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళికలో మిగిలిన అంశాలపై మరిన్ని చర్చలు జరగాల్సిన అవసరం వుందని స్పష్టం చేసింది.

హమాస్ వైపు నుండి సానుకూలంగా స్పందన వచ్చిన వెంటనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందిస్తూ గాజాపై బాంబు దాడులను ఇజ్రాయిల్ తక్షణమే ఆపాలని అన్నారు. శాశ్వత శాంతి స్థాపనకు హమాస్ సానుకూలంగా వుందన్నారు. అయితే ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహుకు దిగ్భ్రాంతిని కలిగించాయని ఇజ్రాయిల్ మీడియా వ్యాఖ్యానించింది.

ఈ నేపథ్యంలో నెతన్యాహు కార్యాలయం తర్వాత ఒక ప్రకటన విడుదల చేసింది. ట్రంప్ శాంతి ప్రణాళికలోని మొదటి దశను తక్షణమే అమలు చేయడానికి మిలటరీ సన్నాహాలు ఆరంభించిందని ప్రకటించింది. గాజాలో యుద్ధాన్ని ఆపేందుకు ఇజ్రాయిల్ విధించిన సూత్రాలకు అనుగుణంగా ట్రంప్‌తో కలిసి పనిచేస్తామని నెతన్యాహు కార్యాలయం ప్రకటించింది. హమాస్ స్పందన వెలువడిన వెంటనే మధ్యవర్తిత్వం వహించిన దేశాలతో పాటూ పలు దేశాలు ఈ ప్రకటనను స్వాగతించాయి. యుఎన్ సంస్థల ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్, యుఎన్ మానవ హక్కుల చీఫ్ వోల్కర్ టర్క్, డబ్ల్యుహెచ్ఓ అధినేత టెడ్రొస్ అదనామ్ గెబ్రియెసెస్, యురోపియన్ యూనియన్ కమిషన్ అధ్యక్షుడు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌లు స్వాగతించారు. అన్నింటికంటే అత్యుత్తమమైన ఔషధమేమంటే శాంతి అని గెబ్రియెసెస్ వ్యాఖ్యానించారు. శాశ్వత కాల్పుల విరమణ, తర్వాత ఇజ్రాయిల్ మారణకాండ మిగిల్చిన విధ్వంసం నుండి బయటపడి పునర్నిర్మాణ కార్యకలాపాలు చేపట్టేలా చూడడం, చివరగా రెండు దేశాల ఏర్పాటు ఇలా వరుసగా జరగాల్సి వుందని వోల్కర్ టర్క్ పేర్కొన్నారు. తాజాగా అందివచ్చిన ఈ అవకాశాన్ని ఒడిసిపట్టుకుని శాశ్వత శాంతి దిశగా అడుగులు వేయాలని గుటెరస్ ఆకాంక్షించారు. హమాస్ స్పందన ప్రోత్సాహకరంగా వుందని ఉర్సులా వ్యాఖ్యానించారు.

నిరాయుధీకరణ ప్రస్తావనే లేదు

అయితే ఇంతవరకు వచ్చినా ఇంకా కొన్ని అంశాలపై ఉభయ పక్షాలకు ఆమోదయోగ్యమైన వైఖరి రాలేదు. నిరాయుధీకరణ గురించి హమాస్ అస్సలు ప్రస్తావించలేదు. ఇది ఇజ్రాయిల్ కీలక డిమాండ్‌గా వుంది. ట్రంప్ ప్రణాళికలో కూడా వుంది.

స్వాగతించిన మధ్యవర్తిత్వ దేశాలు

హమాస్ వైఖరిని, ప్రకటనను మధ్యవర్తిత్వం నెరపుతున్న ఖతార్, ఈజిప్ట్, టర్కీ వంటి దేశాలు స్వాగతించాయి. శాంతికి హమాస్ సిద్ధంగా వుందని తాజా పరిణామాలు తెలియచేస్తున్నాయని పేర్కొన్నాయి. ఈ సానుకూల పరిణామాన్ని తాము హర్షిస్తున్నామని, గాజాలో శాశ్వత కాల్పుల విరమణకు అరబ్ దేశాలు, అమెరికా, యురోపియన్ దేశాలతో కలిసి పనిచేస్తామని చెప్పాయి.

గాజాపై సార్వభౌమాధికారం పాలస్తీనాదే : అబ్బాస్

పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ హమాస్ వైఖరిని స్వాగతించారు. అయితే గాజాలో సంపూర్ణ కాల్పుల విరమణను అమలు చేసేందుకు మనం కట్టుబడడం చాలా ముఖ్యమని వ్యాఖ్యానించారు. గాజాపై సార్వభౌమాధికారం పాలస్తీనా దేశానికే చెందుతుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అలాగే వెస్ట్ బ్యాంక్, గాజాల మధ్య సంబంధాలను పాలస్తీనా చట్టాలు, ప్రభుత్వ సంస్థల ద్వారా సాధించుకోవాలన్నారు. ఏకీకృత వ్యవస్థ, చట్టం పరిధిలో సమైక్య పాలస్తీనా భద్రతా బలగాలు, పాలస్తీనా పాలనా యంత్రాంగ కమిటీ ద్వారా ఈ సంబంధాలు బలపడాలని ఆకాంక్షించారు.

భారత్ ప్రశంస

గాజాలో పరిస్థితులకు సంబంధించి నిర్ణయాత్మకమైన పురోగతి చోటు చేసుకుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. బందీల విడుదల సూచనలు గణనీయమైన ముందడుగు అని పేర్కొన్నారు. గాజాలో శాశ్వత శాంతి దిశగా జరిగే కృషి భారత్ తోడ్పాటు వుంటుందని చెప్పారు.

ట్రంప్ సూచన బే ఖాతర్

గాజాపై దాడులు తక్షణమే ఆపివేయాలంటూ ట్రంప్ స్పష్టంగా ఆదేశించినప్పటికీ ఇజ్రాయిల్ వాటిని పట్టించుకోలేదు. శనివారం తాజాగా జరిగిన దాడుల్లో ఆరుగురు పాలస్తీనియన్లు మరణించారు. ఒక ఇంటిపై జరిగిన దాడిలో నలుగురు చనిపోగా ఖాన్ యూనిస్‌లో జరిగిన దాడుల్లో మరో ఇద్దరు చనిపోయారు. ఈ దాడుల్లో పలువురు గాయపడ్డారని, వారిని ఆస్పత్రులకు తరలిస్తున్నట్లు వార్తలు వచ్చాయి.

ట్రంప్ బొమ్మతో రానున్న ఒక డాలరు నాణెం !

వాషింగ్టన్ : వచ్చే ఏడాది అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బొమ్మతో ఒక డాలరు నాణాన్ని ముద్రించాలని అమెరికా ఆర్థిక విభాగం యోచిస్తోందని సంబంధిత విభాగ వర్గాలు తెలిపాయి. నాణానికి ఒకవైపు ట్రంప్ చేతి పిడికిలి బిగించి పైకి ఎత్తిన చిత్రం దానితో పాటే 'ఫైట్, ఫైట్, ఫైట్' అని రాసిన పదాలు వుండేలా డిజైన్ చేశారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా గతేడాది ట్రంప్‌పై జరిగిన హత్యా యత్నం నుండి బతికి బయటపడిన తర్వాత ట్రంప్ ప్రతిస్పందనను గుర్తుకు తెచ్చేలా ఈ డిజైన్ వుంది. ఈ మేరకు కోశాధికారి బ్రాండన్ బీచ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇక నాణానికి రెండో వైపున ట్రంప్ ప్రొఫైల్ వుంటుంది. పైన 'లిబర్టీ' అనే పదం వుండగా, దిగువన '1776-2026' అని రాసి వుంటుంది. నాణాల డిజైన్లలో వ్యక్తులను ముద్రించడంపై కాంగ్రెస్‌లో ఆంక్షలు వున్న దృష్ట్యా ప్రస్తుత చట్టం కింద ఈ ముసాయిదా చిత్రాలు సవాళ్ళను ఎదుర్కొంటాయా లేదా అనేది కూడా స్పష్టంగా తెలియరావడం లేదు.

కేరళకు కేంద్రం అన్యాయం : పినరయి విజయన్

తిరువనంతపురం : కేరళకి కేంద్ర ప్రభుత్వం అన్యాయం, నిర్లక్ష్యం చేస్తుందని, ఇప్పటికైనా వీటికి కేంద్రం ముగింపు పలకాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ విజ్ఞప్తి చేశారు. వయనాడ్‌లోని ముండక్కై- చూరల్‌మల విపత్తు బాధితులకు అవసరమైన సహాయం అందించాలని కేంద్రాన్ని పినరయ్ విజయన్ కోరారు. ఈ మేరకు విజయన్ శనివారం ప్రకటన విడుదల చేశారు. గతేడాది జూలై 30 2024న మెప్పాడిలో విపత్తు సంభవించింది. మరుసటిరోజే ప్రధాని మోడీ విపత్తు ప్రదేశాన్ని సందర్శించారు. 10 రోజుల్లోనే కేంద్ర బృందం అక్కడికి విపత్తు అంచనా కోసం వచ్చింది. విపత్తు నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనా వేసిన తర్వాత కేరళ కేంద్రం నుంచి 1,202.12 కోట్ల అత్యవసర సహాయాన్ని కోరింది. ఈ సంఘటన జరిగి ఏడాదికి పైగా రెండు నెలలు గడిచినా ఇప్పటివరకు కేంద్రం నుండి కేరళకు అత్యవసర సహాయం మంజూరు కాలేదు. విపత్తు బాధితుల రుణాలు మాఫీ చేయాలని కేంద్రాన్ని అభ్యర్థించినా ఇప్పటివరకు వాటిపైనా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. పైగా విపత్తు బాధితులకు రుణ చెల్లింపుల్లో ఉపశమనం కలిగించే విపత్తు నిర్వహణ చట్టంలోని సెక్షన్ 13ని తొలగించారు అని విజయన్ ప్రకటనలో పేర్కొన్నారు. ముండక్కై- చూరల్‌మాల విపత్తు బాధితుల రుణ మాఫీని చట్టం అనుమతించదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల కేరళ హైకోర్టుకు లిఖితపూర్వకంగా తెలియజేసింది అని విజయన్ ప్రకటనలో తెలిపారు. ఈ విపత్తు జరిగిన వెంటనే కేరళ తన మొదటి మెమోరాండంను ఆగస్టు 17, 2024న కేంద్రానికి సమర్పించింది. ఈ మెమోరాండంతోపాటు, విపత్తు తర్వాత అవసరాల అంచనా నిర్వహించబడింది. దీనికి సంబంధించిన వివరణాత్మక నివేదికను నవంబర్ 13న కేంద్రానికి సమర్పించడం జరిగింది. అయితే ఈ రెండు సందర్భాల్లో విపత్తు నిర్వహణ చట్టంలోని సెక్షన్ 13 అమలులో ఉంది. కానీ ఈ ఏడాది మార్చి 29న విపత్తు నిర్వహణ చట్టంలోని సెక్షన్ 13ని తొలగిస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. విపత్తు బాధితులపట్ల కేంద్రం కనికరం చూపించలేదు. సహాయం అందించలేదు. ఈ విపత్తును తీవ్ర విపత్తుగా ప్రకటించడానికి కేంద్రం ఐదు నెలల సమయం తీసుకుంది. దీంతో కేరళకు అంతర్జాతీయంగా సహాయం పొందే అవకాశాలు తగ్గిపోయాయి. పునర్నిర్మాణం, పునరావాసం కోసం రూ. 2,221.03 కోట్లు అవసరం కాగా, కేంద్రం 260.56 కోట్ల రూపాయలను మాత్రమే మంజూరు చేసింది.

మోడీ దౌత్యం విఫలం !

- పాక్‌కు రష్యా మిలటరీ మద్దతు

ఎందుకు ఇస్తోంది: ప్రశ్నించిన కాంగ్రెస్

న్యూఢిల్లీ : భారత్‌కు అత్యంత విశ్వసనీయమైన, వ్యూహాత్మకమైన మిత్ర పక్షం రష్యా, పాకిస్తాన్‌కు ఎందుకు సైనికపరంగా మద్దతును అందిస్తోందో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని కాంగ్రెస్ శనివారం డిమాండ్ చేసింది. చైనా తయారీ జెఎఫ్-17 యుద్ధ విమానాల ఇంజన్లను పాక్‌కు రష్యా సరఫరా చేసింది. ఇదంతా చూస్తుంటే ప్రధాని మోడీ తరహా దౌత్యం విఫలమైందని తెలుస్తోందని కాంగ్రెస్ విమర్శించింది. జాతీయ ప్రయోజనాల కంటే తన ప్రతిష్టను పెంచుకోవడానికి, అంతర్జాతీయంగా అందరి దృష్టిని ఆకర్షించడానికి మోడీ దౌత్యం ప్రాధాన్యతనిస్తుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జై రాం రమేష్ విమర్శించారు.

ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. భారత్ చేసిన విజ్ఞప్తులను పట్టించుకోకుండా రష్యా ఎందుకు పాకిస్తాన్‌కు అధునాతనమైన ఆర్‌డి-93ఎంఎ ఇంజన్లను సరఫరా చేస్తోందో మోడీ ప్రభుత్వం వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జూన్ నెల్లో విదేశాంగమంత్రిజై శంకర్ పలుసార్లు నేరుగా జోక్యం చేసుకున్నప్పటికీ ఈ ఒప్పందం ముందుకెళ్ళిందని పలు వార్తలు పేర్కొనాయని రమేష్ తెలిపారు. దీర్ఘకాల మిత్రదేశమైన రష్యా నుండి భారత్ ఎస్-400 క్షిపణి వ్యవస్థలను కొనుగోలు చేస్తున్నా, మరోపక్క ఎస్‌యు-57 స్టెల్త్ యుద్ధ విమానాల కోసం చర్చల జరుపుతున్నా రష్యా మాత్రం పాకిస్తాన్‌కు మిలటరీ మద్దతును అందిస్తోందని ఒక వార్తా కథనం పేర్కొంది.

'బుల్డోజర్ పాలన'తో కాదు.. చట్టబద్ధ పాలనతో దేశ న్యాయవ్యవస్థ

- సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్
- విచారణ లేకుండా ఇళ్లను కూల్చడం చట్టాన్ని ఉల్లంఘించడమే
- ఆర్టికల్ 21 ప్రకారం ఆశ్రయం పొందటం ప్రాథమిక హక్కు

పోర్ట్ లూయిస్ : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ కీలకవ్యాఖ్యలు చేసారు. భారత న్యాయవ్యవస్థ బుల్డోజర్ పాలనతో కాకుండా చట్టబద్ధ పాలన ద్వారా పని చేస్తుందన్నారు. "అతి పెద్ద ప్రజాస్వామ్యంలో చట్ట పాలన " అనే అంశంపై మారిషస్‌లో జరిగిన ఒక సదస్సులో సిజెఐ మాట్లాడుతూ విచారణ, చట్టపరమైన ప్రకియ లేకుండా ఇళ్లను కూల్చడం చట్టాన్ని ఉల్లంఘించడమేనని స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ఆశ్రయం పొందటం, నివసించడం పౌరుల ప్రాథమిక హక్కు అని వివరించారు. నిర్ధారణ కాకుండా నిందితుల ఆస్తులను ధ్వంసం చేయడం సరికాదని, తాను ఇచ్చిన తీర్పుతో ఇళ్ల కూల్చివేతను నిలుపు చేసామని ఆయన గుర్తు చేశారు. న్యాయమూర్తి ఒకేసారి జ్యూరీ, ఉరిశిక్షకుడిగా వ్యవహరించలేరన్నారు. భారత రాజ్యాంగం అమల్లో ఉన్న ఈ 75 సంవత్సరాల్లో చట్ట నియమం అనే భావన చట్ట గ్రంధాలకు మించి అభివృద్ధి చెంది సామాజిక, రాజకీయ రంగాల్లో ఒకే విధంగా వ్యాపించిందని విశ్లేషించారు. చట్ట పాలన అనేది కఠినమైన సిద్ధాంతం కాదని, పార్లమెంట్, ప్రజలు, దేశాల చరిత్ర మధ్య అనేక తరాలుగా జరిపే సంభాషణగా అభివర్ణించారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌లను ప్రస్తావిస్తూ దేశ చట్టబద్ధ పాలనలో వారి దృక్పథం అంతర్లీనంగా కనిపిస్తుందన్నారు. అధికారంలో ఉన్నవారితో సహ ప్రతి వ్యక్తీ చట్టాన్ని పాటించాలన్నారు. ఈ సదస్సులో మారిషస్ అధ్యక్షులు ధరంబిర్ గోఖుల్, ప్రధాన మంత్రి నవీన్ చంద్ర, ఆ దేశ ప్రధాన న్యాయమూర్తి రెహానా ముంగ్లి గుల్బుల్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్-1బి వీసా ఫీజుపై అమెరికా కోర్టులో దావా

వాషింగ్టన్ : హెచ్-1బీ వీసా దరఖాస్తుల ఫీజును భారీగా పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయానికి తొలి సవాలు ఎదురైంది. ట్రంప్ నిర్ణయం అమలు కాకుండా అడ్డుకోవడానికి ఆరోగ్య బీమా సంస్థలు, మత గ్రూపులు, యూనివర్సిటీ ప్రొఫెసర్లు, ఇతరులు శుక్రవారం న్యాయస్థానంలో దావా దాఖలు చేశారు. ట్రంప్ నిర్ణయం యజమానులు, ఉద్యోగులు, ప్రభుత్వ సంస్థలను గందరగోళంలో పడేస్తుందని వారు ఆరోపించారు. హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్‌కు కొత్తగా ఫీజును నిర్ణయిస్తూ గత నెల 19న ట్రంప్ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిని వ్యతిరేకిస్తూ శాన్ ఫ్రాన్సిస్కోలోని జిల్లా కోర్టులో దావా దాఖలైంది.

ఆరోగ్య కార్యకర్తలు, ఎడ్యుకేటర్లను నియమించుకోవడానికి హెచ్-1బీ వీసా కార్యక్రమం దోహదపడుతుందని దావాలో వివరించారు. దేశంలో ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధికి ఇది ఉపకరిస్తుందని తెలిపారు. ప్రత్యేక రంగాల్లో ఉద్యోగులను నియమించుకోవడానికి యాజమాన్యాలకు అవకాశం కల్పిస్తుందని తెలియజేశారు. కాగా ఫీజు నుంచి ఉపశమనం కల్పించని పక్షంలో ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది ఉండరని, చర్చిల్లో పాస్టర్లు కన్పించరని, తరగతి గదుల్లో ఉపాధ్యాయులు కానరారని, దేశంలోని పరిశ్రమలు కీలక ఆవిష్కరణలను కోల్పోతాయని డెమొక్రసీ ఫార్వర్డ్ ఫౌండేషన్, జస్టిస్ యాక్షన్ సెంటర్ ఓ పత్రికా ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశాయి. ట్రంప్ ఆదేశాలను తక్షణమే అడ్డుకోవాలని పిటిషన్‌లో కోర్టును అభ్యర్థించామని తెలిపాయి.

నాసాపై షట్‌డౌన్ ప్రభావం

వాషింగ్టన్: అమెరికాలోని ఫెడరల్ షట్‌డౌన్ ప్రభావం ఆ దేశ అంతరిక్ష సంస్థ నాసాపై పడింది. ప్రభుత్వ నిధుల లోపం కారణంగా నాసా తాత్కాలికంగా కార్యకలాపాలను నిలిపివేసింది. ప్రభుత్వ ఖర్చు బిల్లు కాంగ్రెస్‌లో ఆమోదం పొందడంలో విఫలమైన తర్వాత యూఎస్ లో ఫెడరల్ షట్‌డౌన్ అమలులోకి వచ్చింది. ప్రభుత్వ విభాగాలు జీతాలు సహ ఖర్చులకు డబ్బును అందుకోలేకపోవడంతో యూఎస్‌లోని ప్రభుత్వ కార్యాలయాలు అక్టోబర్ 1న మూసివేయాల్సి వచ్చింది. దీంతో నాసాతో సహా అనేక ప్రభుత్వ సంస్థలలో సేవలు నిలిచిపోయాయి. "ప్రభుత్వ నిధుల కొరత కారణంగా నాసా ప్రస్తుతం మూసివేయబడింది" అనే సందేశం నాసా అధికారిక వెబ్‌సైట్‌లో ఉన్నది. షట్‌డౌన్ కారణంగా 15,000 మంది నాసా ఉద్యోగులను తాత్కాలికంగా జీతం లేని సెలవులో ఉంచినట్టు నివేదికలు చెప్తున్నాయి.

తక్కువ దశల్లోనే బీహార్ ఎన్నికలు

(మొదటిపేజి తరువాయి)

ప్రతినిధులు ప్రశంసించారు.

రాజకీయ పార్టీలతో సమావేశానంతరం డివిజనల్ కమిషనర్ల, ఐజిలు, డిఐజిలు, జిల్లా ఎన్నికల అధికారులు, సీనియర్ ఎస్‌పిలు, ఎస్‌పిలతో ఇసి బృందం సమావేశమైంది. ప్రస్తుత బీహార్ శాసనసభ గడువు నవంబర్ 22న ముగియనుంది. కనుక అంతకు ముందే కొత్త శాసనసభ ఏర్పాటు చేయాలి. దీపావళి ఈ నెల 20న వస్తుంది. నాలుగు రోజుల ఛాత్ పండుగ ఈ నెల 28న ముగుస్తుంది. కనుక నవంబర్ మొదటివారంలో ఎన్నికలు జరిగే అవకాశం కనిపిస్తోంది. 2020లో మూడు దశల్లో బీహార్ ఎన్నికలు నిర్వహించారు.

కురుపాం 'గురుకులం'లో ప్రమాద ఘంటికలు

(మొదటిపేజి తరువాయి)

రప్పించారు. పాఠశాలలో ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించారు. విద్యార్థినులకు, వారి తల్లిదండ్రులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. పాఠశాలకు చేరుకున్న 604 మంది విద్యార్థినుల్లో 85 మంది పచ్చకామెర్లతో బాధపడుతున్నట్లు తేలింది. వారిలో 28 పరిస్థితి విషమంగా ఉండడంతో విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. మిగిలిన వారు పార్వతీపురం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇంకా సగానికి మందికిపైగా వైద్య నివేదికలు రావాల్సి ఉందని అధికారులు చెప్తున్నారు. విద్యార్థినుల తల్లిదండ్రులకు పచ్చకామెర్లు నిర్ధారణ కాలేదు. దీంతో, పాఠశాలలో ఉన్నప్పుడు కలుషిత నీరు తాగడం వల్లే విద్యార్థినులు ఈ వ్యాధి బారిన పడినట్లు స్పష్టమైంది. వాటర్ ప్లాంట్‌ను, తరగతి గదులను, కిచెన్‌ను, డైనింగ్ హాలును గురుకులాల ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.గౌతమి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, విద్యార్థినులకు రక్షిత మంచినీరు అందించాలని అధికారులను ఆదేశించారు. పార్వతీపురం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను సబ్‌కలెక్టర్ వైశాలి పరామర్శించారు.

పాలకుల ఉదాసీనత

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో, గురుకుల పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో పాలకులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఈ పాఠశాలల విద్యార్థులు 40 మందిపైగా వివిధ అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్నా ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లోని సమస్యల పరిష్కారానికి ఒక్క అడుగూ ముందుకు పడలేదు. ఐటిడిఎ పరిధిలోని 90 శాతం ఆశ్రమ పాఠశాలల్లో రక్షిత మంచినీటి ప్లాంట్లు మరమ్మతులకు గురయ్యాయి. వాటిని ఎప్పటికప్పుడు ఆయా పాఠశాలల అధికారులు బాగు చేయిస్తున్నా మళ్లీ అవి మొరాయిస్తున్నాయి. దీంతో, రక్షిత మంచినీరు కరువవుతోంది. బోరు నీటిని మరిగించి చల్లార్చిన తర్వాత పంపిణీ చేస్తున్నామని చెపుతున్నా ఆచరణలో అది జరగడం లేదు. దీంతో, విద్యార్థినులు పచ్చకామెర్లు, ఇతర అనారోగ్యం బారిన పడుతున్నారు.

డిఎపి సబ్సిడీ బకాయిలు చెల్లింపు ఎప్పుడు?

(మొదటిపేజి తరువాయి)

డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి) డేటా ద్వారా సేకరించి ఆ మేరకు కంపెనీలకు రీయింబర్స్ చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. దేశ వ్యాప్తంగా ఏడాదికి కోటి టన్నుల డిఎపి డిమాండ్ ఉంది. ధరలు పెరగడంతో డిఎపి వాడకాన్ని క్రమంగా రైతులు తగ్గిస్తున్నారు. ఇప్పుడు వినియోగం 93 లక్షల టన్నులకొచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్, రబీ కలుపుకొని నాలుగున్నర లక్షల టన్నుల డిఎపికి డిమాండ్ ఉంది. ప్రస్తుత ఖరీఫ్‌లో 2.6 లక్షల టన్నులు అవసరమని ప్రణాళిక రూపొందించారు. గత ఖరీఫ్‌లో 2 లక్షల టన్నుల అమ్మకాలు జరిగాయి. ఖరీఫ్ సీజన్ ముగిసినా తాను భరిస్తానన్న సబ్సిడీ బకాయిల రీయింబర్స్‌మెంట్‌పై మోడీ సర్కార్ నిర్ణయం తీసుకోలేదని సమాచారం. ఈ ఖరీఫ్ మాత్రమే కాదు గతేడాది బకాయిలూ ఉన్నాయని, డిఎపితో పాటు ఎన్‌బిఎస్‌లో ఉన్న తతిమ్మా ఎరువులకూ కేంద్రం బకాయిలు పెట్టిందని కంపెనీలు అసంతృప్తిగా ఉన్నాయి. ఇదిలా ఉండగా అంతర్జాతీయంగా ధరలు తగ్గిన సందర్భాల్లో కంపెనీలు ధరలు తగ్గించట్లేదని కేంద్రం వాదిస్తోంది. అటు కంపెనీలు, ఇటు ప్రభుత్వ తకరారు నడుమ సమయానికి ఎరువులు దొరకని పరిస్థితి నెలకొంటోందన్న ఆందోళనలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి.

జీవన సౌరభం

ధైర్యంగా వేసే ప్రతి అడుగులోనూ భయపెట్టే విమర్శలే వస్తుంటాయి. వింటూ ఆగిపోవడమా లేక వినకుండా సాగిపోవడమా అనేది నీ అడుగుల్లోనే ఉంటుంది.

మీ కోసం

ఒక గ్లాసు గోరువెచ్చటి నీటిలో కొద్దిగా పటిక బెల్లం, నిమ్మరసం కలిపి తాగితే కఫం కరిగిపోయి పొడిదగ్గు తగ్గుతుంది.

తగిన శాస్తి

ఒక అడవిలో సింహం చాలా ధర్మబద్ధంగా ఉండేది. అధర్మపరుల అంతు చూసేది. చెడ్డవారి ఆటలు సింహం దగ్గర సాగేవి కావు. ఎవరైనా తనను దెబ్బ కొడితే దెబ్బకు దెబ్బ తీసేది. ఆపదలో ఉన్న వారిని మాత్రం ఆదుకునేది.

ఆ అడవిలోనే ఒక కుందేలు ఉంది. తనకున్న దాంట్లో నలుగురికి సహాయం చేసేది. ఈ మంచి గుణం కారణంగా కుందేలును అన్ని జంతువులు అభిమానించేవి. ఒక దీపావళి రోజురాత్రి అడవి జంతువులన్నీ ఆనందంగా ఉండగా, ఎక్కడ నుండో కొన్ని కాలుతున్న టపాకాయలు వచ్చి కుందేలు ఇంటిపై పడ్డాయి. కుందేలు ఇల్లు నిప్పు అంటుకుని కాలిపోయింది. దాని తిండి గింజలు అన్ని మంటల్లో కాలిబూడిదయ్యాయి. కుందేలుకు నిలువ నీడలేకుండా పోయింది. ఈ విషయం సింహానికి తెలిసింది. ఇబ్బందుల్లో ఉన్న కుందేలును ఆదుకోవాలని అడవి జంతువులకు సూచించింది. మృగరాజు సలహాను అడవి జంతువులన్నీ పాటించి కుందేలుకు సాయం చేశాయి.

అదే అడవిలో ఉన్న నక్క ఇదంతా గమనించింది. దానికి ఓ దుర్బుద్ధి పుట్టింది. ఒకరోజు తన దగ్గరున్న ఆహారం అంతా ఓ మూటలో కట్టి ఓ మూల పాతిపెట్టింది. తన ఇంటికి నిప్పు అంటించుకుంది. లబోదిబోమని ఏడుస్తూ, అగ్ని ప్రమాదం జరిగిందని అందరినీ నమ్మించింది. సింహం దగ్గరకు వెళ్లి బోరున ఏడ్చింది. సింహం ఆపదలో ఉన్న నక్కకు సహాయం చేయమని అడవి జంతువులకు చెప్పింది. కాని నక్క దుర్బుద్ధి తెలిసిన జంతువులు నక్కకు సహాయం చేయడానికి ముందుకు రాలేదు. అలా నాలుగు రోజులు చూసి తనకెవరు సాయం చేయరని తెలుసుకున్న నక్క చేసేదేమి లేక తను భద్రంగా దాచిన ఆహారాన్ని వేరే చోట జాగ్రత్త చేద్దామనుకుంది. అయితే గుంట తవ్వితే అందులో ఏమీ కనిపించలేదు. జరిగిన దారుణాన్ని బయటకు చెప్పలేక, గుండెలు బాదుకుంది. ఇక్కడ నక్కకి తెలియని విషయమేమంటే, నక్క జిత్తులమారి బుద్ధులు తెలుసుక్కు సింహం, ఆ ఆహారాన్ని ముందుగానే తన మిత్రులతో వెలికితీసి, ఆహారం లేని జంతువులకు పంచి పెట్టించింది. అలా మోసకారి నక్కకు సింహం తగిన శాస్తి చేసింది.

- రాళ్లబండి సంగంనాయుడు, విజయనగరం, 94909 3258.

సరైన ఒత్తులు రాయండి

ఖ ఝ జ గ ట ం చ ఛ

ఖ- ఠ- జ- ఛ-

గ- ఘ- చ- ట-

నేను గీసిన బొమ్మ

మహమ్మద్‌జీనత్ బేగం
3వ తరగతి, ఎంపియుపి స్కూలు, పి.నైనవరం, ఎన్టీఆర్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సమాజం బాగుపడాలని ...

సమాజం పట్ల కొంతమంది ఎంతో బాధ్యతగా ఉంటారు. తమిళనాడు తిరుచ్చికి చెందిన విజయ్‌కుమార్ అలాంటివారే. చనిపోయిన వారికి గౌరవం, జీవించి వున్న వారికి జ్ఞానం, సంస్కృతిని కాపాడడం ఆయన దినచర్యల్లో భాగం. ఒకే వ్యక్తి ఇన్ని రకాల పనులు చేయడం చూస్తే ఆశ్చర్యమేస్తుంది. కానీ విజయ్‌కుమార్ దాన్ని సాధ్యం చేసి చూపిస్తున్నారు. ఆయన అడుగుజాడల్లో భార్య, కూతురు కూడా కలిసి నడవడం చూసి ఎంతోమంది స్ఫూర్తిని పొందుతున్నారు.

విజయ్‌కుమార్‌కి 50 ఏళ్లు. ఆయన తన 25 ఏళ్ల నుండే పుస్తకాలు సేకరించడం, గ్రంథాలయం నిర్వహించడం విధిగా చేస్తున్నారు. పుస్తకాలు చదువుకోవాలనుకున్న వారికి ఉచితంగా వాటిని పంపిణీ చేస్తారు. గ్రంథాలయానికి వచ్చి చదువుకునే వారి దగ్గర నుండి కూడా ఏవిధమైన రుసుము వసూలు చేయరు. పుత్తూరులో ఈయన నిర్వహించే గ్రంథాలయంలో 25 వేల పుస్తకాలు ఉన్నాయి. పుస్తకాలని విజయ్‌కుమార్ ఎంతలా ప్రేమిస్తారో ఆయన మాటలను బట్టే అర్థమవుతుంది. 'పుస్తకాలు లేని ఇల్లు కిటికీలు లేని గోడ వంటిది. తెరిచిన గ్రంథాలయాలు జైళ్ల గోడలను మూసి వుంచుతాయి. మంచి పుస్తకాలు చదవడం జ్ఞానాన్ని మెరుగుపరుచుకోవడంతో సమానం' వంటి మాటలు తరచూ విజయ్‌కుమార్ అంటుంటారు. పుస్తక జ్ఞానాన్ని ప్రజలకు ఇంతలా చేరువ చేస్తున్న అతని కృషికి ప్రశంసలు, అవార్డులు కూడా దక్కాయి.

సాధారణంగా చనిపోయిన వారి ఇంటికి వెళ్లినా, శ్మశానం వరకు వెంట నడిచినా చాలా ఇళ్లల్లో గొడవ చేస్తారు. విజయ్‌కుమార్ ఇంట్లో వాళ్లు మాత్రం అలా కాదు. ఆయన భార్య చిత్ర, కూతురు కీర్తన అనాథలకి అతను చేసే అంత్యక్రియల్లో భాగమవుతారు. రోడ్ల మీద, బస్టాండ్‌లు, రైల్వే స్టేషను, నదీతీరాల్లో అనాథలుగా పడిఉన్న శవాలకి విజయ్‌కుమార్ ఎంతో శ్రద్ధగా చివరి క్రతువులు నిర్వహిస్తారు. కోవిడ్ సమయంలో కూడా కుటుంబ సభ్యులు కూడా దగ్గరికి రాని మృతదేహాలకు ఈ కుటుంబం అంత్యక్రియలు చేసింది. 'ఈ పని చేస్తున్నందుకు ఎంతోమంది నిందించారు. అయినా మా పని ఎప్పుడూ మానలేదు' అని చిత్ర చెబుతున్నారు.

గ్రంథాలయం, అనాథశవాల అంత్యక్రియలు నిర్వహించే విజయ్‌కుమార్‌కి తమిళ సంస్కృతి చిహ్నాలను కాపాడడం చాలా ఇష్టం. పురాతన వస్తు సముదాయాలు నిండిన ఆయన ఇల్లు ఒక చిన్నసైజు మ్యూజియంలా ఉంటుంది. దీని గురించి ఆయన ఇలా అంటున్నారు. 'తిరుచ్చిలోని అన్ని గ్రామాలు తిరుగుతాను. కొన్ని సార్లు జిల్లా నుండి బయటికి కూడా వెళతాను. నేను సేకరించిన వస్తువులను తమిళం, ఇంగ్లీషు భాషల్లో డాక్యుమెంటరీ కూడా చేశాను. పరిశోధనల కోసం కాలేజీ విద్యార్థులు ఇక్కడికి వస్తుంటారు. పురాతన కాలంలో వాడిన నాగళ్లు, మట్టి కుండలు, ధాన్యం సేకరణ వస్తువులు, వెదురుబుట్టలు, వ్యవసాయరంగంలో వాడే వివిధ పనిముట్లు, నాణేలు, కరెన్సీ కాగితాలు వంటి వన్నీ సేకరిస్తాను' అని విజయ్‌కుమార్ చెప్పారు.

న్యాయవాద వృత్తిలో ఉన్న చిత్ర, ఎల్‌ఎల్‌బి చదువుతున్న కీర్తన తమ బిజీ లైఫ్‌లో కూడా విజయ్‌కుమార్‌కి అండగా నిలవడం వెనుక ఒకే ఒక్క ఉమ్మడి లక్ష్యం దాగుంది. అది సమాజం పట్ల బాధ్యతగా ఉండడం.

కరివేపాకు పానీయం!

వంటల్లో కరివేపాకును వేయడం వల్ల వంటల రుచి, వాసన పెరగడంతో పాటు ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుందని అందరికీ తెలుసు. అయితే కరివేపాకును వంటల్లో వేయడానికి బదులుగా కరివేపాకు నీటిని తాగడం వల్ల ఆరోగ్యానికి మరింత మేలు కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

తయారీ ఇలా : కొన్ని తాజా కరివేపాకులను తీసుకొని నీటిలో వేసి రాత్రంతా అలాగే ఉంచాలి. ఉదయాన్నే ఈ నీటిని మరిగించి వడకట్టి తాగాలి.

ఇలా కరివేపాకు నీటిని తయారు చేసుకుని తాగడం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు దూరం అవుతాయి.

- శరీరంలో మలినాలు, విష పదార్థాలు తొలగిపోతాయి. శరీరం శుభ్రపడుతుంది.
- శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కరివేపాకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా కాపాడతాయి.
- కరివేపాకు నీటిని తాగడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది.
- అజీర్తి, గ్యాస్ వంటి సమస్యలు తగ్గుతాయి. ప్రేగు కదలికలు చురుకుగా ఉంటాయి.
- ఒత్తిడి తగ్గుతుంది. కండరాలకు, నరాలకు విశ్రాంతి లభిస్తుంది. వెంట్రుకలు కూడా బాగా పెరుగుతాయి.

24న బాలకృష్ణ 111 ప్రారంభం

విజయదశమి శుభ సందర్భంగా ఎన్‌బీకే 111వ చిత్ర ప్రారంభానికి నిర్మాతలు ముహూర్తం ప్రకటించారు. ఈనెల 24న గ్రాండ్ ఓపెనింగ్ వేడుక జరగనుంది. మొదటిసారిగా దర్శకుడు గోపీచంద్ మలినేని హిస్టారికల్ ఎపిక్ జోనర్‌లో సినిమా చేస్తున్నారు. 'వీరసింహారెడ్డి' హిట్ మూవీ తర్వాత బాలకృష్ణ, దర్శకుడు గోపీచంద్ మలినేనితో కలిసి చేస్తున్న రెండో చిత్రం ఇది. ప్రస్తుతం ప్రతిష్టాత్మక పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'ని నిర్మిస్తున్న నిర్మాత వెంకట సతీష్ కిలారు నిర్మాణంలో, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ చివరి దశలో ఉంది.

డబ్బింగ్ పనుల్లో 'ది రాజా సాబ్'

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్'. మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతోంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 9న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజాగా ఈ సినిమా నుంచి డబ్బింగ్ పనులు మొదలుపెట్టింది చిత్రయూనిట్. ఈ విషయాన్ని చిత్రబృందం ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ కీలక పాత్ర పోషించారు. సప్తగిరి వీటీవీ గణేష్, ప్రభాస్ శ్రీనుతో పాటు బొమ్మన్ ఇరానీ, తదితరులు ఇతర కీలక పాత్రలలో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకం మీద టీజీ విశ్వప్రసాద్, ఆయన కుమార్తె కృతి ప్రసాద్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

'మహాశక్తి'గా నయనతార

నయనతార, దర్శకుడు సుందర్ సి దర్శకత్వంలో రూపొందిన 'మూకుతి అమ్మన్ పార్ట్ 1'కు సీక్వెల్‌గా పార్ట్ 2 రానుంది. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి పాన్ ఇండియా ఎంటర్‌టైనర్‌గా 'మూకుతి అమ్మన్ 2'ను నిర్మిస్తోంది. అవ్ని సినిమాక్స్ ప్రయివేటు లిమిటెడ్, రౌడీ పిక్చర్స్ సహ నిర్మాతలు. తెలుగు డబ్బింగ్ వెర్షన్ 'అమ్మోరు తల్లి'. దసరా సందర్భంగా 'మూకుతి అమ్మన్ 2' తెలుగు టైటిల్‌ని ప్రకటించారు నిర్మాతలు. 'మహాశక్తి' అనే టైటిల్‌ను పెట్టారు. నయనతార అమ్మవారి రూపంలో ఉన్న ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. నయనతార ప్రధాన పాత్రలోనూ, దునియా విజయ్, రెజీనా కాసాండ్రా, యోగి బాబు, ఊర్వశి, అభినయ, రామచంద్ర రాజు, అజయ్ ఘోష్; సింగం పులి, విచ్చు విశ్వనాథ్, ఇనియా, మైనా నందిని మిగతా పాత్రల్లో నటిస్తున్నారు.

నవంబరు 7న 'ది గర్ల్‌ఫ్రెండ్'

రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్'. ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. తాజాగా చిత్రబృందం ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించింది. నవంబర్ 7న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ సందర్భంగా కొత్త టీజర్‌ను విడుదల చేశారు. గీత ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మిస్తున్నారు.

'కామ్రేడ్ కళ్యాణ్' షూటింగ్

కథానాయకుడు శ్రీ విష్ణు నటిస్తున్న కొత్త చిత్రం 'కామ్రేడ్ కళ్యాణ్'. వెంకట్ సమర్పణలో జానకిరామ్ మారెళ్ల దర్శకత్వం హిస్తున్నారు. స్కంద వాహన మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై వెంకటకృష్ణ కర్నాటి, సీతా కర్నాటి నిర్మిస్తున్నారు. టైటిల్‌ను పరిచయం చేస్తూ ప్రోమోను చిత్ర యూనిట్ విడుదల చేసింది. 1992లో ఆంధ్రా-ఒడిశా సరిహద్దులోని విశాఖ జిల్లా మాడుగుల గ్రామం నేపథ్యంలో సాగే కథతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నామని పేర్కొంది. శ్రీ విష్ణు ద్విపాత్రాభినయం చేస్తున్నారు. కథానాయికగా మహిమా నంబియర్ నటిస్తున్నారు. రాధికా శరత్‌కుమార్, షైన్ టామ్ చాకో, ఉపేంద్ర లిమయే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ 50 శాతం పూర్తయ్యింది. దర్శకత్వం జానకిరామ్ మారెళ్ల, సమర్పణ కోన వెంకట్, నిర్మాతలు వెంకట కృష్ణ కర్నాటి, సీతా కర్నాటి, సంగీతం విజయ్ బుల్గానిన్, డీఓపీ సాయి శ్రీరామ్, ఎడిటర్ చోటా కె ప్రసాద్.

టీమిండియా ఘన విజయం

- రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 142పరుగులకే పరిమితం
- తొలి టెస్ట్‌లో ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో భారత్ గెలుపు

అహ్మదాబాద్: వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించింది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌ను శుభ్‌మన్ గిల్ సేన రెండున్నర రోజుల్లోనే ముగించి, ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో గెలుపొందింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన శుభ్‌మన్ గిల్ సేన.. కరేబియన్ జట్టును ఏ దశలోనూ కోలుకోనీయలేదు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్‌ను భారత బౌలర్లు కట్టడి చేశారు. దీంతో వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 162 పరుగులకే కుప్పకూలింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా జట్టులో కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా సెంచరీలతో కదం తొక్కారు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా అర్ధసెంచరీతో రాణించడంతో భారతజట్టు 5 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దీంతో టీమిండియాకు తొలి ఇన్నింగ్స్‌లో 286 పరుగుల భారీ ఆధిక్యత లభించింది. శనివారం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్ జట్టు బ్యాటర్లు మళ్లీ నిరాశపరిచారు. దీంతో వెస్టిండీస్ జట్టు 45.1ఓవర్లలో 146 పరుగులకే ఆలౌటైంది. దీంతో భారత్ ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. విండీస్‌ను రెండో ఇన్నింగ్స్‌లో చుట్టేయడంలో స్పిన్నర్ రవీంద్ర జడేజా, పేసర్ మహమ్మద్ సిరాజ్ కీలక పాత్ర పోషించారు. సిరాజ్ 31 పరుగులిచ్చి 3 వికెట్లు, జడేజా 54 పరుగులకు 4 వికెట్లు తీసి విండీస్ పతనాన్ని శాసించారు. ఈ మ్యాచ్‌లో మొత్తంగా 7 వికెట్లు పడగొట్టిన సిరాజ్, తన అద్భుత ఫామ్‌ను కొనసాగించాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చిన రవీంద్ర జడేజాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ గెలుపుతో రెండు టెస్టుల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఇరుజట్ల మధ్య రెండో, చివరి టెస్ట్ మ్యాచ్ అక్టోబర్ 10 నుంచి ఢిల్లీ వేదికగా జరగనుంది.

నితీష్ కుమార్ కళ్లు చెదిరే క్యాచ్..

తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి అద్భుతమైన కళ్లు చెదిరే క్యాచ్ పట్టి అందరిచేత ఔరా అనిపించుకున్నాడు. మూడో రోజు తొలి సెషన్‌లో చందర్‌పాల్ కొట్టిన బంతిని అందుకొనే క్రమంలో పక్కకు డైవింగ్ చేస్తూ సూపర్ క్యాచ్ పట్టారు. ఈ అద్భుతమైన క్యాచ్‌తో తేజ్‌నారాయణ్ చందర్‌పాల్ 8 పరుగులకే పెవిలియన్‌కు చేరాడు.

స్కోర్‌బోర్డు...

వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్: 162ఆలౌట్

భారత్ తొలి ఇన్నింగ్స్ : 448/5డిక్లేర్డ్

వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్: క్యాంప్‌బెల్ (సి)సాయి సుదర్శన్ (బి)జడేజా 14, చంద్రపాల్ (సి)నితీశ్ రెడ్డి (బి)సిరాజ్ 8, అథంజే (సి అండ్ బి)సుందర్ 38, కింగ్ (సి)రాహుల్ (బి)జడేజా 5, ఛేస్ (బి)కుల్దీప్ 1, హోప్ (సి)జైస్వాల్ (బి)జడేజా 1, గ్రీవ్స్ (ఎల్‌బి)సిరాజ్ 25, పియరీ (నాటౌట్) 13, వర్రికన్ (సి)గిల్ (బి)సిరాజ్ 0, లియనే (సి)సిరాజ్ (బి)జడేజా 14, సీల్స్ (సి అండ్ బి)కుల్దీప్ 22, అదనం 5. (45.1ఓవర్లలో ఆలౌట్) 146పరుగులు.

వికెట్ల పతనం: 1/12, 2/24, 3/34, 4, 35, 5/46, 6/92, 7/98, 8/98, 9/122, 10/146

బౌలింగ్: బుమ్రా 6-1-16-0, సిరాజ్ 11-2-31-3, జడేజా 13-3-54-4, కుల్దీప్ 8.1-3-23-2, సుందర్ 7-1-18-1.

గుజరాత్, పుణేరి గెలుపు

- ప్రొ కబడ్డీ సీజన్-12

చెన్నై: ప్రొ కబడ్డీ సీజన్-12 పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. ఎస్‌డిఎటి మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియంలో శనివారం జరిగిన పోటీల్లో పుణేరి జట్టు జైపూర్‌పై, గుజరాత్ జట్టు బెంగాల్‌పై విజయం సాధించాయి. నువ్వా-నేనా అన్నట్లు సాగిన తొలి మ్యాచ్‌లో పుణేరి జట్టు 41-36పాయింట్ల తేడాతో జైపూర్‌కు ఝలక్ ఇచ్చి టాప్-2లోకి ఎగబాకింది. పుణేరి రైడర్ ఆదిత్య(13పాయింట్లు), పంకజ్ మోహిత్(8), మోహిత్ గయాట్(7) రాణించగా.. ట్యాకిల్స్‌లో దరాసో, విశాల్ భరద్వాజ్ మెరిసారు. ఇక జైపూర్ జట్టులో అలీ చౌబత్రాష్ ఏకంగా 22పాయింట్లతో సత్తా చాటినా.. మిగిలిన రైడర్లు నిరాశపరిచారు. ట్యాకిల్స్ లో రేజా, ఆశీశ్ ఆకట్టుకున్నా.. చివర్లో పుణేరి రైడర్లు వరుసగా పాయింట్లు సాధించి విజయాన్ని సొంతం చేశారు. ఈ గెలుపులో పుణేరి 12మ్యాచ్‌లు ముగిసేసరికి 18పాయింట్లతో 2వ స్థానంలో నిలిచింది. ఇక గుజరాత్ జట్టు 47-40పాయింట్ల తేడాతో బెంగాల్ వారియర్స్‌ను చిత్తుచేసింది.

ప్రొ కబడ్డీలో నేడు...

యుపి యోథాస్ × తెలుగు టైటాన్స్(రాత్రి 8.00గం॥లకు)

బెంగళూరు బుల్స్ × తమిళ్ తలైవాస్(రాత్రి 9.00గం॥లకు)



భారత్‌పై ట్రంప్ సుంకాల యుద్ధం

ప్రతులకు

ప్రజాశక్తి బుక్ హౌస్

పేజీలు: 24
వెల: రూ.5

94900 99061, 94900 99057

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68